నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

సంపుటి 11 | సంచిక 131

బుధవారం | 7 మార్చి 2018 | విజయవాడ

| పేజీలు 12+16 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం, బహుళ పక్ష తిథి : పంచమి తె.3.12, స్వాతి రా.11.24, వర్జ్యం తె.5.17 నుంచి 6.58 వరకు, రాహుకాలం: మ.3.00 నుంచి 4.30 వరకు; దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 9.12 వరకు, తిరిగి రా.10.46 నుంచి 11.36 వరకు సూర్యోదయం : ఉ.6.34 గం; సూర్యాస్తమయం: సా. 6.21 గం.

నేడో, రేపో కటీఫ్

బిజెపి మోసం చేసిందని చంద్రబాబు సంచలన వ్యాఖ్య



ప్యాకేజీ వద్దు, ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే

బిజెపి చేసిన అన్యాయాన్ని ప్రజలకు చెప్పండి

కేంద్రంతో భాగస్వామ్యం వద్దన్న అత్యధిక ఎమ్మెల్యేలు

• బీజేపీ ముందుగా చెప్పింది చేయాల్సిందే • మిత్ర ధర్మం వల్లనే సంయమనంతో ఉంటున్నాం • ఇక ఉపేక్షించబోము • ఏపీకి అన్యాయం చేసినందుకే అడ్రస్ లేకుండా పోయిన కాంగ్రెస్ పార్టీ • విభజన హామీలన్నీ నెరవేర్చాల్సిందే • రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడం • ప్రజల్లో తీవ్ర ఆగ్రహం • ఎమ్మెల్యేలను మూడు ప్రశ్నలు అడిగిన చంద్రబాబు • పొత్తు వద్దన్న 90 శాతం మంది • నేడు శాసనసభ వేదికగా కీలక నిర్ణయం! • ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి చూడలేదు • టీడీఎల్పీలో చంద్రబాబు

(వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి) : విభజన చట్టంలో పేర్కొన్న హామీలను నెరవేర్చమని మాత్రమే కేంద్రాన్ని కోరుతున్నాం తప్ప అదనంగా ఏమీ అడగడం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బిజెపి నేతల వ్యాఖ్యలపై ఆయన మంగళవారం శాసనసభలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి అన్యాయం చేసింది కాబట్టే అడ్రస్ లేకుండా పోయిందన్నారు. 'రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, విభ జన సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవే ర్చాలని కోరుతున్నానన్నారు. బిజెపి నేతలు అనవ సరంగా మాట్లాడకుండా ఇప్పటివరకు రాష్ట్రానికి దక్కింది ఏమిటో, ఇంకా చేయాల్సింది ఏమిటో కేంద్రానికి వివరిస్తే మంచిదన్నారు. ప్రజల పక్షమే తన పక్ష మని, రాష్ట్ర ప్రయోజనాలు, అభివద్ధే ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రత్యేక ప్యాకేజీ సమ యంలోనూ రాష్ట్రానికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నేనే


మిగతా 6లో



ప్రత్యేక హోదా
స్పెషల్ ప్యాకేజి
జిఎస్టీ రిటర్న్

హుళక్కే

స్పష్టంగా చెప్పిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రభుత్వం





• ప్రత్యేక హోదా లేదు - రాయితీలు లేవు : ఏపీకి షాకిచ్చిన కేంద్ర ఆర్థిక శాఖ • నేడు 'తెలుగువారి సెంటిమెంట్' అంటున్నారు • రేపు తమిళ, మలయాళం వారి సెంటిమెంట్ అంటారు • ఏపీకి ఇచ్చిన నిధుల్లో ఒక్క రూపాయికి కూడా లెక్కలు చెప్పలేదు • కొన్ని రాష్ట్రాల రాయితీలు కావాలడనంలో అర్థం లేదు • కేంద్ర ఆర్థిక శాఖ

న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీకి కేంద్రం మరోసారి మొండిచేయి చూపింది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై సూటిగా సుత్తిలేకుండా కేంద్రం స్పష్టమైన ప్రకటన చేసేసింది. హోదా ఇవ్వడం కుదరదని కుండ బద్దలుకొట్టింది. ఏపీకి ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీ అమలు చేస్తామని ప్రకటించింది. హోదాకు బదులుగా ఇంతకుముందు ప్రకటించిన ప్యాకేజీకి మాత్రమే తాము పరిమితమని, మిగిలినవి ఇవ్వడం సాధ్యం కాదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ వర్గాలు స్పష్టం చేశాయి. నిన్న కేంద్రమంత్రి అరుణ్ జైట్లీతో ఏపీ ప్రతినిధుల బ ందం భేటీ అయింది. ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనని జైట్లీకి స్పష్టం చేసింది. అంతేకాదు.. పన్ను రాయితీలు కూడా కల్పించాలని కోరింది. అయితే ఈశాన్య రాష్ట్రా లకు ఇచ్చిన రాయితీలను ఏపీకి ఇవ్వటం కుదర దని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ వర్గాలు స్పష్టం చేశాయి. ఏపీ కంటే వెనుకబడిన రాష్ట్రాలు చాలా ఉన్నాయని, రాయితీలు ఇస్తే ఒడిషా, బెంగాల్, ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలు కూడా డిమాండ్గ చేస్తాయని కేంద్రం తెలిపింది. మొత్తంగా రాయితీలు ఇవ్వాలా? వద్దా? అనేది వాణిజ్య మంత్రిత్వశాఖతో చర్చించాకే నిర్ణయం తీసుకుంటామని కేంద్ర ఆర్థిక శాఖ వర్గాలు వివరించాయి. పనిలో పనిగా కొన్ని రాజకీయ వ్యాఖ్యలను కూడా కేంద్రం చేసింది. తెలుగు సానుభూతి అంటూ రాజకీయ వేడిని పెంచుకుని ఏపీ నేతలు సతమతమవుతున్నారని వ్యాఖ్యా నించింది ఇప్పుడు తెలుగు సెంటిమెంట్ అంటున్నారని, అలా అనుకుంటే రేపు తమిళం,

మిగతా 6లో



పీఎన్బీ కేసులో బ్యాంకింగ్ దిగ్గజాలకు షాక్

చందా కొచ్చర్, శిఖా శర్మకు సమన్లు

• బ్యాంకింగ్ రంగ పరువు తీసిన పీఎన్బీ • ఎల్ఓయూలు తీసుకుని అప్పనంగా రుణాలిచ్చిన ఐసీఐసీఐ, యాక్సిస్ • విచారణకు రావాలని సీబీఐ నోటీసులు

5లో





అమరావతిలో ఆధునాతన టెక్నాలజీ

• ఐటి హబ్‌గా విశాఖపట్నం • తయారీ రంగానికి హబ్‌గా రాయలసీమ • 21 రోజుల్లోనే కంపెనీలకు అనుమతులు • డెలాయిట్ సీఈవోతో మంత్రి లోకేశ్ భేటీ

అత్యాధునిక టెక్నాలజీకి మారుపేరుగా రానున్న రోజుల్లో అమరావతి నిలవనుందని రాష్ట్ర ఐటి, పంచాయతీరాజ్ శాఖా మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. మంగళవారం ఒకరోజు పర్యటన నిమిత్తం మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీకి వెళ్ళారు. అక్కడ డెలాయిట్ గ్లోబల్ సీఈఓ పునీత్ రెంజెన్, డెలాయిట్ బందంతో లోకేష్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తరువాత అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని, ఇతర దక్షణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం తక్కువగా ఉందని లోకేశ్ తెలిపారు.

6లో

మేము అధికారంలోకి వస్తే

తొలి సంతకం హోదాపైనే

కాంగ్రెస్ ఆత్మగౌరవ సభలో రాహుల్‌గాంధీ హామీ



• దేశరాజధానిలో కాంగ్రెస్ నిరసనలు • స్వయంగా హాజరై మద్దతు పలికిన రాహుల్ గాంధీ • హాజరైన సీపీఎం, సీపీఐ నేతలు • విభజన హామీలన్నీ నెరవేరుస్తాం • హామీ ఇచ్చిన రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ః కేంద్రంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ హామియిచ్చారు. మంగళవారం ఢిల్లీలో ఏపీ కాంగ్రెస్ నిర్వహించిన ఆత్మగౌరవ సభకు ఆయన హాజర య్యారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. అందరం కలిసికట్టుగా ప్రధాని నరేంద్ర మోదీపై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక హోదా సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ ఒక్క నిమిషంలోనే ప్రసంగం ముగించి వేదికపై దిగి వెళ్ళిపోవడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆశ్చర్యానికి గురయ్యారు. కాంగ్రెస్ నాయకులు రఘువీరారెడ్డి, పల్లంరాజు, కేవీపీ రామచంద్ర రావు, సీపీఐ నేత రామకృష్ణ, సీపీఎం నాయకుడు మధు ఆత్మగౌరవ సభకు హాజరయ్యారు. విభజన హామీలు నెరవేర్చాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ ఏపీ కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో చేస్తున్న ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సంఘీభావం తెలిపారు. ఏపీ కాంగ్రెస్ నేతలు చేసిన నిరసన కార్య క్రమానికి రాహుల్ హాజరై వారికి మద్దతు తెలి పారు. ఏపీ డిమాండ్లపై రాహుల్ గాంధీ తొలి విడత పార్లమెంట్ సమావేశాల సమయంలో కూడా ట్వీట్ ద్వారా స్పందించిన సంగతి తెలిసిందే.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

కాంగ్రెస్ టిడిపీ కలిసి ధర్నా



పొడిచే పొత్తుకు సంకేతామా?

• దేశరాజధానిలో 'హోదా'సెగ • కాంగ్రెస్‌తో జతకట్టిన టీడీపీ • ప్లకార్డులతో పార్లమెంట్ ప్రాంగణంలో నిరసన • కాంగ్రెస్‌తో పొత్తుకు అవకాశాలు • అంచనా వేస్తున్న రాజకీయ శ్రేణులు • పార్లమెంట్ వద్ద వైఎస్సార్‌సీపీ ఎంపిల ధర్నా

(న్యూఢిల్లీ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి): ప్రత్యేక హోదా పోరు రాజధానిలో ప్రకంపనలు సృష్టిస్తోంది. పార్లమెంట్ సమావేశాల ప్రారంభమైన రెండవ రోజు కూడా ఎంపిలు తమ నిరసన గళాన్ని వినిపించారు. ప్లకార్డులతో హోదా ఇవ్వాలని పట్టుపట్టారు. దీనికి తోడుగా కాంగ్రెస్ పార్టీ కూడా తెలుగుదేశం పార్టీతో జతకట్టి హోదా కోసం పోరాటంలో భాగస్వామ్యమైంది. మరోవైపు ఎంపిల ఆందోళనతో ఉభయసభల్లో ఆందోళన పర్వం కొనసాగింది. కాగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండవ రోజు కూడా పార్లమెంట్ వద్ద ప్లకార్డులతో ఆందోళన కొనసాగించింది. హోదా అంశంపై చర్చించాలంటూ వైవి సుబ్బారెడ్డి మంగళవారం లోక్‌సభలో వాయిదా తీర్మానం ఇచ్చారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అంటూ నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు విజయ సాయి రెడ్డి, ఎంపిలు మేకపాటి రాజమోహనరెడ్డి, వైవి సుబ్బారెడ్డి, వరప్రసాద్, మిథున్‌రెడ్డిలు పాల్గొ న్నారు. దేశరాజధాని ఢిల్లీలో ఏపీ రాజకీయాలు వేడి పుట్టిస్తున్నాయి. మంగళవారం

మిగతా 6లో

అంతా ఇంతే!



రాజకీయాల్లో మిత్రులు, శత్రువులు ఎవరు ఉండరు భవిష్యత్తులో పొత్తు పెట్టుకుంటారేమో.

అభివృద్ధి ఎక్కడుందో చూపగలరా?

• రాష్ట్రంలో అస్తవ్యస్థ పాలన • ఎన్నడో చంద్రబాబు గాడితప్పారు • ప్రజా సంకల్పయాత్రలో చంద్రబాబుకు వై.ఎస్.జగన్ సవాల్ • ఇలాంటి వారిని ఈ సారి క్షమిస్తే భవిష్యత్తులో మరిన్ని మోసాలకు తెరదీస్తారు • రాజకీయాల్లో విశ్వసనీయత పెంచాలంటే బాబు పాలనను బంగాళాఖాతంలో కలపాలి • వైకాపా సర్కార్ వస్తే రైతులను అన్నివిధాల ఆదుకొంటాం • ప్రకాశం జిల్లా పరుచూరు బహిరంగ సభలో వైఎస్ జగన్



(పర్చూరు నుంచి సూర్య పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ప్రజలు సంతోషంగా లేరని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా ప్రకాశం జిల్లా పర్చూర్ నియోజకవర్గంలో పాదయాత్ర కొనసాగిస్తున్న ఆయన ఇంకొల్లు గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు. "నిన్నటి కంటే నేడు బాగుంటే అది అభివృద్ధి. కానీ, చంద్రబాబు నాలుగేళ్ల పాలనలో అది మచ్చుకు కూడా కనిపించటం లేదు. మహిళలు, చిన్న పిల్లలను కూడా వదలకుండా అన్ని వర్గాలను చంద్రబాబు మోసం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే ధరలు అధికంగా ఉన్నాయి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ కూడా ఆయన నెరవేర్చలేదు. పిల్లలు తాగి చెడిపోతున్నారని చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు మద్యం షాపలను ప్రోత్సహిస్తున్నాడు. అధికారంలోకి

మిగతా 6లో

భాగ్యనగరంలో భారీ దోపిడీ



• పేట్లబురుజు వద్ద కాల్పుల కలకలం • నగల తయారీ పరిశ్రమలో దోపిడీ • తుపాకులు పేల్చి 5 కిలోల బంగారు ఆభరణాల చోరీ • రంగంలోకి దిగిన పోలీసులు

వివరాలు 3లో

రిజర్వేషన్లు పెంచాల్సిందే

• 50 శాతమే ఉండాలని రాజ్యాంగంలో ఎక్కడా లేదు • తెలంగాణలో పెంచేందుకు అంగీకరించాల్సిందే • పార్లమెంట్‌లో నినదించిన కవిత



వివరాలు 3లో

హెచ్ పి కంపెనీతో మంత్రి నారా లోకేష్ భేటీ

న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : హెచ్ పి కంపెనీ కంట్రీ మ్యానేజర్ అమితాబ్ నాగ్, ఎండి హెచ్ పి ఇండియా సుమీర్ చంద్రాలతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. 3డి ప్రింటింగ్, డిజిటలైజేషన్, విఆర్,ఎఆర్ రంగాల్లో వేగంగా హెచ్‌పి విస్తరిస్తుంది. 4వ పారిశ్రామిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ వేదిక కాబోతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెక్నాలజీని పెద్ద ఎత్తున ఉపయోగిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తో కలిసి పనిచెయ్యాలని లోకేష్ ఆహ్వానించారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతుందన్నారు. మొబైల్, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ కంపెనీలు పెద్ద ఎత్తున ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయన్నారు. 150 ఎకరాల్లో రిలయన్స్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటు కాబోతుందన్నారు. రోజుకి పది లక్షల ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్స్ అక్కడ తయారు కాబోతున్నాయన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంవద్ధి కోసం పూర్తి స్థాయి ఎకో సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. హెచ్ పి ప్రొడక్ట్స్ తయారీ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చెయ్యాలని మంత్రి నారా లోకేష్ కోరగా 3డి ప్రింటింగ్,డిజిటలైజేషన్, విఆర్, ఎఆర్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు, విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు.



లైఫ్ సైన్సెస్ రంగ అభివృద్ధికి విజన్ 2030

- తెలంగాణ లైఫ్ సైన్సెస్ అడ్వయిజరీ కమీటీతో సమావేశం
- పరిశోదన, ఇన్నోవేషన్ కు ప్రాధాన్యత ఇస్తాం
- తెలంగాణ లైఫ్ సైన్సెస్‌లో స్థానం పదిలం
- అంతర్జాతీయ కంపెనీల పెట్టుబడుల ఆకర్షణ
- కంపెనీల విస్తరణకు సైతం ప్రభుత్వం మద్దతు
- డిజిటల్ మెడిసిన్, ఫార్మరంగంలో అర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అంశాల్లో అందిపుచ్చుకునే ధోరణి
- జినోమ్ వ్యాలీలో లైఫ్ సైన్సెస్ కోసం ప్రత్యేకంగా ఇంక్యూబేటర్
- హైరిస్క్ రిసెర్చ్ పరిశోధనలకు ఊతం ఇచ్చేందుకు ఫండ్
- మంత్రి కెటి రామారావు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్ రంగంలో తన స్థానాన్ని పదిల పరుచుకునేందుకు తెలంగాణ సర్కార్ ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. లైఫ్ సైన్సెస్ రంగంలోని కంపెనీల భాగస్వామ్యంతో పాఠశాల స్థాయి నుంచే కెరీర్ కౌన్సిలింగ్ కోసం ప్రత్యేక కార్యక్రమాలు తెలంగాణను లైఫ్ సైన్సెస్ రంగంలో మరింత ముందుకు తీసుకుపోతామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి కెటిరామారావు తెలిపారు. రానున్న ఈ రంగంలో విజన్ 2030 పేరుతో ఒక ప్రణాళికను రూపొందిస్తున్నట్లు అయన తెలిపారు. మంగళవారంనాడు తెలంగాణ లైఫ్ సైన్సెస్ అడ్వయిజరీ కమీటీతో హైదరాబాద్ లోని నోవాటెల్ హోటల్‌లో సమావేశం అయ్యారు. ఈ మేరకు కమీటీ సభ్యులు తెలంగాణ రాష్ట్రానికి ఈ రంగంలో ఉన్న అవకాశాలు, అభివృద్ధిపైన మంత్రికి వివరాలు అందించారు. అంతర్జాస్థాయిలో ఉన్న ఇక్కడి మౌళికవసతులు పరిశ్రమకు మరింత వృద్ధిని అందిస్తాయని, ఈ నేపథ్యంలో పరిశ్రమ కోసం ఉండాల్సిన విజన్ పైన మంత్రితో చర్చించారు. లైఫ్ సైన్సెస్ రంగంలో మరింత వృద్ధి సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపైన మంత్రితో చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం ఫార్మారంగాన్ని ఒక ప్రాధాన్యత రంగంగా ఏంచుకుని, పరిశ్రమ అభివృద్ధికి అనే ప్రణాళిలు రచిస్తున్నదని మంత్రి వారికి తెలిపారు. ముఖ్యంగా ఈ అంశంలో హైదరాబాద్ ఫార్మసిటీ ఒక మైలు రాయిగా నిలుస్తుందని తెలిపారు. ఈనెలతో నిర్వహించిన బయో ఏషియా సదస్సులో రాష్ట్ర లైఫ్ సైన్సెస్ రంగాన్ని ఏలా అభివృద్ధి పరచాలనే అంశంపైన జరిగిన చర్చలు, సలహాల మేరకు ఈ రోజు ఈ సమావేశం చర్చించినట్లు తెలిపారు. రానున్న సంవత్సరాల్లో తెలంగాణ లైఫ్ సైన్సెస్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడం తోపాటు అంతర్జాతీయ కంపెనీలను ఇక్కడికి వచ్చేలా చూస్తామన్నారు. దీంతోపాటు లైఫ్ సైన్సెస్ రంగంలో వస్తున్న డిజిటల్ మెడిసిన్, ఫార్మారంగంలో అర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ వంటి వాటి ద్వారా రానున్న అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవసరం అయిన చర్యలను తీసుకుంటామని, హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఈకో సిస్టమ్‌ను మరింతగా అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. ఇందుకోసం పరిశోధన, శిక్షణ వంటి అంశాల్లో ప్రభుత్వం మరింత చురుగ్గా పనిచేస్తుందన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలోని పరిశోధనలకు ఊతం ఇచ్చేందుకు టి హాబ్ లాంటి ఒక ఇంక్యూబేటర్ ను జినోమ్ వ్యాలీలో ఏర్పాటు చేస్తామన్నారు. ఐదు వ్యాదులను ఏంచుకుని వాటిని కట్టడి చేయడం కోసం అవసరం అయిన పరిశోధనలకు ప్రాధ్యాన్యత ఇస్తామన్నారు. ఫార్మా కంపెనీలు, విద్యాసంస్థలు, సిసియంబి వంటి పరిశోధన సంస్థల మద్య మరింత పరిశోధనల సమన్వయాన్ని పెంచేందుకు 'రిచ్ ' ప్రయత్నిస్తుందన్నారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగంలో పరిశోధనలు చేసే స్టార్ట్ అప్స్, హైరిస్క్ రిసెర్చ్ కు ప్రోత్సాహం అందించేందుకు ఒక ఫండ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం రానున్న బడ్జెట్ లో కేటాయింపులు చేయాలని ప్రభుత్వానికి విజప్తి చేయనున్నట్లు మంత్రి అడ్వయిజరీ కమీటీకి తెలిపారు. లైఫ్ సైన్సెస్ రంగంలోని కంపెనీల భాగస్వామ్యంతో పాఠశాల స్థాయి నుంచే కెరీర్ కౌన్సిలింగ్ కోసం ప్రత్యేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. నూతన పరిశ్రమలను తెలంగాణకు రప్పించడంతో పాటు ఇప్పటికే ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్న పరిశ్రమల విస్తరణపైన దృష్టి సారిస్తుందన్నారు. ఈ మేరకు త్వరలోనే ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీలతో ఒక సమావేశం ఏర్పాటు చేసి పరిశ్రమ అభివృద్దికి తీసుకోవాల్సిన చర్యలపైన చర్యలు తీసుకుంటుందని కేటీఆర్ తెలిపారు. ఫార్మరంగంలో మరిన్ని పెట్టుబడులు వచ్చేలా ప్రభుత్వం ఒక ఇన్వేస్ట్ మెంట్ ప్రమోషన్ బాడీని ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు.

కేసీఆర్‌పై పోటీకి నేను సిద్ధం!
సీఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఓడించి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని సీఎల్పీ ఉపనేత, మాజీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్గొండ లోక్‌సభ స్థానం నుంచి కేసీఆర్‌పై పోటీ చేస్తే, తాను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన చెప్పారు. రానున్నా ఎన్నికల్లో కేసీఆర్ నల్గొండ లోక్‌సభ నుంచి పోటీ చేయాలని నిర్ణయిస్తే స్వాగతిస్తామని అన్నారు. గత నాలుగేళ్లలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసింది శూన్యమని కోమటిరెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ కంచుకోటైన ఉమ్మడి నల్గొండ జిల్లాపై ఉద్దేశ్యపూర్వకంగానే కేసీఆర్ వివక్ష చూపుతున్నారని ఆయన ఆరోపించారు. ఒక్క నల్గొండ జిల్లాకే కాదని, దక్షిణ తెలంగాణకు పూర్తిగా కేసీఆర్ అన్యాయం చేశారన్నారు.

దేశంలో నిరంకుశ పాలన కొనసాగుతోంది
ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : మతం ముసుగులో అధికార పీఠాన్ని దక్కించుకున్న బీజేపీ, చిల్లర రాజకీయాలు చేస్తుందని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ధ్వజమెత్తారు. మంగళవారం టీఆర్ఎస్ఎల్పీ ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో నిరంకుశ పాలన కొనసాగుతుందన్నారు. ప్రజలకు సంబంధం లేని అంశాలతో పబ్బం గడుపుకోవడం బీజేపీకి అలవాటుగా మారిందని ఆయన నిప్పులు చెరిగారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తమకు రాజకీయ భవిష్యత్ ఉండదనే భయం బీజేపీ నేతలకు పట్టుకుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తెలంగాణ ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు. కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిందేమీ లేదన్న కర్నె ప్రభాకర్, తెలంగాణపై చిన్న చూపు చూస్తోందన్నారు. కేంద్రం ద్వారా రాష్ట్రానికి రావాల్సిన న్యాయమైన నిధులను మాత్రమే అడుగుతు న్నామని ఆయన చెప్పారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణ ప్రభుత్వం ముందు వరుసలో ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రజల బాగు కోరుకుంటే బీజేపీ నేతలు ప్రధాని మోదీ కార్యాలయాన్ని ముట్టడించాలని కర్నె ప్రభాకర్ డిమాండ్ చేశారు. అమిత్ షాయే స్వయంగా అబద్ధాలు చెప్పిన తీరును సీఎం కేసీఆర్ ఇప్పటికే ఎండగట్టారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ ప్రధాని మోదీని ఏదో అన్నట్టుగా బీజేపీ చిల్లర రాజకీయాలు చేస్తుందని ఆగ్రహం వెలిబుచ్చారు. తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందుతుండటంతో బీజేపీ నేతల కాళ్ల కింద భూమి కదులుతోందని కర్నె ప్రభాకర్ అన్నారు.

ఇప్పుడు టీడీపీలోకి వెళ్లే ధైర్యం ఎవరికి ఉంది?



- రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో క్యాంపు రాజకీయాలపై వైసీపీ మనోగతం
- హోదా తాకట్టు పెట్టిన పార్టీగా టీడీపీకి అపకీర్తి
- హోదాపై పోరాడుతుంది వైసీపీయే
- ఈ పరిస్థితుల్లో తమ పార్టీని వీడి ఎవరూ వెళ్లరు
- వైసీపీ నేతల మనోగతం?

(ఏపీ-పొలిటికల్‌బ్యూరో) : ఏపీలో రాజ్యసభ ఎన్నికల వేడి రాజుకుంది. అధికార, ప్రధాన ప్రతిపక్షంలో ఈ ఎన్నికల వేడి కొనసాగుతుంది. వైసీపీ తన రాజ్యసభ అభ్యర్థిని ఇప్పటికే ఎంపిక చేసుకొన్నా టీడీపీ మాత్రం ఇంకా రాజ్యసభ సభ్యులు ఎంపిక విషయంలో ఓ స్పష్టతకు రాలేదు. దీంతో అధికార టీడీపీలో మరింత పోటీ నెలకొంది. ఇదిలావుంటే వచ్చే రాజ్యసభ ఎన్నికల్లో తన కోటా ప్రకారం ఇద్దరు అభ్యర్థులకు పోటీచేసే అవకాశముంది. అయితే తనకు బలంలేకున్నా మూడో అభ్యర్థిని బరిలోకి దించాలని టీడీపీలో చర్చ సాగుతోంది. వైసీపీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలకు గాళం వేయడం ద్వారా మూడో అభ్యర్థిని గెలిపించుకోవాలని యోచిస్తున్నట్లు ఊహాగానాలు రావడంతో వై.ఎస్.జగన్ పార్టీ అప్రమత్తమవుతోంది. దీంతో వైసీపీ క్యాంప్ రాజకీయాలకు తెరలేపిందని కొన్ని మీడియాలో కథనాలు వచ్చాయి. దీనిపై వైసీపీ నేతలను సంప్రదించగా అలాంటిదేమీ లేదని వారు ఖండిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీ నుంచి ఇక టీడీపీలోకి వెళ్లేవారు లేరని వారు చెబుతున్నారు. వెళ్లాలి అనుకొన్న వారు ఇప్పటికే వెళ్లిపోయారని ఇప్పుడు వైసీపీని వదిలి ఒకరు కూడా వెళ్లరని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కానీ పార్టీకి చెందిన 44 మంది ఎమ్మెల్యేలు చేజారకుండా వైసీపీ జాగ్రత్తలు తీసుకుంటోందని ప్రచారం సాగుతోంది. ఇందులో భాగంగా ఎమ్మెల్యేలను ఢిల్లీ నుంచి విదేశాలకు పంపాలని వైసీపీ నిర్ణయించినట్లు కూడా పేర్కొంటున్నారు. ఎవరికి టచ్‌లోకి రానివ్వకుండా వైసీపీ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటోందన్న ప్రచారం అంతా మైండ్ గేమ్‌లో భాగమని, మీరు ఫోన్‌చేస్తే ఇప్పుడు మీతో మేం మాట్లాడటంలేదా మేమూ అని కొందరు వైసీపీ ఎమ్మెల్యేలు పేర్కొంటున్నారు. ఇదిలావుంటే టీడీపీ మూడో అభ్యర్థిని పెడితే అప్పుడు ఏం చేయాలనే దానిపై వైసీపీ వ్యూహ రచనచేస్తుందని ఆ పార్టీ నేతలు కొందరు పేర్కొంటున్నారు.

గతంలోనూ విఫలమైన టీడీపీ : గతంలో రాజ్యసభకు విజయసాయిరెడ్డిని ఎంపిక చేసిన సందర్భంగా ఆయన్ని ఓడించి అక్రమమార్గంలో తమ అభ్యర్థిని గెలిపించుకోవాలని టీడీపీ చేసిన ప్రయత్నం ఫలించలేదని వైసీపీ నేతలు గుర్తుచేస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో తమ అభ్యర్థులను గాళం వేసి టీడీపీ మూడో రాజ్యసభఅభ్యర్థిని గెలిపించుకోవడం మరింత కష్టమని, అది కలలో కూడా జరగదని వైసీపీ ఎమ్మెల్యేలు పేర్కొంటున్నారు. ఏపీకి ప్రత్యేక హోదా రాకపోవడానికి బీజేపీతోపాటు ప్రస్తుతం టీడీపీ కూడా ఓ కారణమన్న భావం ఏపీ ప్రజల్లో ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో ఏ పార్టీ ఎమ్మెల్యే అయినా టీడీపీవైపు వెళ్లే పరిస్థితిలేదని సాధారణ ఎన్నికల నాటికి ఇదే సాకుతో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలే తమ పార్టీ వైపు వచ్చే అవకాశాలున్నాయని వైసీపీ సీనియర్ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వచ్చే రాజ్యసభ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడానికి తమ పార్టీ నాయకత్వం ఎలాంటి క్యాంపు రాజకీయాలు నడపదని వైసీపీ నేతలు పేర్కొంటున్నారు. టీడీపీ డబ్బు ఎరచూపి తమ పార్టీ ఎమ్మెల్యేలను లాక్కునే ప్రయత్నంచేసినప్పుడు ఇలాంటి క్యాంపు రాజకీయాలకు తమ పార్టీ పాల్పడలేదని వైసీపీ నేతలు పేర్కొంటున్నారు.

ప్రజాసంకల్పయాత్ర 106వ రోజు షెడ్యూల్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రతిపక్షనేత, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర 106వ రోజు షెడ్యూల్ ఖరారు అయింది. బుధవారం ఉదయం వైఎస్ జగన్ నైట్ క్యాంప్ నుంచి పాదయాత్రను ప్రారంభిస్తారు. హనుమోజి పాలెం, జారుబులవారి పాలెం, కొండవల్లివారి పాలెం నుంచి కేశవరపుపాడుకు చేరుకుని జెండా ఆవిష్కరణ చేస్తారు. అనంతరం భోజన విరామం తీసుకుంటారు. అక్కడి నుంచి రంగప్పనాయుడు పాలెం క్రాస్, నంది గుంట పాలెం మీదుగా సంతరావురు వరకు పాదయాత్ర కొనసాగుతుంది. వైఎస్ జగన్ రాత్రికి అక్కడే బస చేస్తారు. ఈమేరకు పాదయాత్ర షెడ్యూల్‌ను వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం విడుదల చేశారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 105వ రోజు ప్రజాసంకల్ప యాత్రను ముగించారు. జే పంగులూరు, అరికట్లవారి పాలెం, గంగవరం మీదుగా ఇంకొల్లు వరకు పాదయాత్ర సాగింది. నేడు 14.7 కిలోమీటర్లు నడిచారు.

లోక్‌సభ బరిలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్లు?!

- రాష్ట్రంలో 16 లోక్‌సభ స్థానాలు గెల్చుకునేందుకు కేసీఆర్ పథకరచన
- గత ఎన్నికల్లో 11 స్థానాల్లో గెల్చిన టీఆర్ఎస్ అనంతరం ముగ్గురి ఎంపీల చేరిక
- పార్టీ సీనియర్లను, పలువురు మంత్రులను ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేయించే యోచన
- ఈసారి హైదరాబాద్ మినహా అన్ని స్థానాలను గెల్చుకోవాలన్నదే కేసీఆర్ ప్లాన్
- లోక్‌సభకు పోటీ చేయనున్న మంత్రులు ఈటల, హరీష్, పోచారం, తలసాని, తుమ్మల?





హైదరాబాద్, మేజర్‌న్యూస్ : దేశ రాజకీయాల్లో గుణాత్మకమైన మార్పు కోసం తృత్యీయ ఫ్రంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, జాతీయ రాజకీయాల్లో సత్తా చాటాలంటే తెలంగాణలోని లోక్‌సభ స్థానాలను క్లీన్‌స్వీప్ చేయాలని భావిస్తున్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో టీఆర్ఎస్ 11 లోక్‌సభ స్థానాలు గెల్చుకోగా, ఎన్నికల అనంతరం టీడీపీకి చెందిన మల్కాజ్‌గిరి ఎంపీ మల్లారెడ్డి, వైస్సార్సీపీకి చెందిన ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన నల్గొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి కారెక్కడంతో, టీఆర్ఎస్ బలం 14కు చేరింది. హైదరాబాద్, నాగర్‌కర్నూల్, సికింద్రాబాద్ స్థానాలు మాత్రమే విపక్షాలు దక్కించుకున్నాయి. అయితే రానున్నా ఎన్నికల్లో హైదరాబాద్ లోక్‌సభ స్థానం మినహాయించి నాగర్‌కర్నూల్, సికింద్రాబాద్ స్థానాలతోపాటు సిట్టింగ్ ఎంపీ స్థానాలకు దక్కించుకునేందుకు కేసీఆర్ పథకరచన చేస్తున్నారు. రానున్నా ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకుగాను 16 గెల్చుకోవాలంటే, పార్టీ సీనియర్లను లోక్‌సభ అభ్యరులుగా బరిలోకి దించాలని ఆయన భావిస్తున్నారని టీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు పార్టీ సీనియర్లు, ప్రస్తుతం మంత్రివర్గంలో కొనసాగుతున్న పలువుర్ని బరిలోకి దించడం ఖాయంగా కనిపిస్తోందన్నారు. సిట్టింగ్ ఎంపీలపై ఆయా నియోజకవర్గాల్లో ఎంతో ప్రజావ్యతిరేకత ఎదుర్కొనే అవకాశాలున్నాయని భావిస్తున్న కేసీఆర్, ఈసారి పలువురు పార్టీ సీనియర్లను, మంత్రులను రంగంలోకి దించడం ద్వారా, ఆ ప్రజావ్యతిరేకతను అధిగమించవచ్చునని భావిస్తున్నారంటున్నారు. టీఆర్ఎస్‌లో సీనియర్లు, ప్రస్తుతం మంత్రివర్గంలో, ప్రభుత్వంలో కీలకంగా ఉంటూ లోక్‌సభ పరిధిలో గట్టిపట్టున్న నేతలను బరిలో నిలపాలని నిర్ణయించారు. కేసీఆర్ సైతం రానున్నా ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేయనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మెదక్, నల్గొండ లోక్‌సభ స్థానాలలో ఏదో ఒక స్థానం నుంచి ఆయన పోటీ చేసే అవకాశ ముందంటున్నారు. అదే సమయంలో సిద్దిపేట అసెంబ్లీ స్థానంలో పోటీచేయవచ్చునని అంటున్నారు. 17 లోక్‌సభ స్థానాలకు పార్టీ అభ్యర్థులు ఎంపికపై సీఎం కేసీఆర్ ఇప్పటికే దాదాపు కసరత్తు పూర్తి చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సిద్దిపేట అసెంబ్లీ నుంచి ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న భారీనీటిపారుదలశాఖ మంత్రి టి.హరీశ్ రావును రానున్నా ఎన్నికల్లో జహీరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలంటున్నాయి. ఒకవేళ హరీష్ లోక్‌సభకు పోటీచేయడానికి విముఖత వ్యక్తం చేస్తే ప్రస్తుతం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నుంచి పోటీచేయించే అవకాశముందంటున్నారు. కరీంనగర్ ఎంపీగా ఆర్థికమంత్రి ఈటల రాజేందర్‌ను పోటీ చేయనున్నారని, ప్రస్తుతం ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఈటల సతీమణి జమునకు అవకాశం కల్పించే అవకాశాలున్నాయంటున్నారు. ఇప్పటికే జమున నియోజకవర్గంలో జరిగే ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ, ప్రజలతో సన్నిహిత సంబంధాలను పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారని టీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి మరోమారు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి బరిలోకిదిగే అవకాశాలున్నాయని, గత ఎన్నికల్లో ఆయన వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి పోటీచేసి గెలిచిన విషయం తెలిసిందేనని గుర్తు చేస్తున్నారు. చేవెళ్ల లోక్‌సభ నుంచి మంత్రి పి.మహేందర్‌రెడ్డి, ప్రస్తుతం చేవెళ్ల ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న విశ్వేశ్వర్‌రెడ్డికి స్థానంచలనం కల్పించే అవకాశాలున్నాయని చెప్పారు. ఖమ్మం లోక్‌సభ నుంచి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, సికింద్రాబాద్ ఎంపీగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పోటీ చేయించనున్నారని అంటున్నారు. సీనియర్ ఎమ్మెల్యేగా రెడ్యా నాయక్‌ను మహబూబాబాద్ నుంచి లోక్‌సభ బరిలో దింపే యోచనలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారని అంటున్నారు. సీనియర్లను లోక్‌సభ బరిలోకి దించడం ద్వారా వారిని గౌరవించినట్లుగా ఉంటుందని, రానున్నా ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వస్తే మంత్రివర్గంలో సీనియర్లతో ముఖ్యమంత్రికి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తపడినట్లు ఉంటుందన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈఎత్తుగడ వేసేందుకు మొగ్గు చూపుతున్నారని రాజకీయపరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

ఏప్రిల్ నాటికి జర్నలిస్టుల గృహాలు ఖరారు
మంత్రి కాలువ శ్రీనివాసులు



అమరావతి,సూర్యబ్యూరో: జర్నలిస్టుల గృహవసతికి సంబంధించి ఏప్రిల్ నాటికి పూర్తి నియమ నిబంధనలు ఖరారు చేసే అవకాశం ఉన్నదని సమాచార శాఖమంత్రి కాలువ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సచివాలయంలో వివిధ జర్నలిస్టు సంఘాలతో సమావేశం నిర్వహించిన మంత్రి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై స్పందించారు. ఏపీ.డబ్ల్యుజెఎఫ్ తరపున ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు తమ అభిప్రాయాలు తెలిపారు. జర్నలిస్టుల గృహవసతి సంబందించి అనేక ప్రతిపాదనలు చూశామని ఏప్రిల్ నెలాఖరు నాటికి అది కార్యరూపం దాల్చే వీలున్నదని మంత్రి కాలువ తెలిపారు. మార్చి నెలాఖరు నాటికి కొత్త అక్రిడిటేషన్లు జారీ అయ్యేట్లు చూస్తామని హామీ ఇచ్చారు.

రైతు అభివృద్ధే లక్ష్యంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటు

- వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- ఆగ్రో ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు విధి, విదానాలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: వ్యవసాయ రంగాన్ని పటిష్టం చేయడానికి, రైతు పండించిన పంటకు లాభసాటి ధర అందించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించడానికి క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఆగ్రో ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు విధి, విదానాల రూపకల్పన కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ మంగళవారం సచివాలయంలోని డి బ్లాక్ లో సమావేశమైంది. కమిటి సభ్యులు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్, నీటి పారుదల శాఖ మంత్రి టి. హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజెందర్, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశానంతరం కమిటీ చైర్మన్ మంత్రి పోచారం మీడియాతో మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో పండే పంటల అనుగుణంగా, ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరిశ్రమలు, నూతనంగా అవసరమయ్యే పరిశ్రమల గురించి సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. జిల్లాల వారిగా పంటల బై ప్రొడక్ట్స్ పై కూడా సమాచారాన్ని అధికారులు సేకరించనున్నారని మంత్రి తెలిపారు. రైతులకు తాము పండించిన పంటకు లాభసాటి ధరను పొందామనే తృప్తితో పొందాలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశ్యమని చెప్పారు. అంతేకాని ఎదో పండించాను, కొనేవారు లేరు నాఖర్మకు ఇంతే అనే ఆందోళన రైతుల మొహంలో చూడకూడదన్నదే కేసీఆర్ లక్ష్యమని చెప్పారు. వ్యవసాయ రంగం పటిష్టం కోసం 24 గంటల నాణ్యమైన విద్యుత్తు సరఫరా, రాబోవు కొద్దిరోజుల్లో రెండు పంటలకు సాగునీరు, వచ్చే వానాకాలం నుండే ముందస్తు పెటుబడి కోసం ఎకరాకు రూ. 8000 అందించడం జరుగుతుం దన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తూ రైతులు ఆనందంగా పంటలు పండించడమే కాదు, పండించిన పంటకు మంచి ధర వచ్చే విదంగా ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్స్ ద్వారా ఇతర ప్రాంతాలకు, దేశాలకు ఎగుమతులు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోనుందన్నారు. రైతులకు మంచి ధరలు వచ్చే విదంగా విదానాలను రూపొందించడమే క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు ఉద్యేశమని పోచారం తెలిపారు. ఈ నెల 15న రెండవసారి కేబినెట్ సబ్‌కమిటీ సమావేశమవుతుందన్నారు. తుదుపరి విదివాదానాలు ఖరారు చేసి ముఖ్యమంత్రికి నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు దేశంలో వ్యవసాయ రంగం, రైతుల గురించి పట్టించుకున్న నాయకుడు లేరన్న ఆయన, వారి ఖర్మన వారిని వదిలేశారని విమర్శించారు. కాని తెలంగాణ రాష్ట్రం వచ్చాక, టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక స్వయంగా రైతు అయిన ముఖ్యమంత్రి కెసిఆర్, రైతుల సాదకబాధలు తెలుసు కాబట్టి, రైతు శక్తిని, రైతు ఆత్మగౌరవాన్ని పెంచి, పంటలకు లాభసాటి ధరలను కల్పించాలనే ఉద్యేశంతో దేశంలోనే మొదటిసారిగా రైతుల కోసం శ్రద్ద తీసుకుంటున్నారన్నారు. ముమ్మందు కూడా తెలంగాణ వ్యవసాయ రంగం దేశంలోనే అగ్రగామి కాబోతుందని పోచారం అన్నారు. ఈ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో వ్యవసాయ శాఖ సెక్రెటరి సి. పార్ధసారది, కమీషనర్ యం. జగన్మోహన్, పరిశ్రమల శాఖ కార్యదర్శి జయేష్ రంజన్, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి, ఉద్యానశాఖ డైరెక్టర్ యల్. వెంకట్రామి రెడ్డి, యండి నర్సింహా రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మా దారిలోకి వచ్చినందుకు సంతోషం
బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ప్రత్యేక హోదాపై సీఎం చంద్రబాబు నాలుగేళ్లలో ఎన్నో మాటలు మార్చారని వైసీపీ ఎమ్మెల్యే బుగ్గన రాజేందన్రాథ్‌రెడ్డి అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ, బీజేపీ నాయకులు కలిసి ప్రజలను అయోమయంలో పడేస్తున్నారని విమర్శించారు. వైఎస్ జగన్ మొదట్నుంచి ప్రత్యేక హోదా కావాలని అంటుంటే టీడీపీ, బీజేపీ నేతలు వ్యంగ్యంగా మాట్లాడారని గుర్తుచేశారు. ఇప్పటికైనా టీడీపీ నాయకులు తమ దారిలోకి వచ్చినందుకు సంతోషమని, మళ్లీ మాట మార్చకుండా హోదాకు కట్టుబడాలని డిమాండ్ చేశారు. అప్పుడు ప్యాకేజీ.. ఇప్పుడు హోదా : ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలిని ఉద్దేశించి గవర్నర్ నరసింహన్ నిన్న చేసిన ప్రసంగంలో ప్రత్యేక హోదా ప్రస్తావన ఉండటం పట్ల రాజేందన్రాథ్‌రెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అంతా బాగుందన్నట్టు గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రత్యేక హోదా గురించి గవర్నర్ మాట్లాడుతూ విభజన హామీలు అమలు కాలేదన్నారు. గతేడాది గవర్నర్ ప్రసంగంలో మాత్రం దేశంలో హోదా అనే అంశం లేదని, దానికి బదులు రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ సాధించినట్టు చెప్పారని రాజేందన్రాథ్‌రెడ్డి గుర్తు చేశారు.



పంటలకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

అమరావతి,సూర్యబ్యూరో: రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని వైసీపీ రైతు విభాగం అధ్యక్షుడు ఎంవీఎస్ నాగిరెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు. టీడీపీ బినామీలు మార్కెట్లలో చేరి రైతులను మోసం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతాంగ వ్యవస్థ పూర్తిగా దెబ్బ తింటోందని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో దాదావుగా 7 లక్షల హెక్టార్లలో సాగు తగ్గిందని నాగిరెడ్డి తెలిపారు. కానీ గవర్నర్ ప్రసంగంలో సాగు వృద్ధి చెందినట్లు చెప్పారని గుర్తు చేశారు. ప్రభుత్వం కో ఆపరేటివ్ డైరీలను మూసేస్తూ.. అన్ని హెరిటేజ్ డైరీలను ప్రారంభిస్తున్నారని ఎంవీఎస్ నాగిరెడ్డి మండిపడ్డారు వైసీపీ నేత నాగిరెడ్డి రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని వైసీపీ రైతు విభాగం అధ్యక్షుడు ఎంవీఎస్ నాగిరెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు. టీడీపీ బినామీలు మార్కెట్లలో చేరి రైతులను మోసం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతాంగ వ్యవస్థ పూర్తిగా దెబ్బ తింటోందని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో దాదావుగా 7 లక్షల హెక్టార్లలో సాగు తగ్గిం దని నాగిరెడ్డి తెలిపారు. కానీ గవర్నర్ ప్రసంగంలో సాగు వృద్ధి చెందినట్లు చెప్పారని గుర్తు చేశారు. ప్రభుత్వం కో ఆపరేటివ్ డైరీలను మూసేస్తూ అన్ని హెరిటేజ్ డైరీలను ప్రారంభిస్తున్నారని ఎంవీఎస్ నాగిరెడ్డి మండిపడ్డారు.

రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై సర్వత్రా ఆసక్తి

- ఇప్పటికే సంతోష్ పేరు ఖరారు?!
- మరొక స్థానం యాదవుల్లో ఒకరికి
- ఇక మూడవ స్థానాన్ని దళిత, మైనార్టీలకిచ్చే ఛాన్స్
- మహిళలకు కూడా దక్కే అవకాశం లేకపోలేదు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : త్వరలో ఖాళీ కానున్నా రెండు రాజ్యసభ స్థానాలకు, పాల్వాయి మృతితో ఖాళీ అయిన మరోస్థానానికి నోటిఫికేషన్ వెలువడడంతో పెద్దలసభకు వెళ్లే అభ్యర్థులేవరన్న దానిపై టీఆర్‌ఎస్‌పార్టీలో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఒక స్థానానికి టీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి సంతోష్‌రావు అభ్యర్థిత్వం ఖరారయినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం కొనసాగుతుండగా, ఇక మిగిలిన రెండు స్థానాలకు అభ్యర్థులేవరన్న దానిపై పార్టీ వర్గాల్లో ఆసక్తి నెలకొనగా, ఆశావాహులు పెద్ద ఎత్తున లాబీయింగ్‌లు చేస్తున్నారు. రాజ్యసభ స్థానాల భర్తీకి నోటిఫికేషన్ వెలువడంతో, పార్టీ అధినేత కేసీఆర్ అభ్యర్థుల ఎంపికపై తుది కసరత్తు చేస్తున్నారు. సాధారణ ఎన్నికలు కూడా మరో ఏడాదిలోపే రానున్నాయి. దీంతో పార్టీ నేతల్లో ఉత్సాహం నింపేలా కూడా రాజ్యసభ సభ్యుల ఎంపిక ఉండబోతుందన్న ప్రచారం జరుగుతోంది. పార్టీ ఆవిర్భావం నుంచి జెండా మోసిన నేతలకే పదవులు వరించే అవకాశం ఉందని పార్టీ వర్గాలంటున్నాయి. ఒక రాజ్యసభ స్థానాన్ని గొల్ల, కురుమలకు కేటాయిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో, ఆ సామాజిక వర్గానికి చెందిన నేతలు ఎవరికి వారే తమ లాబీయింగ్‌ను ముమ్మరం చేశారు. ముఖ్యమంత్రిని నేరుగా కలిసి తమ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాని కొంతమంది నేతలు కోరుతుండగా, మరికొంతమంది పార్టీ సీనియర్ల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రి కేటీఆర్, ఎంపీ కవిత ఆశీస్సులతో రాజ్యసభ స్థానాన్ని దక్కించుకోవాలని ఒకరిద్దరు నేతలు ప్రయత్నాన్ని ముమ్మరం చేశారు. రాజ్యసభ అభ్యర్థి రేసులో పార్టీలో సీనియర్ నేత రాజయ్య యాదవ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అలాగే మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, నోముల నర్సింహ్మయ్యతోపాటు మరికొంతమంది రాజ్యసభ స్థానాన్ని దక్కించుకునే ప్రయత్నాన్ని చేస్తున్నారు. అయితే ఉద్యమ సమయం నుంచి కేసీఆర్‌కు సన్నిహితంగా ఉన్న రాజయ్య యాదవ్ అభ్యర్థిత్వమే ఖరారయ్యే ఛాన్స్ ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి మరో స్థానంలో మైనార్టీ లేదా ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించే





అవకాశాలున్నాయంటున్నారు. దళిత, మైనార్టీని కాదనుకుంటే, మహిళలకు కూడా రాజ్యసభ స్థానాన్ని కేటాయించే అవకాశాలు లేకపోలేదంటున్నారు. ఎమ్మెల్సీలో ఎంపికలోను మహిళలకు ఛాన్స్ ఇవ్వలేదన్న విమర్శ పార్టీపై ఇప్పటికే ఉండడంతో, రాజ్యసభ స్థానాన్ని కేటాయించడం ద్వారా, సదరు విమర్శలను తిప్పికొట్టాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

రిజర్వేషన్లు పెంచవద్దని రాజ్యాంగంలో లేదు



న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధిః దేశంలో అణగారిన వర్గాలను అన్ని రంగాల్లో పైకి తీసుకొచ్చేందుకు పలు రాష్ట్రాలలో అమలు చేస్తున్న రిజర్వేషన్ల విధానం పెంపునకు సంబంధించిన అంశంపై రాజ్యాంగంలో ఎక్కడా కూడా లేదని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత తెలిపారు. రిజర్వేషన్లు 50 శాతం మించరాదని రాజ్యాంగంలో ఎక్కడా లేదని టీఆర్ఎస్ ఎంపి కవిత అన్నారు. సుప్రీంకోర్టు మాత్రమే ఒక తీర్పులో చెప్పిందని... అయితే అవసరమైన చోట 50 శాతం మించి ఇవ్వొచ్చని కోర్టు ప్రకటించిందని గుర్తుచేశారు. మైనార్టీలు ఇతర అన్ని వర్గాల కంటే వెనుకబడి ఉన్నారన్నారు. మతపరమైన రిజర్వేషన్లు అనడం సరికాదని ఎంపీ అన్నారు. రిజర్వేషన్లపై అధికారాన్ని రాష్ట్రాలకు ఇవ్వాలని, తెలంగాణకు పారిశ్రామిక రాయితీలు కల్పించాలని ఎంపీ కవిత డిమాండ్ చేశారు.

50 దేశాల్లో కేటీఆర్‌కు అభిమానులు



కోదాడ: కేటీఆర్ ప్రభంజనం చూసి ప్రతిపక్ష నాయకులకు జ్వరాలు వస్తున్నాయని మంత్రి జి. జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం జరిగిన సూర్యా పేట జిల్లా కోదాడ నియోజకర్గ ప్రగతి సభలో మంత్రి కేటీఆర్, జగదీష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్, జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్‌ను ఆకాశానికెత్తారు. ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఖ్యాతిని ఇనుమడింపజేసిన యువకెరటం కేటీఆర్ అని ప్రశంసించారు. ప్రపంచంలో 50 దేశాల్లో కేటీఆర్ ప్రాధ్యాన్యత వున్నదని, అభిమానులూ వున్నారని చెప్పుకొచ్చారు.కాంగ్రెస్ నాయకుల గురించి మంత్రి కేటీఆర్ వున్నది ఉన్నట్టుగా చెబుతూ అలీబాబా గుంపు అన్నారని గుర్తుచేశారు. దేశంలో ఎన్నికల మ్యానిఫెస్టో నూటికి నూరు శాతం అమలు చేసిన పార్టీ టీఆర్ఎస్ ఒక్కటేనని అన్నారు. 2019 ఎన్నికల్లో అన్ని నియోజకర్గాల్లో గులాబీ జెండా ఎగురుతుందని దీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 అసెంబ్లీ, 2 స్థానాలను తమ పార్టీ గెలుస్తుందని జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు.

టీఆర్‌ఎస్‌కు ఒక్క ఎంపీ స్థానం దక్కదు

ఇక ఫ్రంటేమి పెడుతారు?

- అన్ని వర్గాలు మోసం చేసిన సీఎం కేసీఆర్
- ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చని సీఎం
- టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రానున్నా ఎన్నికల్లో టీఆర్‌ఎస్‌కు ఒక్క ఎంపీ స్థానం కూడా దక్కదని, ఇక ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీలో ఏ ఫ్రంట్ పెడతారంటూ టీ–పీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం నిర్మల్‌లో జరిగిన కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్ర భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ కేసిఆర్ థర్డ్‌ఫ్రంట్ పెట్టగానే పశ్చిమబెంగాల్ మమత బెనర్జీ ఫోన్ చేసి మద్దతు పలికిందని పత్రికలు తప్పుడు ప్రచారం చేశాయన్నారు. కేసిఆర్‌కు అనుకూలంగా వార్తలు రాస్తూ పత్రికలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. కేసిఆర్ ముఖ్యమంత్రిగా వైఫల్యం చెందారని ఉత్తమ్ అన్నారు. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ, విద్యార్థి, యువజన, నిరుద్యోగ, రైతు, మహిళా ఇలా అన్ని వర్గాలను కేసిఆర్ మోసం చేశారన్నారు. ఇవన్నీ కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్రలో ప్రజల ముంగిట చర్చకు వస్తున్నాయని చెప్పారు. దాంతో వాటిని కప్పిపుచ్చేందుకు కేసిఆర్ కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. తెలంగాణలో గత నాలుగేళ్లుగా కేసీఆర్ పాలనలో ప్రజల్లో నైరాశ్యం, నిస్తేజం కనిపిస్తోందన్నారు. దేశంలోనే ఎక్కువ రైతు ఆత్మహత్యలు తెలంగాణలో జరిగాయన్నారు. రైతు ఆత్మహత్యలపై స్పందించి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ గతంలో ఆదిలాబాద్ జిల్లాలో రైతు భరోసా యాత్ర నిర్వహించారని గుర్తు చేశారు. రైతులకు భరోసా ఇచ్చి,



వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారని పేర్కొన్నారు. కానీ కేసిఆర్ ఇంతవరకు ఒక్క రైతు కుటుంబాన్ని కూడా పరామర్శించిన దాఖలాల్లేవని విమర్శించారు. 2014 ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీ కూడా కేసీఆర్ నెరవేర్చలేదన్నారు. ఈ విషయాలను తాము ప్రజల ముందు నిలదీస్తుంటే ముఖ్యమంత్రి ఫెడరల్ ఫ్రంట్ అంటు బూటకపు ప్రచారాలు మొదలు పెట్టారని ఉత్తమ్ మండిపడ్డారు. ఎన్నికల సమయంలోనే రైతులు గుర్తుకు రావడం ఓట్ల కోసమేనని ఆయన అన్నారు. ఇంతకాలం రైతులకు ఎందుకు మద్దతు ధరలు ఇవ్వలేదని ప్రశ్నించారు. పక్క రాష్ట్రాలు వరి, కందులు, మొక్కజొన్నలకు బోనస్‌లు ఇస్తుంటే కేసిఆర్ ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఇవ్వకపోగా మద్దతు ధరలు అడిగిన పాపానికి గిరిజన రైతులను బేడీలు వేసి, కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు, యువకులు, మహిళలకు అన్ని వర్గాల కోసం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని ఉత్తమ్ హామీ ఇచ్చారు. సీఎల్పీ నేత జానారెడ్డి మాట్లా డుతూ తెలంగాణలో మిగులు విద్యుత్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసిన కృషి ఫలితమేనని అన్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని పేర్కొన్నారు. . టిఆర్ ఎస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడంలేదని, కేసిఆర్ పాలనలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు. ప్రజలు ఏ లక్ష్యంతో తెలంగాణ సాధించారో, ఆ లక్ష్య సాధన అమలు కావడంలేదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు. మండలి విపక్ష నేత షబ్బీర్ అలీ మాట్లాడుతూ గత నాలుగేళ్లలో తెలంగాణ రైతాంగాన్ని మరిచిపోయిన కేసిఆర్‌కు ఇప్పుడు రైతులు గుర్తుకు వచ్చారా? అంటూ ఎద్దేవా చేశారు. తన మంత్రి వర్గంలో ఒక్క మహిళకు స్థానం కల్పించని కేసిఆర్ మహిళలను అవమానపరిచారని, మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి మోసం చేశారన్నారు. అన్ని వర్గాలకు హామీలు ఇచ్చి మోసం చేసిన కేసిఆర్‌కు రానున్నా ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పీ వి. హనుమంతరావు, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, దానం నాగేందర్, మాజీ ఎం.పి అజారుద్దీన్, టిపిసిసి కోశాధికారి గూడురు నారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు రేవంత్‌రెడ్డి, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళామణులకు అవార్డులు

ప్రకటించిన తెలంగాణ సర్కార్



హైదరాబాద్, సూర్యప్రధాన ప్రతినిధి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలందించిన 20 మంది ప్రముఖ మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులను ప్రకటించింది. అవార్డులకు ఎంపికైన వారిలో విద్య, వైద్య, క్రీడా, సాహిత్యం, నాట్యం, సంగీతం, వ్యవసాయం, సమాజసేవ తదితర రంగాలకు చెందిన వారు ఉన్నారు. ఇటీవల జిమ్నాస్టిక్స్ ప్రపంచ కప్‌లో రజత పతకం సాధించిన అరుణారెడ్డితో పాటు, సినిమా డైరెక్టర్ నందినీ రెడ్డి, హైదరాబాద్ మెట్రో రైల్ డ్రైవర్ సుప్రియ సనం, ఢిల్లీ ఆర్టీసీ డ్రైవర్ సరిత, ఉద్యమ గాయకురాలు ఎదునూరి పద్మ, మహిళా సాధికారతలో యాప భద్రమ్మ తదితరులు అవార్డుకు ఎంపికయ్యారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన ప్రభుత్వం ఏర్పాటు చేసిన సెలబ్రేషన్స్ కమిటీ ఈ అవార్డుల జాబితాను రూపొందించింది. ఈ అవార్డులకు ఎంపికైన 20 మంది మహిళలను ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న రూ.లక్ష నగదు రివార్డుతో సత్కరించనుంది.

నగరం నడిబొడ్డున భారీ దోపిడీ

- పేట్లబురుజు వద్ద కాల్పుల కలకలం
- నగర తయారీ పరిశ్రమపై దొంగలమూఠ
- 5 కిలోల బంగారు ఆభరణాల చోరీ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: నగరం నడిబొడ్డున బంగళవారం మధ్యాహ్నం భారీ దొంగల మూఠ భారీ దోపిడీకి పాల్పడింది. పేట్ల బురుజు సమీపంలో కాల్పుల కలకలం చెలరేగింది. నగల తయారి పరిశ్రమ ఇంట్లో చొరబడిన దుండగులు కాల్పులు జరిపి దోపిడీకి పాల్పడ్డారు. సిటీ ఆర్మ్‌డ్ రిజర్వుడు హెడ్ క్వార్టర్స్ కార్యాలయం వెనుక కొంతమంది నగల వ్యాపారులు చిన్న చిన్న ఖార్కానాలు పెట్టుకుని బంగారు ఆభరణాలు తయారు చేస్తుంటారు. దుండగులు పక్కా పథకం ప్రకారం 10 నుంచి 15 మంది యువకులు మోటారు బైకులు, కారులో అక్కడకు వచ్చి ఖార్కానాలో పనిచేస్తున్న కార్మికులను తుపాకులతో బెదిరించి..గాలిలోకి కాల్పులు జరిపి... 5 కిలోల బంగారు ఆభరణాలు దోచుకుని పారిపోయారు. మంగళవారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకుని పరిశీలించారు. దుండగులు హిందీ మాట్లాడారని, హైదరాబాద్‌కు చెందినవారు కాదని కార్మికులు చెప్పడంతో... ముంబైకి చెందినవారుగా పోలీసులు భావిస్తున్నారు. దోపిడీ జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాలు ఉన్నాయి. కానీ దోపిడీ జరిగిన తర్వాత చూస్తే సీసీ కెమెరా వైర్లు కత్తిరించి ఉన్నాయి. పక్కా రెక్కి నిర్వహించి దోపిడీ చేసినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. చుట్టుప్రక్క ప్రాంతాల, సరిహద్దు పోలీసులకు సమాచారం అందించి నాకాబంది చేస్తున్నారు. దుండగులు రెండు బైకులు సంఘటనా ప్రదేశంలో వదిలి వెళ్లారు. పోలీసులు వాటిని స్వాధీనం చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

గండిపేటకు రూ.100 కోట్లు!



- హరిత పర్యాటకప్రాంతంగా మార్చేందుకు ప్రణాళిక
- పనుల పర్యవేక్షణ కు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటీ

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: జంటనగరాలకు దాహార్తిని తీరుస్తున్న గండిపేట చెరువు సుందరీకరణకు రూ.100 కోట్లను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సొమ్మును హెచ్‌ఎండీఏ నిధుల నుంచి వెచ్చిస్తారని విడుదల చేసిన జీవోలో పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్‌కుమార్ పేర్కొన్నారు. ఈ పనులను సక్రమంగా చేపట్టడానికి ప్రత్యేకంగా గండిపేట లేక్ డెవలప్‌మెంట్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తారు. పర్యాటక, రెవెన్యూ, నీటిపారుదల, వాటర్ బోర్డు, టీఎస్ఎస్‌పీడీసీఎల్, సోషల్ ఫారెస్ట్రీ వంటి శాఖలకు చెందిన అధికారులు ఇందులో సభ్యులుగా ఉంటారు. గండిపేట (ఉస్మాన్‌సాగర్)ను సుందరంగా తీర్చిదిద్దడానికి అవసరమయ్యే ప్రణాళికను హెచ్‌ఎండీఏ సిద్ధం చేస్తున్నది. పర్యావరణ అనుకూలమైన పర్యాటకప్రాంతంగా గండిపేటను అభివృఎద్ధి చేయనున్నారు. ఇందుకోసం ప్రపంచంలోని అత్యున్నత ప్రమాణాలను, సరికొత్త పోకడలను హెచ్‌ఎండీఏ అధ్యయనం చేస్తున్నది. రానున్న రోజుల్లో హరిత పర్యాటకానికి ప్రత్యేక ఆకర్షణగా ఇది నిలుస్తుందని పురపాలకశాఖ అంచనా వేస్తున్నది. భవిష్యత్‌లో అనేక పర్యాటక ప్రాంతాలను ఇదే తరహాలో అభివృఎద్ధి చేయడానికి గండిపేట నుంచి బీజం పడనున్నది. గండిపేట చెరువును పర్యాటకులకు ఓ విడిది ప్రాం తంగా అభివృఎద్ధి చేయడానికి హెచ్‌ఎండీఏ ప్రతిపాదనలను సిద్ధం చేసింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా నీటి నాణ్యతకు ఏమాత్రం భంగం కలిగించని విధంగా గండిపేటను అత్యంత సుందరంగా తీర్చిదిద్దనున్నది. తొలుత వాకింగ్ ట్రాక్, సైక్లింగ్ ట్రాక్, రహదారి ఏర్పాటు, చైన్ లింక్ మెష్ ఫెన్సింగ్, వీధి దీపాలు, ఉస్మాన్‌సాగర్ చుట్టూ గల ప్రాంతాన్ని తివాచీపర్చిన పచ్చదనంతో అభివృద్ధి చేస్తారు. ఇది పూర్తయ్యాక రివాల్వింగ్ రెస్టారెంట్, కేబుల్ కార్, హౌస్ బోట్లు, నైట్ క్యాంపింగ్ ఏరియా, ఫుడ్ కోర్టులు వంటివి ప్రభుత్వ– ప్రైవేట్ భాగ్యస్వామ్యం లేదా లీజు విధానంలో అభివృద్ధి చేస్తామని పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్‌కుమార్ తెలిపారు.

ప్రత్యేక హోదా కోసం అన్నిపార్టీలతో పని చేస్తా

సినీ నటుడు కత్తి మహేష్



న్యూఢిల్లీ,సూర్యబ్యూరో: ఏపీలో జరుగుతున్న ప్రత్యేక హోదా కోసం అన్ని పార్టీలతో కలిసి పని చేస్తున్నానని కత్తి మహేష్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ స్పెషల్ స్టేటస్ కోసం ఏపార్టీ పోరాడినా తాను దానికి మద్దతు ఇస్తానని ప్రకటించారు.తాజాగా కాంగ్రెస్, సీపీఐ–సీపీఎం చేస్తున్న పోరాటంలో తాను పాల్గొన్నాని వెల్లడిస్తూ పోటోలను మహేష్ పోస్ట్ చేశారు. నేను అన్ని పొలిటికల్ పార్టీలతోనూ ఉన్నాను. ఏపీకి ప్రత్యేక హోదా కోసం పోరాడుతున్న సోషల్ ఆర్గనైజర్స్‌తోను,వ్యక్తిగతంగా పోరాడేవారితోనూ ఉన్నాను అంటూ రెండు పిక్సెను ట్విట్టర్‌లో పోస్టు చేశారు.

కేసీఆర్ మాటలను దేశం అంతా గమనిస్తోంది



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: కేసీఆర్ ఆలోచనలు మాటలను దేశం అంతా గమనిస్తోందని రావుల అన్నారు. అన్ని ప్రాజెక్టులకు అప్పులు తెస్తున్నారని.. నిధుల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని రావుల డిమాండ్ చేశారు. ఇప్పుడున్న ప్రాజెక్టులకు 15 వేల మెగావాట్ల విద్యుత్ కావాలని రావుల అన్నారు. ఎకరానికి రూ. 50వేల ఖర్చు పెట్టాల్సి వస్తుందని రావుల చెప్పారు. ఆసరా పెన్షన్, ఆరోగ్యశ్రీ బకాయిలు ఆగిపోయాయని ఆయన విమర్శించారు. టీడీపీకి జాతీయ రాజకీయాలు కొత్తేమీ కాదని.. తాజా పరిణామాలపై అధిష్ఠానం స్పందిస్తుందని రావుల స్పష్టం చేశారు.



మంగళవారం ప్రభుత్వ సలహాదారు జి.వివేక్ కుమారుడి వివాహ విందుకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు

అవినీతి సిబ్బందిపై వేటు!

- ప్రభుత్వ ఆదాయం రూ.1.20 కోట్లకు గండి
- బండ్లగూడ ఆర్టీవోలో అవకతవకలపై మంత్రి సీరియస్
- నలుగురు సిబ్బంది సస్పెన్షన్
- కేంద్రకార్యాలయానికి ఆర్టీవో అటాచ్
- పట్నం మహేందర్‌రెడ్డి సీరియస్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: లైఫ్‌టాక్స్ చెల్లింపుల్లో భారి అక్రమాలకు పాల్పడ్డ వారిపై రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సీరియస్‌గా తీసుకున్నారు. రంగారెడ్డి జిల్లా బండ్లగూడ రవాణాశాఖ కార్యాలయంలో వెలుగులోకి వచ్చిన వాహనాల లైఫ్‌ట్యాక్స్ అవినీతికి పాల్పడ్డ వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ అవినీతిలో ప్రమేయం ఉన్నట్టు ప్రాథమికంగా నిర్ధారించిన నలుగురు సిబ్బందిని సస్పెండ్ చేయాలని, బండ్లగూడ ఆర్టీవోను ఖైరతాబాద్‌లోని కేంద్ర కార్యాలయానికి అటాచ్ చేయాలని ఆదేశించారు. ఇందులో ముగ్గురు క్లర్కులు, ఒక ఏవో ఉన్నట్టు సమాచారం. మంత్రి ఇటీవల రవాణాశాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రవాణాశాఖలో అవినీతికి ఆస్కారం లేకుండా అంతా ఆన్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేసినా, కొందరు సిబ్బంది వల్ల చెడ్డపేరు వస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రవాణాశాఖలో దళారీ వ్యవస్థను పూర్తిగా రూపుమాపాలని ఆదేశించారు. బండ్లగూడ ఆర్టీవో కార్యాలయంలో పాత వాహనాల రిజిస్ట్రేషన్లు, ఆర్సీల జారీలో జరిగిన అవినీతిపై అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బండ్లగూడ ఆర్టీవోలో వాహనాల వయస్సును ఎక్కువగా నిర్ధారిస్తూ లైఫ్‌ట్యాక్స్ తక్కువగా విధించి సుమారు రూ.1.20 కోట్ల మేర ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించిన ఘటనలో బాధ్యులుగా తేలిన నలుగురు సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు.

ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు : వైఎస్ జగన్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : దేశరాజధాని వీధులు పిక్కటిల్లేలా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా నినాదాన్ని వినిపించిన ప్రతి ఒక్కరికీ వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. హోదా సాధన పోరులో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోమవారం ఢిల్లీలో నిర్వహించిన మహాధర్నాలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సైతం పాలుపంచుకున్న సంగతి తెలిసిందే. పెద్ద ఎత్తున జరుగుతున్న ఆందోళలనలను పరిగణలోకి తీసుకునైనా ప్రధాని నరేంద్ర మోదీ ఏపీకి ప్రత్యేక హోదా ప్రతిపత్తిని కల్పిస్తారన్న విశ్వాసం ఉందని జగన్ పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఈ మేరకు ఆయన అధికారిక ట్వీట్ చేశారు. ఢిల్లీ ధర్నాలో పాల్గొన్న వైసీపీ కార్యకర్తలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు, సీపీఐ, సీపీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతిఒక్కరికీ పేరుపేరునా ధన్యవాధాలు. ప్రధాని మోదీగారు ఈ ఆందోళనలను పరిగణలోకి తీసుకుని, ఏపీ హక్కు ప్రత్యేక హోదా ప్రతిపత్తిని కల్పిస్తారనే నమ్మకముంది అని జగన్ ట్వీట్ చేశారు.



ఐటీ శాఖకు 15 కిలోల బంగారు నగలు : హైదరాబాద్ పోలీస్ కమిషనర్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: చాంద్రాయణ గుట్ట వాహన తనిఖీల్లో భాగంగా నిన్న రూ.5 కోట్లు విలువ చేసే 15 కిలోల బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ కేసు వివరాలను సీపీ శ్రీనివాసరావు వెల్లడించారు. బెంగళూరు, మైసూరులో నగలు తయారు చేయించినట్లు ప్రాథమికంగా తేలినట్లు చెప్పారు. హైదరాబాద్‌లోని రాజారాం జ్యువెల్లర్స్ పేరుతో నగలు చేయించినట్లు నిర్ధారించామన్నారు. ఆభరణాలు తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సీపీ వెల్లడించారు. పట్టుబడ్డ 15 కిలోల బంగారు నగలను ఐటీ శాఖకు అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వానికి పన్ను ఎగ్గొట్టడానికే అక్రమంగా తరలిస్తున్నట్లు విచారణలో తేలిందని, బంగారం పట్టుబడ్డ సమయంలో వారి వద్ద ఎలాంటి బిల్లులు లేవని సీపీ శ్రీనివాసరావు తెలిపారు. నిన్న సోమవారం ఆటోలో బంగారాన్ని తరలిస్తుండగా పోలీసులు స్వాధీనం చేసుకన్న సంగతి తెలిసిందే.

సంపాదకీయం

editpage@suryaa.com

"ప్రత్యేక హోదా కావాలని, విభజన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని పార్టీలు ముక్తకంఠంతో నినదిస్తుండగా అసలు హోదా కాదు కదా ప్యాకేజి ప్రకారం అందించాల్సిన నిధులు కూడా అందించే పరిస్థితిలేదని కేంద్రం తేల్చి చెప్పడంతో రాష్ట్ర ప్రజలు నిర్ఘాంత పోయారు. హోదాకు బదులుగా ఇంతకుముందు ప్రకటించిన ప్యాకేజీకి మాత్రమే తాము పరిమితమని, మిగిలినవి ఇవ్వడం సాధ్యం కాదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ వర్గాలు తేల్చి చెప్పడంతో పాటు ఏపీ కంటే వెనుకబడిన రాష్ట్రాలు చాలా ఉన్నాయని, రాయితీలు ఇస్తే ఒడిశా, బెంగాల్, ఉత్తర్రపదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలు కూడా డిమాండ్ చేస్తాయని అందుకే ఈశాన్య రాష్ట్రాలకు ఇచ్చిన రాయితీలను ఏపీకి ఇవ్వటం కుదరదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ వర్గాలు స్పష్టం చేయటంతో హోదాపై నే కాదు, ప్యాకేజిలో అందే నిదులపైనా కమలనాధులు నీళ్లు కురిపించినట్లేనన్న భావన ఆంధ్రప్రదేశ్ ప్రజలలో వినిపిస్తోందిప్పుడు. తాజాగా కేంద్రం కూడా ఆంధ్రప్రదేశ్‌కు కోరిన నిధులు ఇవ్వలేమని తేల్చి చెప్పడంతో బిజెపితో కటీఫ్ చేసుకొవటమే మంచిదని, ముఖ్యమంత్రి చంద్ర బాబుభావించినట్లు సమాచారం. ఈ మేరకు పార్టీ శాసనసభ్యులు, ముఖ్య నాయకులతో సమావేశమైన ఆయన అందరి అభిప్రాయాన్ని సేకరించినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా బిజెపితో తెగదెంపుల వైపే చంద్రబాబు నాయుడు సైతం సిద్ధమవుతున్నా, ఓ రెండు రోజులలో ఈ విషయంపై అధికారికంగా స్పష్టమైన ప్రకటన చేసే అవకాశం కన్పిస్తోంది."

కమలంతో కటీఫ్ దిశగా దేశం?

ఓ వైపు ప్రత్యేక హోదా కావాలని, విభజన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని పార్టీలు ముక్తకంఠంతో నినదిస్తుండగా అసలు హోదా కాదు కదా ప్యాకేజి ప్రకారం అందించాల్సిన నిదులు కూడా అందించే పరిస్థితిలేదని కేంద్రం తేల్చి చెప్పడంతో రాష్ట్ర ప్రజలు నిర్ఘాంత పోయారు. హోదాకు బదులుగా ఇంతకుముందు ప్రకటించిన ప్యాకేజీకి మాత్రమే తాము పరిమితమని, మిగిలినవి ఇవ్వడం సాధ్యం కాదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ వర్గాలు తేల్చి చెప్పడంతో పాటు ఏపీ కంటే వెనుకబడిన రాష్ట్రాలు చాలా ఉన్నాయని, రాయితీలు ఇస్తే ఒడిశా, బెంగాల్, ఉత్తర్రపదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలు కూడా డిమాండ్ చేస్తాయని అందుకే ఈశాన్య రాష్ట్రాలకు ఇచ్చిన రాయితీలను ఏపీకి ఇవ్వటం కుదరదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ వర్గాలు స్పష్టం చేయటంతో హోదాపై నే కాదు, ప్యాకేజిలో అందే నిదులపైనా కమలనాధులు నీళ్లు కురిపించినట్లేనన్న భావన ఆంధ్రప్రదేశ్ ప్రజలలో వినిపిస్తోందిప్పుడు.

అలాగే ఇప్పటి వరకు రూ. 12వేల 500 కోట్లు ఏపీకి ఇచ్చామని, అయితే ఇంత వరకు ఒక్క రూపాయికి కూడా లెక్క చెప్పలేదని కేంద్ర ఆర్థిక శాఖ వర్గాలు పేర్కొనటంపైనా రాష్ట్రంలో అధికార తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయటంతో పాటు ఆ పార్టీతో తెగదెంపులు చేసుకొనేదిశగా ఆలోచనలు చేస్తున్నారు. దీనికి తోడు తెలుగు సానుభూతి అంటూ రాజకీయ వేడిని పెంచుకుని ఏపీ నేతలు సతమతమవుతున్నారని వ్యాఖ్యానించింది ఇప్పుడు తెలుగు సెంటిమెంట్ అంటున్నారని, అలా అనుకుంటే రేవు తమిళం, మలయాళం అంటూ ఆయా రాష్ట్రాలు తమ డిమాండులు వినిపిస్తాయని అప్పుడు పరిస్థితి ఏంటని తనని కలసిన తెలుగు దేశం పార్టీ పార్లమెంటు సభ్యులతో ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వ్యాఖ్యానించారంటూ వస్తున్న వార్తలపైనా తెలుగుప్రజలు భగ్గుమంటున్నారు. సెంటిమెంట్ ఆధారంగా నిర్ణయాలు తీసుకోలేమన్న కేంద్రం... పరిశ్రమలకు రాయితీలు ఇవ్వడం కుదరదని కూడా స్పష్టం చేయటంతో ఇక రాష్ట్రానికి ప్రత్యేక హోదా కానీ, ప్రత్యేక నిధుల కేటాయింపు విషయమై కమలనాధులు ఇక పట్టనట్లు వ్యవహరించాలని నిర్ణయించు కున్నట్లు కనిపిస్తోంది.

మరోవైపు ఏపికి ప్రత్యేక హోదా అంశంపై తొలి నుంచి మద్దతుగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి రాగానే తొలి సంతకాన్ని హోదా ఫైలుపైనే పెడతామని ప్రకటించడం విశేషం. గత ప్రభుత్వం, ప్రధాన మంత్రి ఇచ్చిన హామీల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనని ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తూ, ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్షలో పాల్గొనటం కూడా బిజెపికి కొంత కంటగింపుగానే ఉన్నట్లు రాజకీయవర్గాలు చెపుతున్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై మిత్ర పక్షంగా వ్యవహరిస్తున్న టిడిపి తీవ్ర అసంతృప్తితో ఉంది. ఇప్పటి వరకు రాష్ట్రానికి సహాయం కోసమే కేంద్రంతో సఖ్యతగా ఉన్నామని, నాలుగు బడ్జెట్‌లను చూసినా రాష్ట్రాలని దాదాపు 70 వేల కోట్లకు పైగా సహాయం అందాల్సి ఉండగా కేవలం 12 వేల కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న కారణంగా రాష్ట్రం అభివృద్ధి చేయలేకపోతున్నామని, మిత్రపక్షంలో ఉంటే నిధులు ఇవ్వరా? అంటూ ఇక బిజెపి తెగదెంపులు చేసుకోవటం వైపే ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు మెగ్గు చూపుతుండటం విశేషం.

కేంద్ర నిధులపై శాసనసభ సమావేశంలోనూ ఇదే అంశం సభ దృష్టికి తీసుకువచ్చింది. కేంద్రం నుంచి సంపూర్ణంగా నిదులు అందుతున్నా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ బిజెపి నేతలు ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగటంతో ధీటుగా టిడిపి మంత్రులు స్పందించి, విభజన చట్టంలో పేర్కొన్న హామీలను నెరవేర్చమని మాత్రమే కేంద్రాన్ని కోరుతున్నాం తప్ప అదనంగా ఏమీ అడగడం లేదన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేయటంతో భాజపా శాసనసభ్యులు చంద్రబాబు రాష్ట్రాన్ని పూర్తిగా సరిదిద్దగలరన్న నమ్మకం ఉందని చెప్పి వెనక్కి తగ్గారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి అన్యాయం చేసింది కాబట్టే అడ్రస్ లేకుండా పోయిందన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలని బిజెపి నేతలకు చెప్తు రాష్ట్రం ఎదుర్కొంటున్న పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం వద్ద వివరించాలని సూచించారు. అయితే తెలుగుదేశం, బిజెపి పార్టీల మధ్య మాటల యుద్ధం ఆగటం లేదు. రాష్ట్రానికి ఇచ్చిన హామీని నిలుపుకోవాలంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నిరసనలతో కట్టిన బ్యానర్లను సైతం కమలనాధులు ఇప్పుడు తప్పుపడుతున్నారు. తమ అధినేతల్ని తప్పు పట్టినందుకే నిధులు ఇవ్వడం లేదన్న తీరు వారి మాటలలో వ్యక్తం అవుతుండటంతో ఇక బిజెపికి గుడ్‌బై చెప్పడమే సరైనదని, తెలుగుదేశంలోని మెజార్టీ నేతలు నేరుగా చంద్రబాబుకే తెల్చి చెప్పినట్లు సమాచారం.

తాజాగా కేంద్రం కూడా ఆంధ్రప్రదేశ్‌కు కోరిన నిధులు ఇవ్వలేమని తేల్చి చెప్పడంతో బిజెపితో కటీఫ్ చేసుకొవటమే మంచిదని, ముఖ్యమంత్రి చంద్ర బాబుభావించినట్లు సమాచారం. ఈ మేరకు పార్టీ శాసనసభ్యులు, ముఖ్య నాయకులతో సమావేశమైన ఆయన అందరి అభిప్రాయాన్ని సేకరించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా గత ఎన్నికల సమయంలో ప్రధాని మోడీ తిరుపతి వెంకటేశ్వరుని సాక్షిగా రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కేంద్రం, స్థానిక బిజెపి నేతలు రాష్ట్ర ప్రభుత్వంపై వ్యవహరిస్తున్న తీరుపై తెలుగుదేశం సభ్యులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసారు. ఓ 5 శాతం మంది నేతలు మాత్రం కేంద్రం ఏం చేయనుందో మరి రెండు రోజులు చూద్దామని, అప్పటికీ ఇదే దోరణి కొనసాగితే, కేంద్రం వ్యవహారాన్ని ప్రజాక్షేత్రంలో తేల్చుకోవటంతో పాటు తెలుగువారిని బిజెపి కించపరుస్తున్న క్రమాన్ని వివరించేలా కార్యక్రమం రూపొందించాలన్నది తాజా వ్యూహంగా కనిపిస్తోంది. ఏది ఏమైనా బిజెపితో తెగదెంపుల వైపే చంద్రబాబు నాయుడు సైతం సిద్ధమవుతున్నా, ఓ రెండు రోజులలో ఈ విషయంపై అధికారికంగా స్పష్టమైన ప్రకటన చేసే అవకాశం కన్పిస్తోందని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ఏం జరగనుందో చూద్దాం.

కొరియా దేశాల చర్చలపై 'కిమ్'కర్తవ్యం?

ఎం.రామ్‌గోపాల్, హైదరాబాద్

- ఇరు దేశాల స్నేహానికి వింటర్ ఒలింపిక్స్‌లో బీజం
- దక్షిణ కొరియా అతిథి మర్యాదలపై కిమ్ ప్రశంసలు
- ఉత్తర కొరియాలో పర్యటిస్తున్న దక్షిణ కొరియా బృందం
- ఇరుదేశాల ప్రతినిధులు పలు అంశాలపై చర్చ
- అణు ప్రదర్శనలే కీలకాంశాలుగా మారే అవకాశం



ఎంతటి శత్రువునైనా క్రీడలలో ఆటగాళ్లుగా దిగినప్పుడు విజయం కోసం స్నేహ పూర్వక సంబంధాలు నెలకొల్పుకోవలసి రావచ్చు. అది విద్వేషాలకు తావు లేని విధంగా పరిస్థితిని మార్చి అద్భుత ఫలితాలు ఇవ్వటంతో పాటు ఇరువురి మధ్య ఉన్న మనస్పర్థలు విడగొట్టేందుకు కృషి చేస్తుందన్నది గతంలో మనం చాలా సందర్భాలలో చూసాం. తాజాగా దక్షిణ కొరియా అంటే భగ్గున మండిపడే ఉత్తర కొరియా నేత కిమ్ మనస్సు ఒక్కసారి గా మారి పోయినట్లు కనిపిస్తోంది. ఇందుకు ప్రధాన కారనం దక్షణకొరియా ప్యాంగ్చాంగ్‌లో జరగిన వింటర్ ఒలింపిక్స్‌కు వెళ్లి వచ్చిన తన సోదరి, ఇతర ప్రతినిధుల బృందం జరిపిన పర్యటన సందర్భంగా ఆ దేశం ఇచ్చిన గౌరవ మర్యాదలపై ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ సంతృప్తి వ్యక్తం చేయ టంతో పాటు తమ దేశ పర్యటనకు అత్యంత ప్రాముఖ్యం ఇచ్చిన ఆ దేశ వైఖరి అద్భుతంగా ఉందంటూ సియోల్ నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

దీంతో ప్పటి వరకు రెండు కొరియా దేశాల మధ్య జరుగుతున్న పోరాటం ఇప్పుడు సమసి పోయి, పరస్పరంగా సమస్యలు తీర్చుకునేదిశగా, చర్చలను కొన సాగించాలని నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది. అంటే 2018వింటర్ ఒలింపిక్స్‌లో ఈ రెండు దేశాల మధ్య స్నేహ పూర్వక సంభాషణలు జరిగేందుకు మంచి పునాది వేసాయనటం వాస్తవం. ప్యాంగ్‌చాంగ్‌లో క్రీడలు ప్రారంభోత్సవంలో.. ఉత్తర, దక్షిణ కొరియాల క్రీడాకారులు కలిసి ఒకే టీం లాగా కవాతు చేశారు.ఇరు దేశాల వారూ.. తెలువు రంగు మీద ఏకీకృత కొరియా ద్వీపకల్ప చిత్రం ఉన్న జెండాను ప్రదర్శించిన ఆ క్షణం చాలా ఉద్వేగభరిత సంకేతాన్నిచ్చింది కూడా.

ఈ క్రమంలోనే ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌తొ దక్షిణ కొరియా ప్రతినిధుల బృందం సోమవారం సమావేశమై అనేక అంశాలపై చర్చలు జరిపినట్లు సమాచారం. ఉత్తర కొరియాలో రెండు రోజుల పాటు జరిగే ఈ పర్యటనలో పాల్గొంటున్న అధికారిక బృందానికి దక్షిణ కొరియా సీనియర్ భద్రతా అధికారులు నేతృత్వంవహిస్తున్నట్లు ఇప్పటికే ఆదేశ అధ్యక్ష భవనం బ్లూ హౌస్ ప్రకటించింది. దక్షిణ కొరియా జాతీయ భద్రతా అధికారి చంగ్-యాంగ్, జాతీయ ఇంటిలిజెన్స్ విభాగం చీఫ్ షూ హూన్‌తో పాటు మరో పది మంది సభ్యులతో కూడిన అధికారుల బృందం ఈ పర్యటనలో పాల్గొన్న వారిలో ఉన్నారు. ముఖ్యంగా ఉత్తర కొరియా, అమెరికా మధ్య చర్చలు సాధ్యపడేలా పరిస్థితులను చక్కదిద్దడంతో పాటు, కొరియా ద్వీపకల్పంలో నెల కున్న ఉద్రిక్త పరిస్థితులపై సామరస్యపూర్వక చర్చలు జరపడం ఈ పర్యటన ముఖ్య లక్ష్యం కావటం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

ఈ అసాధారణ స్నేహ పూర్వక సంభాషణల మీద ప్రపంచ వ్యాప్తంగా వ్యక్తమవుతున్న ఆశాభావ పరిస్థితి కొనసాగే ఆస్కారం ఎక్కువగానే కనిపిస్తోంది.. దక్షిణ కొరియాతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మీడియా కొరియాల మధ్య సంబంధాల్లో పురోగతి కనిపిస్తోందంటూ కథనాలు వెలువరిస్తుండటం గమనార్హం.

65 ఏళ్ల కిందట కొరియా యుద్ధం ముగిసినప్పటి నుంచీ కొరియా యధాతథస్థితి ఆశ్చర్యం కలిగించేంత స్థిరంగా కొనసాగుతోంది. కొంత కాలం క్రితం అమెరికా, ఉత్తర కొరియాలు నడుమ చర్చలు జరిగేందుకు పరస్పరం అంగీకరించినా, డొనాల్డ్ ట్రంప్ మాత్రం ఉత్తర కొరియా అధ్య క్షుడు కిమ్ తను నిర్వహిస్తున్న అణ్వాయుధ పరీక్షలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ వినిపించారు. దీనిపై స్పందించిన కిమ్, ఉత్తర కొరియా ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధ కార్యక్రమం ఆగబోదని స్పష్టం చేయటంతో ఇరు దేశాల మధ్య పెద్ద ప్రతిష్టంభన కొనసాగుతూ వస్తోంది. తమ అణు పరీక్షలను అమెరికా శత్రుత్వంతో చూడటం సరికాదంటూ కిమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. దీంతో ఇరు దేశాల మధ్య చర్చలు జరిగే ఆస్కారం లేదంటూ కథనాలు వచ్చాయి.

ఈ క్రమంలో తృతీయ పక్షంగా వ్యవహరించేందుకు చైనా ముందుకు వచ్చి తన అంతరంగాన్ని వెల్లడించింది. ఈ మేరకు చైనా పార్లమెం ట్‌లో ఆదేశ విదేశీ వ్యవహారాల సహాయమంత్రి ఝూంగ్ మాట్లాడుతూ.. ఉత్తర కొరియా, అమెరికాల మధ్య త్వరలోనే చర్చలు జరుగనున్నట్లు ప్రకటించారు. గతనెలలో దక్షిణ కొరియాలో వేదికగా జరిగిన శీతాకాల ఒలింపిక్స్ ముగింపు వేడుకల సమయంలోనూ అమెరికా ఉపాధ్యక్షుడు మైక్ ఫెన్స్ ఉత్తర కొరియా ప్రతినిధులతో భేటీకి షెడ్యూల్ కూడా ఖరారు చేసుకున్నారు కూడా కానీ ఉత్తరకొరియా తరఫున ఈ వేడుకులకు హాజరైన కిమ్ సోదరి చివరి నిమిషంలో ఈ చర్చలను రద్దు చేయడంతో పరిస్థితి మొదటికి వచ్చింది. ఇందుకు ప్రధాన కారణం దక్షిణ కొరియాతో కలిసి అమెరికా సైనిక విన్యాసాలు చేసేందుకు సిద్ధమవుతుండటం, వీటిని ఉ.కొరియా తీవ్రంగా ప్రతిఘటించడం.

మరోవైపు తమతో ఎవరు ఎలాంటి చర్చలకు ముందు వచ్చినా తమకు అభ్యంతరం లేదని, అయితే ఆంక్షలు విధించాలని చూస్తే చర్చలు కూడా అసాధ్యమని కిమ్ తేల్చి చెప్పడంతో తాజా చర్చలు ప్రారంభం కావటం గమనార్హం. ఉత్తర కొరియా తన క్షిపణి, అణు కార్యక్రమాలను నిలిపివేస్తానని స్పష్ట మైన హామీని ఇచ్చి.. దానికి బదులుగా దక్షిణ కొరియా, అమెరికాల సంయుక్త సైనిక విన్యాసాలను ఆపివేయాలని ఉత్తర కొరియా అడగవచ్చునని, ఆ తర్వాత తన హామీని పాటించకుండా మోసం చేయవచ్చునని వీరి నుంచి వ్యక్తమ వుతున్న ఒక ఆందోళన. ఈ రెండు దేశాల మధ్య లోతుగా ఉన్న రాజకీయ విభేదాల మీద.. ఓ క్రీడా కార్యక్రమం పెద్దగా ప్రభావం చూపే అవకాశం తక్కువే అయినప్పటికీ దశాబ్దాల పాటు జరిగిన అనేక చర్చలు ఈ రెండు దేశాల మధ్య రాజీని కుదర్చలేకపోయిన పనికి ఆరంభం చూపకగలిగాయనటంలో సందేహమే లేదు ఎవ్వరికీ

తాజా పరిణామాలలో అమెరికా నుంచి దక్షిణ కొరియాను విడదీయటానికి కిమ్ ప్రయత్నించే అవకాశం ఎక్కువ. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీద దక్షిణ కొరియాలో ఉన్న తీవ్ర వ్యతిరేకతను అందుకు ఆయుధంగా వాడుకోనే ప్రయత్నాలు కిమ్ చేసే ఆస్కారం ఉండా ఉందన్న కథనాలు కొరియన్ మీడియాలో వినిపిస్తోంది. అయితే తాజాగా తమదేశం నుంచి దక్షిణ కొరియా వచ్చిన వారిని వెనక్కి పంపాలన్న డిమాండ్‌ను కిమ్ తెరపైకి తేవటంతో సమస్యని పరిష్కరించుకునే ఉద్దేశం ఆయనకు లేదన్న వాదన చేస్తున్నవారి సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతూ వస్తుండటం గమనార్హం.

ఒలింపిక్స్ తర్వాత పరిస్థితులు మారతాయన్న ఆశలు సజీవంగా ఉన్నా.. మరీ ఎక్కువ ఆశలు పెంచుకోకుండా ఉండటం ఉత్తమ మంటూ దక్షిణకొరియా మీడియా ప్రకటనలు గుప్పిస్తోంది. మరి రానున్న రోజులలో పరిస్థితి ఏ తీరాలకు సాగుతుందో? కిమ్ పన్నుతున్న వ్యూహాలపై ట్రంప్ ఏదిశగా ఆలోచిస్తాడో? దక్షిణ కొరియా ఎలా స్పందిస్తుందో చూడాలి.

చరిత్రలో ఈరోజు

మార్చి 7

1921: ఎమ్మెస్ రామారావు, తెలుగు చలనచిత్ర చరిత్రలో మొట్ట మొదటి నేపథ్య గాయకుడు, జననం.
1938: డేవిడ్ బాల్టిమోర్, అమెరికా జీవశాస్త్రవేత్త నోబుల్ బహుమతి గ్రహీత జననం.
1955: అనుపమ్ ఖేర్, సినీ నటుడు జననం.
1952: పరమహంస యోగానంద, ప్రముఖ గురువు మరణం.
1973: అప్పడవేదుల లక్ష్మీనారాయణ, భారతదేశానికి చెందిన ప్రముఖ ఖగోళశాస్త్రవేత్త, మరణం.
1979: అయ్యంకి వెంకటరమణయ్య, గ్రంథాలయోద్యమకారుడు మరియు పత్రికా సంపాదకుడు, మరణం.

డేవిట్ బాల్టిమోర్


డేవిడ్ బాల్టిమోర్ మార్చి 7, 1938న జన్మించాడు. అమెరికా దేశానికి చెందిన జీవశాస్త్రవేత్త మరియు నోబెల్ బహుమతి గ్రహీత. బాల్టిమోర్ న్యూయార్క్ పట్టణంలో రిచర్డ్ బాల్టిమోర్ మరియు జెర్ట్రూడ్ లిప్షిజ్ దంపతులకు జన్మించాడు. ఇతడు 1956 పట్టభద్రుడై జీవశాస్త్రములో శ్రద్ధ కనపరిచి జాక్సన్ ప్రయోగశాలలో ప్రవేశించాడు. ఇతడు స్వార్త్ మోర్ కళాశాలలో బి.ఎ. డిగ్రీని 1960లో పొంది రాకెఫెల్లర్ విశ్వవిద్యాలయం నుండి 1964లో పి.హెచ్.డి. సంపాదించాడు. తర్వాత మెశాచుసెట్స్ సాంకేతిక సంస్థ మరియు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ కళాశాలలో ఫెల్లోషిప్ చేశాడు. మెశాచుసెట్స్ లో 1968 సంవత్సరం చేరి 1974 ఫెల్లోషిక్ ఆఫ్ అమెరికన్ అకాడమీ సంపాదించాడు.

ఎంఎస్ రామారావు



సుందరదాసు బిరుదాంకితుడు ఎమ్మెస్ రామారావు మార్చి 7, 1921న జన్మించి, ఏప్రిల్ 20, 1992న మరణించారు. ఆయన స్వస్థలం గుంటూరు. ఆయన పూర్తిపేరు మోపర్తి సీతారామారావు. వీరు తెలుగు చలనచిత్ర చరిత్రలో మొట్టమొదటి నేపథ్య గాయకుడు. 1944 లో ప్రఖ్యాత సినీ దర్శక నిర్మాత వై.వి.రావు తన తాహసీల్దార్ చిత్రంలో ఎమ్మెస్ చేత మొదటి సారిగా ఈ రేయి నన్నొల్ల నేరవా రాజా అనే ఎంకి పాట పాడించాడు. గేయ రూపంలో ఈయన రచించి గానం చేసిన 'సుందర కాండము' (రామాయణంలోని ఒక భాగం) ఎమ్మెస్ రామారావు సుందరకాండ గా సుప్రసిద్ధం. తులసీదాసు రచించిన హనుమాన్ చాలీసాను తెలుగులోకి అనువదించి ఆకాశవాణిలో పాడారు. ఈ రెండూ వీరికి మంచి గుర్తింపును, ఖ్యాతిని తెచ్చిపెట్టాయి. 1975 నుంచి హైదరాబాదులోని చిక్కడపల్లిలో నివసించారు.

పరమహంస యోగానంద



యోగానంద 1893, జనవరి 5న ఉత్తర్రపదేశ్‌లోని గోరఖ్‌పూర్లో ఒక సాంప్రదాయ బెంగాలీ కుటుంబంలో జన్మించాడు. మార్చి 7, 1952లో మరణించారు. ఆయన జన్మనామం ముకుందలాల్ ఘోష్. ఆయన రాసిన ఒక యోగి ఆత్మకథ అనే ఆధ్యాత్మిక రచన అనేక ప్రతులు అమ్ముడై సంచలనం సృష్టించింది. 1915, జూన్‌లో కలకత్తా విశ్వ విద్యాలయానికి అనుబంధ కళాశాల అయిన సీరాంపూర్ కళాశాలనుండి ఇప్పటి బి.ఏ డిగ్రీకి సమానమైన డిగ్రీని పొందాడు. అప్పట్లో దాన్ని ఏ.బి డిగ్రీగా వ్యవహరించేవారు. అక్కడ చదివే రోజుల్లో యోగానంద సీరాంపూర్‌లోని యుక్తేశ్వర ఆశ్రమంలో సమయాన్ని గడిపేవాడు. 1916లో సన్యాస ఆశ్రమధర్మాన్ని స్వీకరించి స్వామి యోగానంద గిరి అయ్యాడు. 1917లో యోగానంద పశ్చిమ బెంగాల్లోని దిహికాలో ఒక బాలుర పాఠశాల స్థాపించాడు. ఈ పాఠశాలలోఆధునిక విద్యాబోధన పద్ధతులతో పాటు యోగాభ్యాసం, ఆధ్యాత్మిక చింతనను కూడా విద్యార్థులకు బోధించేవారు. ఆ మరుసటి సంవత్సరం పాఠశాలను రాంచీకి తరలించారు. ఈ పాఠశాలే ఆ తర్వాత కాలంలో భారత యోగద సత్సంగ సమాజంగా రూపుదిద్దుకొన్నది.

వాట్‌యాన్ ఐడియా కేసీఆర్ జీ!



-డా.డి.వి.జి.శంకరరావు,
మాజీ పార్లమెంటు సభ్యుడు,
పార్వతీపురం. విజయనగరం జిల్లా

తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఒక తెలివైన రాజకీయ వ్యూహం రచించారు. కాంగ్రెస్, బీజేపీ రహిత మూడో సమాఖ్య జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీలతో ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు ఇటీవల హడావిడిగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరీ తెలిపారు. ప్రధాని మోదీని,కాంగ్రెస్ పార్టీని ఒకే వ్యాఖ్యలో తెగనాడడం ద్వారా తన క్రొత్త వ్యూహానికి నాంది పలికారనటం ఓ విధంగా సబబే. అయితే వాస్తవానికి గతంలో తెలంగాణ ఏర్పాటు విషయంలో మూడు కోట్ల మంది కల సాకారం చేసినందుకు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీని దేవతగా పొగిడిన విషయాన్ని మనం గమనించాలి.

అలాగే రాష్ట్రపతి ఎన్నికల సందర్భంలో ఎవరూ కనీసం తనని సంప్రదించక పోయినా, కనీసం కోరక పోయినా బిజెపి అభ్యర్థికి మద్దతు ఇవ్వడమే కాకుండా ప్రధాని మోడీని వీలయినంత వరకు పొగుడుతు, జాతీయ పార్టీలతో ఇంతవరకూ తను సఖ్యతగా ఉండేందుకు యత్నించారు. తప్పితే విరుచుకుపడిన సంద్రభమే లేదింత వరకూ.

అయితే పరిస్థితులు మారు తు న్నాయి. మోదీ 'ఒకేసారి ఎన్నికల ఆలోచన' కి మొగ్గుచూపుతున్నారు. అది వాస్త వ రూపం దాల్చితే నష్టపోయేది ప్రాంతీయ పార్టీలే. జాతీయ స్థాయి భావో ద్వే గాలు, సమస్యలు ముందుకు వచ్చి, స్థానిక సమస్యల్ని మింగేస్తాయి. పైగా మోడీ ఇమేజ్ పెద్దగా కనబడి భాజపాకు లాభం తెస్తుంది. తెలంగాణ లో స్థానిక భావోద్వేగాలేమీ లేవు.పైగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు అంశం అదనం. వెరసి తెరాసకు నష్టం. వీటిని అధిగమించాలంటే కేసీఆర్ గీత పెంచి మోడీ గీతకు సమం చెయ్యాలి. జాతీయ స్థాయిలో ఎలా ఉన్నా,రాష్ట్రంలో మిగతా ప్రతికూ లతలను పక్కకు నెట్టొచ్చు. సో. వాటెన్ ఐడియా కేసీఆర్ జీ ! అనిపించక మానదు. కేసీఆర్ ప్రకటించిన తృతీయ ఫ్రంట్‌కు రోజు రోజుకు దేశంలోని అనేక పక్షాల నేతలు మద్దతు చెపుతున్నట్లు కథనాలు వస్తున్నాయి. మరి రానున్న కాలంలో ఈ తతంగం ఏ రూపంలోకి మారుతుందో చూడాలి.

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya,
Surya Soudha, Plot.No.185,
MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: e d

రసపట్టులో రాజ్యసభ సీట్లు

- ఆల్మట్టి ఎత్తు పెంచేస్తామంటూ యడ్యూరప్ప ప్రకటనలు
- రాయలసీమ అన్యాయమవుతుందన్న నేతలెక్కడ?
- కమలనాథులపై సామాజిక మీడియా ఆగ్రహం
- పట్టిసీమ ఉందని కృష్ణా నదిని వద్దందామా?
- కర్నాటకకు నదిని దానం ఇచ్చేద్దామా అంటూ సెటైర్లు

సత్యగోపాల్- హైదరాబాద్



ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలోని సమస్యల గురించి.. విభజన చట్టం రావలసిన ప్రయోజనాల గురించి.. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తీరుగురించి, విపక్షం గైరు హాజరు. పార్లమెంటు బయిటాలోపల అధికార తెలుగుదేశం, విపక్ష వైఎస్సార్‌సీపి చేస్తున్న పోరాటాల గురించి మాట్లాడుకుంటూ ఉన్న రాజకీ య పార్టీలు హఠాత్తుగా రాజ్యసభ ఎన్నికలపై దృష్టి పెట్టాయి. ఉన్న మూడు సీట్లలో బరిలో ఎవరుంటారు.. సీట్ల విజయా వకాశాలు ఎవరికెలా అను కూలంగా ఉంటాయి అనే చర్చలు సర్వత్రా జరుగుతోంది. అందునా తెలుగుదేశం పార్టీ తరవున రాజ్యసభ సభ్యత్వాల ఎంపిక హాట్ టాపిక్‌గా మారింది. ఉన్న రెండు సీట్లనూ ఎవరికి కేటాయించాలనే అంశంపై చంద్రబాబు నాయుడు చేసిన కసరత్తు గురించి ఆసక్తిదా యకమైన వార్తలు వస్తున్నాయి. పార్టీ నుంచి రాజ్యసభకు వెళ్లాలనుకునే ఆశా వాహులు ఈ దఫా కూడా ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే చాలా మంది సీనియర్లకు ఇతర పార్టీ నుంచి వచ్చి పార్టీలో చేరిన పలువురు నేతలకు గత ఎన్నికల సమయంలోనే ఎమ్మెల్యేలుగా, ఆపై ఎమ్మెల్సీలుగా ఛాన్సులు ఇచ్చేశారు. నామినేటెడ్ పోస్టులతో మరికొందరు సర్దుకు పోతున్నారు. ఈ నేపథ్యంలో రెండు రాజ్యసభ సీట్లపై చంద్రబాబు నాయుడు యువతకు పెద్ద పీట వేసేందుకు తదేక దృష్టితో కసరత్తులు ప్రారంభించినట్లు కనిపిస్తోంది.

ఈ రెండు సీట్లను కూడా అధికార పార్టీలో ఉంటూ ఆశించే వారి సంఖ్య ఉండవచ్చు. అయితే కచ్చితంగా వాళ్లకు ఇవ్వాలనే పరిస్థితి అయితే లేదు. ఈ నేపథ్యంలో బాబు ఒక సీటును లోక్ సత్తా మేధావి జయప్రకాష్ నారాయణకు ఇవ్వనున్నారనే మాట వినిపించించింది. అలాగే జనసేన అధినేత పవన్ కల్యాణ్ కోరిక మీదట ఆతని సోదరుడు చిరంజీవిని కొనసాగించాలంటూ చేసిన వినతినీ చంద్రబాబు పరిశీలించారన్నది మరో కథనం. ప్రస్తుతం కాంగ్రెస్ తరపున సభ్యుడిగా ఉన్న చిరంజీవి కేంద్ర మంత్రిగా ఉన్న సమైక్య రాష్ట్రంలో ఉన్నప్పుడు కానీ, విభజన సమయంలో కానీ, ఆపై పార్లమెంటు సభ్యుడిగా విభజనానంతరం కూడా చిరంజీవి రాష్ట్రానికి ఎలాంటి సహకారం అందించలేదన్న పార్టీ వర్గాల భావనని పరిగనలోనికి తీసుకోవటం పాటు చిరంజీవిని రాజ్యసభకు పంపితే పార్టీకి ఎంతవరకు ప్రయోజనం? అనే అంశంపై ఆరాలు తీసి ఫలితం సున్నాగా రావటంతో పవన్ కల్యాణ్ కోరికను సున్నితంగా తిరస్కరించినట్లు వినిపిస్తోంది. ఈ క్రమంలో ఒకప్పుడు ఎన్టీఆర్‌కు సన్నిహితంగా ఉండి, ఐఎస్ అధికారిగా నిస్వార్థంతో జనం సేవ చేసేందుకని తన పదవికి రాజీనామా చేసి రాజకీయాలలోకి వచ్చిన లోక్‌సత్తా పార్టీ అధినేత జయప్రకాశ్ నారాయణని తెలుగుదేశం పార్టీలోకి రప్పించి రాజ్యసభకు పంపితే రాష్ట్ర పరిస్థితులను సాహోదరనాలతో సహా వివరించగలిగి కొంతైనా మేలు జరుగుతుందని భావించినట్లు సమాచారం. తెలుగుదేశం రెండు సీట్లలో గెలవటం నల్లేరు మీద నడకే. అయితే మూడో స్థానంలోనూ తెలుగుదేశమే పాగా వేయాలని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. నిజానికి వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి 23 మంది సభ్యులు తెలుగుదేశం పార్టీలో చేరిపోయిన నేపథ్యంలో మూడో స్థానం ఖరారుగా దక్కించుకోగల ఎమ్మెల్యే ల సంఖ్యాబలం ఉందని అనుకున్న ఆ పార్టీకి అనేక అనుమానాలు రేగుతున్నా యి. దీనికి తోడు పార్టీలో ఉన్న సీనియర్లని, కాపు రిజర్వేషన్లపై పోరాటం జరు గుతున్న నేపథ్యంలో ఆ కులం నేతలను కూడా కాదని ఇటీవల పార్టీలో తిరిగి చేరిన వ్యాపారవేత్తకు, అందునా తిరిగి రెడ్డి కులానికే సీటుకట్టబెట్టడంపై కూడా వైఎస్సార్‌పార్టీ నేతలలో కొంత అసంతృప్తి చోటు చేసుకోవటాన్ని కూడా తనకు అనుకూలంగా మార్చుకునేలా తెలుగుదేశం మళ్లీ వ్యూహ చాతుర్యానికి పదును పెడుతున్నట్లుగా సమాచారం. ఇప్పటికే వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి ఒకరిద్దరు ఎమ్మెల్యేలు తెలుగుదేశంలోకి ఫిరాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వార్తలొస్తున్న నేపథ్యంలో మూడో రాజ్యసభ స్థానం కూడా దక్కించుకోవచ్చుననేది వ్యూహంగా కనిపిస్తోంది.

మరోవైపు తెలుగుదేశం పార్టీలో పలువురు శాసనసభ్యులు జంప్ అయిపోయిన నేపథ్యంలో జరుగుతున్న రాజ్యసభ ఎన్నికలను వైసీపి అధినేత జగన్ ప్రతిష్టాకరంగా తీసుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే శాసనసభ్యుల ఎప్పటికప్పుడు ఎవరెరితో మాట్లాడుతున్నవారెవరో తెలుసుకునే యత్నం చేసారని, ఈ క్రమంలో ఉత్తరాంధ్రాకు చెందిన ఓ మంత్రి తమ పార్టీ శాసనసభ్యులను ప్రలోభాలకు గురిచేసిన విషయానికి సంబంధించిన రికార్డింగులు లభ్యమయ్యాయని ఆ పార్టీ వర్గాల కథనం.

తాజాగా లభయమైన సమాచారంతో ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించాలని, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పై మరో ఓటుకు నోటు కేసు నమోదు చేయించేందుకు అవకాశాలున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెపుతున్నాయి. చెప్తున్నారు. అయితే సొంత పార్టీవారిని నిలువరించుకునేందుకు తాజాగా ఈ రకం ప్రచారం జరుగుతున్న వాదనలూ ఆ పార్టీలోనే వినిపిస్తున్నాయి. మరో వైపు ఎన్నికల నాటికి తమ నుంచి దూరమైన వారూ పార్టీలోకి తిరిగి వస్తారని, రాజ్యసభ సీటులో పార్టీ అభ్యర్థినే ఖచ్చితంగా గెలిపించుకుని చూపిస్తామని అంటున్నా రు. మరి ఏం జరగనుందో చూడాలి.



సామాన్యుడికి త్వరలో 'మహారాజ' యోగం

న్యూఢిల్లీ: ప్యాలెస్ ఆన్ వీల్స్, గోల్డెన్ చారియట్, మహారాజా ఎక్స్‌ప్రెస్ లాంటి లగ్జరీ రైళ్లు ఇప్పటివరకు ఎగువ మధ్యతరగతి వాళ్లకు, ధనికులకు మాత్రమే పరిమితమైపోయాయి. కానీ, భారత రైల్వేలు త్వరలోనే వాటిని సామాన్యుడికి సైతం అందుబాటులో ఉండేలా వాటిలో ప్రయాణ ఛార్జీలను సగానికి సగం తగ్గించేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఈ ఛార్జీలు ఇప్పటివరకు వేలల్లో ఉన్నాయి.

'ది పయనీర్' నివేదిక ప్రకారం, తగ్గించిన ఈ ఛార్జీల వల్ల వచ్చే నష్టాలను రాష్ట్ర పర్యాటక శాఖలు, ఐఆర్‌సీటీసీ లాంటి భాగస్వాములు భరించాల్సి ఉంటుంది. ఈ లగ్జరీ రైళ్లపై విదేశీ ప్రయాణికుల ఆసక్తి గణనీయమైన రీతిలో తగ్గిపోవడం కూడా ఛార్జీల తగ్గింపు నిర్ణయానికి ఓ కారణం. ప్యాలెస్ ఆన్ వీల్స్, రాయల్ రాజస్థాన్ లగ్జరీ రైళ్ల రెవెన్యూ వరుసగా 24 శాతం, 63 శాతానికి పైగా పడిపోయింది. ఈ రెండు రైళ్లను భారత రైల్వే శాఖే నడిపిస్తోంది. ఈ నెల 1న జరిగిన రైల్వే బోర్డు సమీక్షా సమావేశంలో ఛార్జీల తగ్గింపు నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించి ఓ నోటిఫికేషన్ కూడా విడుదల చేశారు.

బిజినెస్

6-3-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	34,258.74
గరిష్ఠం	34,265.22
కనిష్ఠం	33,032.46
ముగింపు	**33,317.20**
మార్పు (పా)	-429.58
మార్పు (శా)	-1.27

&

నిఫ్టీ	
ఆరంభం	10,420.50
గరిష్ఠం	10,438.85
కనిష్ఠం	10,249.85
ముగింపు	**10,249.25**
మార్పు (పా)	-109.60
మార్పు (శా)	-1.06

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,700.26	-115.82	-1.07
S&P BSE SENSEX Next 50	32,985.24	-282.65	-0.85
S&P BSE 100	10,602.72	-111.05	-1.04
S&P BSE Bharat 22 Index	3,506.91	-37.72	-1.06

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
VAKRANGEE	170.65	+8.10	+4.98
BOMDYEING	267.80	+11.15	+4.34
BAJAJELEC	567.20	+22.35	+4.10
CARBORUNIV	350.65	+12.80	+3.79
COROMANDEL	569.20	+14.65	+2.64

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
BEML	1259.40	-102.50	-7.53
ADANIENT	185.85	-15.05	-7.49
BALRAMCHIN	100.20	-7.25	-6.75
BANKINDIA	103.45	-7.15	-6.46
RADICO	320.40	-20.25	-5.94

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
INFRATEL	342.60	281.73	8166034
VENKYS	4108.45	114.68	269160
CHOLAFIN	1452.05	114.37	780788
INDIGO	1330.05	113.77	855399
FORTIS	160.80	107.79	6684030

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	**63.9222**	యూరో	**79.6790**
యన్	**60.0500**	పౌండ్	**89.5486**

పీఎన్బీ కేసులో బ్యాంకింగ్ దిగ్గజాలకు షాక్

ఐసీఐసీఐ ఛైర్మన్ చంద కొచ్చర్, యాక్సిస్ ఎండీ శిఖా శర్మకు సమన్లు

- బ్యాంకింగ్ రంగ పరువు తీసిన పీఎన్బీ
- ఎల్ఓయూలు తీసుకుని అప్పనంగా రుణాలిచ్చిన ఐసీఐసీఐ, యాక్సిస్
- విచారణకు రావాలని సీబీఐ నోటీసులు
- మరిన్ని ప్రైవేటు బ్యాంకు ఉన్నతాధికారులకు కూడా
- భారీ రుణగ్రహీతల నుంచి పాస్ పోర్టు వివరాల సేకరణ
- రుణాలు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోకుండా చేయవచ్చని భావన
- ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లును తీసుకువచ్చేందుకు కసరత్తులు

న్యూఢిల్లీ: భారత దేశ బ్యాంకింగ్ రంగ పరువును తీసిన పంజాబ్ నేషనల్ బ్యాంక్, నీరవ్ మోదీ వ్యవహారంలో ఈ ఉదయం భారీ ట్విస్ట్ తెరపైకి వచ్చింది. ఈ కుంభకోణంపై లోతైన విచారణ జరుపుతున్న సీబీఐ, ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఐసీఐసీఐ బ్యాంక్ ఛైర్మన్ చంద కొచ్చర్ కు సమన్లు జారీ చేశారు. ఆమెను విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. యాక్సిస్ బ్యాంక్ ఎండీ శిఖా శర్మను కూడా విచారణకు పిలిచారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి ఎల్ఓయూ (లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్స్) తీసుకుని నీరవ్ కు ఐసీఐసీఐ, యాక్సిస్ తదితర 15కు పైగా బ్యాంకులు, ముందూ వెనుకా చూడకుండా అప్పనంగా రుణాలిచ్చిన సంగతి తెలిసిందే. కాగా, ఈ స్కామ్ లో ఇప్పటివరకూ 16 మందిని సీబీఐ అరెస్ట్ చేసింది. ఇప్పుడీ స్కామ్ లో టాప్ బ్యాంకర్స్ ను సైతం ప్రశ్నించాలని అధికారులు నిర్ణయించడం కలకలం రేవుతోంది. వీరిద్దరితో పాటు పలు ప్రైవేటు బ్యాంకుల ఛైర్మన్లు, ఎండీలూ కూడా నోటీసులు అందుకోనున్నారని సమాచారం.





కాగా, ఇటీవల కాలంలో బడా బడా పారిశ్రామికవేత్తలు తమ మోసపూరిత తెలివితేటలతో బ్యాంకులను ముంచుతున్న నేపథ్యంలో ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం సరికొత్త నిబంధనలను తీసుకురాబోతోంది. బ్యాంకుల నుంచి రూ.50 కోట్లకు పైగా రుణాలు పొందే వారి పాస్ పోర్టు వివరాలు తీసుకోవాలని అన్ని ప్రభుత్వరంగ బ్యాంకులను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశించనుంది. రుణగ్రహీతలు భారీ మొత్తాల్లో రుణాలను ఎగ్గొట్టి విదేశాలకు పారిపోకుండా ఉండేందుకు ఇలాంటి చర్యలు దోహదపడగలవని ఆ శాఖ సీనియర్ అధికారి ఒకరు అభిప్రాయపడ్డారు. ఇందుకు సంబంధించిన బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే తీసుకువచ్చేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తోంది. బ్యాంకులు, నిఘా సంస్థలు, ఇతర ప్రభుత్వ విభాగాల మధ్య మరింత సమన్వయం కోసం మేం ప్రయత్నిస్తున్నాం. లావాదేవీల పరంగా ఏదైనా ఖాతాపై అనుమానమొస్తే బ్యాంకులు ముందుగానే సంబంధిత ఏజెన్సీలకు తెలపవచ్చు అని ఆయన తెలిపారు. వివిధ విభాగాలు సమాచారాన్ని ముందుగానే పంచుకోవడం వల్ల మోసగాళ్లు దేశం విడిచి పారిపోకుండా చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో కింగ్ ఫిషర్ యజమాని విజయ్ మాల్యా, కొద్ది రోజుల కిందట ఢిల్లీ వజ్రాభరణాల వ్యాపారి నీరవ్ మోదీలు బ్యాంకులకు కుచ్చుటోపీ పెట్టి విదేశాలకు చెక్కేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ మేరకు కొత్త నిబంధనలు తీసుకొస్తుండటం గమనార్హం.

ద్రవ్యోల్బణం పెరుగుదలతో సేవారంగం కుదేలు

- విడుదలైన పీఎంఐ గణాంకాలు
- ఫిబ్రవరిలో 47.8కి జారిన పీఎంఐ
- జీఎస్టీ కారణంగానే
- మందగించిన నూతన వ్యాపారాలు
- పెరిగిన ఇన్‌పుట్ ధరలు



ముంబై: గడచిన నవంబరులో ధరల పెరుగుదల కారణంగా నూతన వ్యాపారాలకు ఆర్డర్లు తగ్గిన నేపథ్యంలో ఫిబ్రవరిలో తొలిసారిగా సేవారంగం కుదేలైంది. నిక్కెయ్ ఇండియా సర్వీస్ బిజినెస్ యాక్టివిటీ ఇండెక్స్ తెలిపిన వివరాల ప్రకారం దేశంలో సేవారంగా జనవరిలో 51.7శాతంగా నమోదుకాగా, అతి ఫిబ్రవరిలో 47.8కి దిగజారింది. 2016 నవంబరులో పెద్దనోట్లు రద్దుచేసినప్పటి నుంచి సేవారంగం కుదుపులకు గురవుతూ వస్తోంది. దీనికితోడు గత జూలై 1 నుంచి ప్రవేశపెట్టిన జీఎస్టీ కూడా ఇందుకు కారణంగా నిలిచింది. దీనిపై ఐహెచ్ఎస్ మార్కిట్ ఎకనమిస్టు అస్నా దూధియా మాట్లాడుతూ గత నవంబరు తరువాత తొలిసారిగా సేవారంగం, నూతన వ్యాపారాలు మందగించాయి. గత ఆగస్టు వరకూ స్థిరంగా కొనసాగిన ఈ రంగం ప్రస్తుతం డీలా పడిందని తెలిపారు. నూతన వ్యాపారాల విషయానికొస్తే ఈ సూచీ తెలిపినదాని ప్రకారం గతనెలలో ఆరునెలల కనిష్టానికి 48.0గా నమోదైంది. ఇది ధరల పెరుగుదలకు దారితీసింది. ఈ సర్వే తెలిపిన దాని ప్రకారం సేవారంగంలో ఇన్‌పుట్ ధరలు పెరిగిన నేపథ్యంలో వినియోగదారులపై భారం పడింది. ఈ సూచి 50పైన ఉంటే సేవల రంగం వృద్ధి బాటలో ఉన్నట్టు, అంతకంటే తగ్గితే నీరసిస్తున్నట్టు పరిగణిస్తారు. మరోవైపు ఆర్‌బిఐపై వడ్డీ రేట్లు తగ్గించాలనే ఒత్తిడి మరింత పెరిగింది. పెద్ద నోట్ల రద్దుతో హోటళ్లు, రెస్టారెంట్లతో పాటు అద్దె వ్యాపారాలు కూడా నీరసించాయి. నోట్ల రద్దు ప్రభావం ఒక్క సేవల రంగ వ్యాపారాలపైనేగాక ఉత్పత్తి రంగానికి చెందిన వ్యాపారాలపైనా ప్రభావం చూపిస్తోంది.

డిజిటల్ అడాప్షన్‌పై గో డాడీ అవగాహన

హైదరాబాద్: చిన్న, స్వతంత్ర వ్యాపార సంస్థలకు టెక్నాలజీ సాయాన్ని అందించే గో డాడీ తాజాగా ఎస్ఎంబీలకు ఆన్‌లైన విధానంతో ఒనగూడే ప్రయోజనాలకు వివరించేందుకు జాతీయ స్థాయిలో అవగాహనా కార్యక్రమాన్ని ప్రారంబించింది. ఈ నూతన ప్రచారంలో త్వరగా టెక్నాలజీ సాయాన్ని తీసుకోవడం వలన సానుకూల వాతావరణం ఎలా ఏర్పడుతుంతో వివరించనున్నారు. ఈ ప్రచార, అవగాహనా కార్యక్రమంలో భాగంగా గో డాడీ ఎస్ఎంబీలకు ప్రత్యేక రాయితీలను ప్రకటించింది. ఇందుకోసం గోడాడీ ఇటీవలే టెలివిజన్ కమర్షియల్‌ను ప్రారంభించింది. చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థలకు గోడాడీ డిజిటల్ విధాన అనుసంధానంలో సహకరిస్తుందని గోడాడీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, వైస్ ప్రెసిడెంట్ నిఖిల్ అరోరా తెలిపారు.

నూతన వస్త్రశ్రేణిని ఆవిష్కరించిన స్కైకర్



హైదరాబాద్: రాబోయే వేసవికాలానికి అనుగుణంగా భారతదేశపు అగ్రగామి బ్రాండ్ డెనిమ్ నూతన వస్త్రశ్రేణిని ఆవిష్కిరించింది. డెనిమ్‌భాగమైన స్పైకర్ వేసవిలో చల్లదనాన్ని అందించేందుకు సిద్ధమైంది. సహజసిద్ధమైన రంగులతో రూపొందించిన ఈ వస్త్రశ్రేణిని విహారయాత్రలకు అనువుగా కూడా రూపొందించినట్లు సంస్థ తెలిపింది. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందించిన ఈ దుస్తులను అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దినట్టు పేర్కొంది. పాస్టెల్స్, చెక్స్ మొదలైన డిజైన్లతో వీటిని రూపొందించారు. వైట్ బేస్‌తో కూడిన బ్రైట్, డీప్ రంగులను వినియోగించినట్లు స్పైకర్ పేర్కొంది.

నూతన ఆవిష్కరణల దిశగా వేక్‌ఫిట్ మ్యాట్రసెస్

ముంబై: దేశంలో అగ్రగామి మ్యాట్రస్‌గా పేరొందిన వేక్‌ఫిట్ తాజాగా నూతన మ్యాట్రస్ ఉత్పత్తులను ఆవిష్కరించింది. ఈ సందర్భంగా వేక్‌ఫిట్ సీఈవో సహ వ్యవస్థాపకుడు అంకిత్ గర్గ్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని సంస్థ నూతన ఉత్పత్తులను ఆవిష్కరిస్తున్నదని తెలిపారు. అలాగే వినియోగదారులకు సౌకర్యవంతమైన మ్యాట్రస్ శ్రేణిని మార్కెట్‌లో ప్రవేశపెట్టింది. ఫోమ్ మ్యాట్రస్ ఉత్పత్తిలో వేక్‌ఫిట్ పేరుగాంచింది. బెంగళూరు కేంద్రంగా వేక్‌ఫిట్ 2016లో ఆవిర్భవించింది. ఆధునిక వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా నూతన మాట్రస్ రూపకల్పనపై దృష్టి సారించింది.

కోల్గేట్ కట్ అండ్ ప్లేతో బాలలకు వినోదం

ముంబై: నోటి ఆరోగ్య సంరక్షణ మార్కెట్‌లో అగ్రగామి బ్రాండ్ కోల్గేట్ పామోలివ్(ఇండియా) లిమిటెడ్ తాజాగా తన కట్ అండ్ ప్లే అండ్ లెర్న్ ఆఫర్ నాల్గవ ఎడిషన్ ప్రారంభించింది. టూత్ పేస్టు కార్టన్ల లోపల ముద్రించిన వేర్వేరు పాత్రలను ఉపయోగించుకుని బాలలు వినోదం పంచుకునేందుకు అవకాశం కలుగుతుంది. దీనిద్వారా వారిలో సృజనాత్మక శక్తి పెరుగుతుందని సంస్థ తెలిపింది. ఈ ఆఫర్ గురించి కోల్గేట్ పామోలివ్(ఇండియా) లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇసామ్ బచలాని మాట్లాడుతూ కోల్గేట్ స్ట్రాంగ్ టీత్‌లో కట్, ప్లే, లెర్న్ ఆఫర్ మా ఆవిష్కారాత్మక ప్యాకేజింగ్‌కు ఒక ఉదాహరణ. బాలలకు మా టూత్‌పేస్టు కార్టన్ ద్వారా నేర్చుకునే విధానాన్ని మరింత వినోదాత్మకంగా మారుస్తున్నామన్నారు.

అభయతో చేతులు కలిపిన జీ తెలుగు



హైదరాబాద్: ఆరంభం ఒక్క అడుగుతో అనే నినాదంతో దూసుకెళుతున్న జీ తెలుగు కుటుంబం హైదరాబాద్‌లోని స్వచ్ఛంద సేవాసంస్థ అభయతో చేతులు కలిపింది. ఈ భాగస్వామ్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్‌నెస్‌ప్రోగ్రాం నిర్వహించనున్నారు. మార్చి 8 న నిర్వహించే ఈ వాక్‌కు నటి నవీన యాట సారధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా నవీన మాట్లాడుతూ జీ తెలుగు నిర్వహిస్తున్న ఈ అవగాహనా కార్యక్రమానికి సారధ్యం వహిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ వాక్‌లో మహిళలంతా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు.

బ్యాంకుల దెబ్బకు కుప్పకూలిన మార్కెట్లు

- 430 పాయింట్లు పతనమైన సెన్సెక్స్
- భారీ నష్టాల్లో ముగిసిన మార్కెట్లు
- 430 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్




ముంబై: ఆసియాలోని మార్కెట్లన్నీ వుంజుకున్నప్పటికీ... భారతీయ స్టాక్ మార్కెట్లు మాత్రం ఈరోజు భారీ నష్టాలను చవి చూశాయి. మార్కెట్లపై బ్యాంకింగ్ సూచీలు తీవ్ర ప్రభావాన్ని చూపాయి. దీంతో, ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 430 పాయింట్లు కోల్పోయి 33,317కి పతనమైంది. నిఫ్టీ 110 పాయింట్లు నష్టపోయి 10,249కి పడిపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్‌లో వక్రాంగీ (4.98%), బాంబే డయింగ్ (4.34%), బజాజ్ ఎలక్ట్రికల్స్ (4.10%), కార్బోరండమ్ యూనివర్సల్ లిమిటెడ్ (3.79%), భారత్ పెట్రోలియం (2.22%) తదితర కంపెనీలుండగా, బీఈఎంఎల్ (-7.53%), అదానీ ఎంటర్ ప్రైజెస్ (-7.49%), బలరాంపూర్ చీనీ మిల్స్ (-6.75%), బ్యాంక్ ఆఫ్ ఇండియా (-6.46%), రాడికో ఖైతాన్ (-5.94%), సిండికేట్ బ్యాంక్ (-5.05%), ఇండియన్ బ్యాంక్ (-5.02%), కెనరా బ్యాంక్ (-4.40%) తదితర కంపెనీలు నష్టపోయాయి.

రూ. 799కే ఎయిర్ ఏషియా టికెట్

న్యూఢిల్లీ: ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఏషియా బంపర్ ఆఫర్ ను ప్రకటించింది. దేశీయ ప్రయాణాన్ని కేవలం 799 రూపాయలకే అందించనున్నట్టు వెల్లడించింది. ఈ ఆఫర్ లో ఈ నెల 11 లోపు టికెట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుందని, ప్రయాణం మాత్రం 3 సెప్టెంబర్ నుంచి వచ్చే ఏడాది మే 28 లోపు ప్రయాణించాల్సి ఉంటుందని తెలిపింది. అన్ని పన్నులు కలుపుకొని ఒకవైవు ప్రారంభ విమాన టిక్కెట్టు ధరను 799 రూపాయలుగా నిర్ణయించినట్టు తెలిపింది. ఈ ఆఫర్ హైదరాబాద్, బెంగళూరు, న్యూఢిల్లీ, కోల్‌కతా, గోవా, జైపూర్, పుణె, ఇంఫాల్, వైజాగ్, శ్రీనగర్, రాంచి, భువనేశ్వర్, చెన్నైల మధ్య తిరిగే ఎయిర్ ఏషియా విమానాలకు వర్తించనుందని తెలిపింది. ఈ ఆఫర్ తో పాటు 999 రూపాయలకే అంతర్జాతీయ ప్రయాణ టికెట్ ను కూడా అందించనున్నట్టు తెలిపింది. వివరాలకు ఎయిర్ ఏషియా వెబ్ సైట్ చూడాలని తెలిపింది.

'బెస్ట్‌డీల్'నుప్రారంభించిన హోండా



హైదరాబాద్: హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ఎంఎస్ఐ) నేడు తెలంగాణాలో 8వ బెస్ట్‌డీల్-హోండా సర్టిఫైడ్‌ప్రీ-ఓన్డ్‌ఔట్‌లెట్‌ను హార్మోనీహోండా వద్ద ప్రారంభించింది. అందుబాటు ధరలో హోండా ద్విచక్రవాహనాలను సొంతం చేసుకునే అవకాశం వినియోగదారులకు కలుగడంతో పాటుగా పాత ద్విచక్రవానాన్ని నూతన లేదా సర్టిఫైడ్ ప్రీ ఓన్డ్ హోండా ద్విచక్రవాహనంతోమార్పిడి చేసుకునే సౌలభ్యం బెస్ట్ డీల్ ద్వారా కలుగుతుంది. అంతేకాకుండా 2 ఉచిత సర్వీస్‌లు, 6 నెలల వారెంటీ, అమ్మకంతరువాత సహకారం వంటి ప్రయోజనాలు కూడా వినియోగదారులకు అందుతాయి. భారతదేశంలో ప్రీ ఓన్డ్ వాహనాల విభాగంలో సైతం కార్యకలాపాలు నిర్వహిస్తోన్న ఒకే ఒక్క ద్విచక్రవాహన తయారీదారుగా హోండా పేరొందింది.

వగ్షా క్వెస్ట్-2018లో 'పీఐహెచ్ఎం' ప్రతిభ



హైదరాబాద్: ప్రముఖ వెల్కం గ్రూప్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్(వాగ్షా) ఇటీవల నిర్వహించిన వగ్షా క్వెస్ట్-2018లో పయనీర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజిమెంట్(పీఐహెచ్ఎం)కు చెందిన 10మంది విద్యార్థులు పాల్గొన్నారు. కాగా వగ్షా మణిపాల్ యూనివర్శిటీకి అనుబంధంగా నడుస్తున్న విద్యా సంస్థ. పీఐహెచ్ఎంకు చెందిన ఎన్ ప్రశాంత్‌తోపాటు 9 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా ప్రశాంత్ ఫుడ్ ఓ గ్రఫీ పోటీలో రెండవ బహుమతిని అందుకున్నాడు. రెస్టారెంట్ సర్వీస్ స్కిల్స్, గ్లోబెట్రోట్టర్ తదితర పోటీలను నిర్వహించారు. కాగా హైదరాబాద్‌లో పీఐఎంహెచ్ ప్రముఖ హోటల్ మేనేజిమెంట్ ఇన్‌స్టిట్యూట్‌గా నిలిచింది.

ప్రతిష్టాత్మక బహుమతిని గెలుచుకున్న టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

హైదరాబాద్: ప్రముఖ టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) యునెస్కో నుంచి ప్రతిష్టాత్మకమైన కింగ్ హామద్ బిన్ ఇసా అల్-ఖలీఫా ప్రైజ్‌ను గెలుచుకుంది. విద్యారంగంలోఇన్‌ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసీటీ) వినియోగానికి ఇది అంతర్జాతీయ గుర్తింపు. 79దేశాలనుంచి143 అప్లికేషన్‌ల నుంచి క్లిక్స్‌ను ఎంచుకున్నారు. భారతదేశం నుంచి ఈ గౌరవాన్ని అందుకున్న ఒకే ఒక్క కార్యక్రమం ఇది. ఈ కార్యక్రమాన్ని ఐదు దేశాలకు చెందిన విద్యావేత్తలు, బ్యూరోక్రాట్స్, నిపుణులతో కూడిన అంతర్జాతీయ జ్యూరీ సిఫార్సులకు అనుగుణంగా యునెస్కోడైరెక్టర్ జనరల్ ఎంచుకున్నారు.

కనెక్టడ్ లెర్నింగ్ ఇనీషియే టివ్ (క్లిక్స్) అనేది వినూత్నమైన ప్రయోగం. ఇది నాణ్యమైన భోదన, అభ్యాసాన్ని ఆధునిక సాంకేతికతలను వినియోగించడం ద్వారా అందిస్తూనే ఉన్నత పాఠశాలల విద్యార్థుల విద్యాప్రమాణాలను మెరుగుపరుస్తుంది.

ఆన్‌లైన్ బేబీ స్టోర్‌ను ప్రారంభించిన అమెజాన్

బెంగళూరు: ప్రముఖ అమెజాన్ ఫ్యాషన్ తాజాగా బేబీ క్లాతింగ్ స్టోర్‌ను ప్రారంభించింది. దీని సాయంతో అప్పుడే పుట్టిన చిన్నారుల నుంచి ఎదుగుతున్న శిశువులకు అనువైన దుస్తులు లభ్యమవుతాయని అమెజాన్ తెలిపింది. ఈ స్టోర్‌లో 2 రెండు సంవత్సరాలకన్నా తక్కువ వయసు కలిగిన బాలలు, బాలికలకు అనువైన లక్ష రకాల స్టయిల్స్‌తో కూడిన దుస్తులను అందుబాటులో ఉంచినట్లు అమెజాన్ తెలిపింది. ఈ సందర్భంగా అమెజాన్ ఫ్యాషన్ హెడ్ అరుణ్ సర్దేష్‌ముఖి మాట్లాడుతూ అమెజాన్ ఫ్యాషన్‌లో చిన్నారుల దుస్తులు విరివిగా విక్రయమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ స్టోర్‌కు అమితమైన ఆదరణ లభిస్తుందని భావిస్తున్నామని తెలిపారు.


మరో భారీ స్కామ్ వెలుగులోకి

రూ. 3,200 కోట్ల టీడీఎస్ ఎగవేత

- నిందితుల్లో రాజకీయ నేతలు, సినీ నిర్మాతలు
- టీడీఎస్ ను ఎగ్గొట్టిన 447 కంపెనీలు
- వారంట్లను జారీ చేసిన ఐటి శాఖ
- రుజైవైతే గరిష్ఠంగా ఏడేళ్ల వరకూ శిక్ష

న్యూఢిల్లీ: దేశంలో మరో భారీ కుంభకోణం బయటపడింది. ఆదాయపు పన్ను విభాగం దీన్ని వెలుగులోకి తెచ్చింది. ఇందులో మొత్తం 447 కంపెనీల ప్రమేయం ఉండగా, ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన సుమారు రూ. 3,200 కోట్లను ఆయా కంపెనీల యాజమాన్యం నొక్కేసింది. ఉద్యోగుల నుంచి టీడీఎస్ (టాక్స్ డిడక్షన్ ఎట్ సోర్స్) రూపంలో వసూలు చేసిన మొత్తాన్ని ఈ కంపెనీలు ఐటీ శాఖకు చెల్లించలేదని చెబుతూ, ఈ కంపెనీలకు ఐటీ చట్టం ప్రకారం వారంట్లను జారీ చేసింది. ఆరోపణలు రుజువైతే ఈ కంపెనీల యజమానులకు గరిష్ఠంగా ఏడేళ్ల వరకూ శిక్ష పడే అవకాశాలు ఉన్నాయి.

కాగా, ఈ కంపెనీలపై మోసం, నమ్మకద్రోహం సెక్షన్లను కూడా జోడించాలని ఐటీ అధికారులు భావిస్తున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న కంపెనీల్లో అత్యధికం రియల్ ఎస్టేట్ రంగానికి చెందినవి కాగా, వాటిల్లో ప్రముఖ రాజకీయ నాయకులకు సంబంధించిన కంపెనీలు కూడా ఉన్నాయని ఐటీ వర్గాలు వెల్లడించాయి. ఓ రాజకీయ నేత సంస్థ దాదావు రూ. 100 కోట్లను ఉద్యోగుల నుంచి టీడీఎస్ రూపంలో కట్ చేసుకుని, ప్రభుత్వానికి కట్టకుండా వ్యాపార అవసరాలకు తరలించినట్టు తేలిందని తెలిపాయి.



ఇక, ఈ 447 కంపెనీల్లో సినీ నిర్మాణ సంస్థలు, మౌలిక రంగంలోని కంపెనీలు, స్టార్టప్ సంస్థలు ఉన్నాయని సమాచారం. ఓ మౌలిక సంస్థ రూ. 14 కోట్లను ఎగ్గొట్టగా, మరో ఐటీ సేవల సంస్థ రూ. 11 కోట్లను చెల్లించలేదని ఐటీ అధికారి ఒకరు తెలిపారు. 'ఏప్రిల్ 2017 నుంచి మార్చి 2018' మధ్య వసూలు చేసిన టీడీఎస్ నుంచి ఈ 3,200 కోట్లు కేంద్రానికి రావాల్సి వుందని, ఈ కంపెనీలపై చట్టపరమైన చర్యలుంటాయని ఆయన వెల్లడించారు.

రణవీర్‌లో కర్రెరా డ్రైవ్ యువర్ స్టోరీ



హైదరాబాద్: ప్రముఖ గ్లోబల్ లైఫ్ స్టయిల్ బ్రాండ్ కర్రెరా తన నూతన ప్రచార కార్యక్రమాన్ని డ్రైవ్ యువర్ స్టోరీ పేరిట ప్రచారకర్త రణవీర్ సింగ్‌తో ప్రారంభించింది. కర్రెరా ఐవేర్‌లో ఎటువంటి కృత్రిమ కటింగ్ లేకుండా కేవలం కెమెరా ఫ్లాష్ మాత్రమే ఉపయోగించారు. ఇటాలియన్ డిజైన్, తక్కువ బరువు ఉన్న పదార్థాలతో ఈ ఐవేర్‌ను రూపొందించారు. ఈ సందర్భంగా డ్రైవర్ యువర్ స్టోరీ గురించి సఫిలో గ్రూపు ఎపిఏసీ, ఐఎంఇఎ మేనేజింగ్ డైరెక్టర్ కైరియాకోస్ మాట్లాడుతూ రణవీర్ సింగ్‌తో భాగస్వామ్యంతో మరింత నూతనత్వం కోసం ఎదురుచూస్తున్నామన్నారు. మా సిగ్నేచ్ స్టయిల్ కలెక్షన్ రణవీర్‌తో ప్రారంభించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

ఆఫ్ఘనిస్థాన్‌తో శాంతి చర్చలకు తాలిబన్ ఉగ్రవాదులు రెడీ!



- ఒకే ఒక్క షరతుతో చర్చలకు ముందుకొచ్చిన తాలిబన్లు
- టీఏపీఐ ప్రాజెక్టులో ఉద్యోగాలు కోరుతున్న ఉగ్రవాదులు

సిద్ధమన్న ఘనీ ప్రభుత్వం.. స్వాగతించిన పాకిస్థాన్న్యూఢిల్లీ: ఆఫ్ఘనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీతో శాంతి చర్చలకు తాలిబన్లు ముందుకొచ్చారు. ఈ విషయాన్ని ఆఫ్ఘనిస్థాన్‌లోని హెరాత్ ప్రావిన్షియల్ కౌన్సిల్ చైర్మన్ కమ్రాన్ అలీజై నిర్ధారించారు. ఉగ్రవాద సంస్థతో శాంతి చర్చలు జరగనున్నట్టు చెప్పారు. అయితే ఇందుకోసం తాలిబన్లు కొన్ని ముందస్తు ఆంక్షలు విధించినట్టు పేర్కొన్నారు. తుర్కెమెనిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్-ఇండియా (టీఏపీఐ) గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టులో ఉద్యోగాలు కల్పించాలనే నిబంధన విధించినట్టు తెలిపారు. శాంతి చర్చలపై తాలిబన్ సంస్థ మాట్లాడుతూ టీఏపీఐ ప్రాజెక్టులో ఉద్యోగాలు కల్పిస్తే శాంతి చర్చలకు తాము సిద్ధమని ప్రకటించింది. అంతేకాదు.. అలా జరిగితే ప్రాజెక్టు రక్షణ బాధ్యతలను తాము చూసుకుంటామని పేర్కొంది. ఉగ్రవాద సంస్థ నిర్ణయాన్ని హెరాత్ గవర్నర్ మొహమ్మద్ అసిఫ్ రహీమీ స్వాగతించారు. శాంతి చర్చల్లో పాల్గొంటే వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ప్రభుత్వ వ్యతిరేక శక్తులందరికీ తలుపులు తెరిచే ఉన్నాయి. ఉద్యోగావకాశాలు అందరికీ కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం అని రహీమీ పేర్కొన్నారు. తాలిబన్లతో చర్చలు జరపాలన్న ఘనీ నిర్ణయాన్ని పాకిస్థాన్ స్వాగతించింది.

అమరావతిలో ఆధునాతన టెక్నాలజీ



- ఐటి హబ్‌గా విశాఖపట్నం
- తయారీ రంగానికి హబ్‌గా రాయలసీమ
- 21 రోజుల్లోనే కంపెనీలకు అనుమతులు
- డెలాయిట్ సీఈవోతో మంత్రి లోకేశ్ భేటీ

(న్యూఢిల్లీసూర్య ప్రత్యేక ప్రతినిధి) : అత్యాధునిక టెక్నాలజీకి మారుపేరుగా రానున్న రోజుల్లో అమరావతి నిలవనుందని రాష్ట్ర ఐటి, పంచాయతీరాజ్ శాఖా మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. మంగళవారం ఒకరోజు పర్యటన నిమిత్తం మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీకి వెళ్ళారు. అక్కడ డెలాయిట్ గ్లోబల్ సీఈఓ పునీత్ రెంజెన్, డెలాయిట్ బందంతో లోకేష్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తరువాత అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని, ఇతర దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం తక్కువుగా ఉందని ఈ సందర్భంగా లోకేశ్ తెలిపారు. కేవలం మూడున్నర ఏళ్లలోనే సమస్యలను అధిగమించి అభివద్ధి వైపు అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ 2022 నాటికి దేశంలో అభివద్ధి చెందిన మొదటి మూడు రాష్ట్రాల్లో ఒక్కటి గానూ, 2029 దేశంలో తొలిస్థానంలోనూ, 2050కి ప్రపంచంతోనూ పోటీ పడాలని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నట్లు వెల్లడించారు. లక్ష్యాలు సాధించాలంటే 15 శాతం వద్ధి సాధించాలని, ప్రస్తుతం 12 శాతం వద్ధి సాధిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పేపర్ లెస్ గవర్నమెంట్ అమలు చేస్తున్నామని, ప్రతి నెలా ఫైల్స్ క్లియరెన్స్ పై ముఖ్యమంత్రి సమీక్ష ఉంటుందని స్పష్టం చేశారు. రియల్ టైం గవర్నెన్స్ ద్వారా ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నట్లు వారికి తెలిపారు. ఇంటర్నెట్ ప్రజలకు ప్రాథమిక హక్కుగా మారబోతుందని, దీనికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ స్టార్టప్ రాష్ట్రంలో ప్రయాణం ప్రారంభించిందని లోకేశ్ తెలిపారు. రాష్ట్ర ప్రయాణం మొదలైనప్పుడు ఇంటర్నెట్ సేవలు అంతగా అందుబాటులో లేవని, ఇప్పుడు ప్రతి ఇంటికి ఫైబర్ గ్రిడ్ల ద్వారా రూ.149కే ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నంబర్‌వన్‌గా ఉన్నామని, 21 రోజుల్లోనే కంపెనీల ఏర్పాటుకు కావాల్సిన అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టాలని లోకేష్ డెలాయిట్ కంపెనీని ఆహ్వానించారు. కంపెనీ ఏర్పాటు ప్రతిపాదనను పరిశీలిస్తామని, త్వరలోనే పూర్తిస్థాయి ప్రతిపాదనలతో ఆంధ్రప్రదేశ్‌కు వస్తామని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు డెలాయిట్ ప్రతినిధులు లోకేశ్‌కు తెలిపారు.

నోబెల్ గ్రూప్ కన్స్యూమర్‌తో భేటీ : నోబెల్ గ్రూప్ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ డైరెక్టర్ సరబ్జిత్ సింగ్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ తయారీ రంగం పెద్ద ఎత్తున అభివద్ధి చెందుతుందన్నారు. ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర విభజన సమయానికి రాష్ట్రంలో ఒక్క మొబైల్ ఫోన్ కూడా తయారు కాలేదన్నారు. ఇప్పుడు ఫాక్స్ కాన్, సెల్ కాన్,కార్బన్,డిక్సన్ లాంటి కంపెనీలు ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించాయన్నారు. దేశంలో తయారవుతున్న 10 ఫోన్లలో ఇప్పుడు 2 ఫోన్లు ఆంధ్రప్రదేశ్‌లో తయారవుతున్నాయన్నారు. త్వరలోనే రిలయన్స్ 150 ఎకరాల్లో ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీ ఏర్పాటు చేయబోతుంద న్నారు. దీనితో దేశంలో తయారయ్యే ప్రతి 10 ఫోన్లలో 5 ఆంధ్రప్రదేశ్ లో తయారవుతాయన్నారు. కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం వేగంగా అభివద్ధి చెందుతుందన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో పూర్తి స్థాయి ఎకో సిస్టమ్ అభివద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. చిప్ డిజైనింగ్ నుండి పూర్తి స్థాయి వస్తువుల తయారీ ఆంధ్రప్రదేశ్‌లో జరిగేలా మౌలిక వసతు లు కల్పిస్తున్నామన్నారు. ఎలక్ట్రానిక్ తయారీ కంపెనీల ఏర్పాటుకు కావాల్సిన అనుమతులు, పాలసీలు, రాయితీలు కల్పిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని నోబెల్ గ్రూప్ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ డైరెక్టర్ సరబ్జిత్ సింగ్‌ని మంత్రి నారా లోకేష్ కోరగా, ఆంధ్రప్రదేశ్ లో కంపెనీ ఏర్పాటు పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని నోబెల్ గ్రూప్ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ డైరెక్టర్ సరబ్జిత్ సింగ్ హామీ ఇచ్చారు.

కిమాషీ ఎలక్ట్రానిక్స్ సిఈఓ అనిల్ గుప్తా తో భేటీ : కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో ఉన్న కిమాషీ సీఈవో అనిల్‌గుప్తాతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఎల్ఈడి టివిలు,పవర్ బ్యాంక్స్,యూఎస్బి డేటా కేబుల్స్,మొబైల్ ఛార్జర్లు తయారీలో కిమాషీజి వుంది. ఎలక్ట్రానిక్స్ తయారీరంగం అభివద్ధికి తీసుకుంటున్న చర్యల గురించి మంత్రి నారా లోకేష్ వారికి వివరించారు.

ఉభయసభల్లో వాయిదాల పర్వం



న్యూఢిల్లీ: వాయిదా అనంతరం తిరిగి ప్రారంభమైన రాజ్యసభలో మళ్లీ గందరగోళం నెలకొనడంతో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ కురియన్ సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల దేశంలో కలకలం రేపిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణంపై చర్చించాలని కాంగ్రెస్ సభ్యులు పట్టుపట్టారు. మరోవైపు ఏపీకి నిధులు, ప్రత్యేక హోదాపై తెలుగు దేశం సభ్యులు ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో డిప్యూటీ ఛైర్మన్ కురియన్ ప్లకార్డులు ప్రదర్శించవద్దని అన్నారు. గందరగోళం ఎంతకీ తగ్గకపోవడంతో సభ వాయిదా పడింది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీల అమలు అంశంపై పార్లమెంటు ఉభయసభలు అట్టుడుకుతున్నాయి. దీంతో లోక్‌సభ, రాజ్యసభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. రాజ్యసభ రెండోరోజు ప్రారంభం కాగానే ఎంపీలు ఆందోళన చేపట్టడంతో ఉదయం 11.30 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభం కాగానే సభ్యులు ఆందోళన కొనసాగించడంతో రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు సభను మధ్యాహ్నం 2గంటలకు వాయిదా వేశారు. అటు లోక్‌సభలోనూ ఎంపీల ఆందోళన కొనసాగింది. విభజన హామీలు నెరవేర్చాల్సిందేనంటూ ఏపీ ఎంపీలు ఆందోళన కొనసాగించారు. మరోవైపు రిజర్వేషన్ల పెంపు అంశంపై టీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో గందరగోళం నెలకొనడంతో లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు.

కేంద్రంపై టీడీపీ, కాంగ్రెస్ ఎంపీల పోరాటం: ఏపీ ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోరుతూ తెలుగుదేశం ఎంపీలు తమ ఆందోళన మరింత ఉద్ధతం చేశారు. పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద వరుసగా రెండోరోజు ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు చేతబట్టి ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. విభజన హామీల అమలుపై కేంద్రం కాలయాపన చేస్తోందని విమర్శించారు.

వైఎస్సార్‌సీపీకి సీపీఎం మద్దతు

ప్రత్యేక హోదా కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి తమ మద్దతు ఎప్పుడూ వుంటుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు తెలిపారు. దేశ రాజధానిలో జరుగుతున్న వైఎస్సార్ సీపీ ధర్నాకు ఆయన మద్దతు తెలిపారు. హోదా సాధన కోసం సమిష్టిగా పోరాడుదామని ఆయన పిలుపునిచ్చారు.

ఆర్థిక సాయం నిలిపేసినా పాక్ మారలేదు

అమెరికా



న్యూయార్క్: 2 బిలియన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని నిలిపేసినప్పటికీ పాకిస్థాన్ బుద్ధిమారలేదని అమెరికా వ్యాఖ్యానించింది. పాకిస్థాన్ తీరుపై అమెరికా అధికారులు మాట్లాడుతూ, పాక్ ప్రవర్తనలో కచ్చితమైన, నిర్ణయాత్మకమైన మార్పులు పెద్దగా కనిపించడం లేదని ఆరోపించారు. అఫ్ఘానిస్థాన్ లో శాంతి నెలకొల్పడంలో పాకిస్థాన్ ది కీలక పాత్ర అని వారు తెలిపారు. తాలిబన్లను అరికట్టేందుకు పాకిస్థాన్ సహాయం చేస్తుందని తాము ఇప్పటికీ నమ్ముతున్నామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తాలిబన్లను అరికట్టడంలో పాక్ సహాయం చేయగలిగే ప్రాంతాల్లో సహాయం అందించాలని కోరుతూ, సంప్రదింపులు జరుపుతూనే ఉన్నామని వారు వెల్లడించారు. అయితే పాకిస్థాన్ ప్రవర్తన బట్టే ఆ దేశంతో తమ సంబంధాలు ఆధారపడి ఉంటాయని వారు స్పష్టం చేశారు. చర్చల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించిన వారు, పాక్ తో ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరుచుకునేందుకు అమెరికా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.


మమతా బెనర్జీ సరికొత్త నినాదం ఇదే!

'టార్గెట్ లాల్ ఖిల్లా' నినాదాన్ని అందుకున్న మమతా



కోల్‌కతా: తమ ఏకైక లక్ష్యం ఢిల్లీ ఎర్రకోటనే అని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సింహనాదం చేశారు. ఛలో ఢిల్లీ అంటూ పిలుపునిచ్చారు. త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నేపథ్యంలో... తమ తదుపరి టార్గెట్ పశ్చిమ బెంగాల్ అంటూ బీజేపీ ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే బీజేపీకి సవాల్ విసురుతూ, 'టార్గెట్ లాల్ ఖిల్లా' నినాదాన్ని ఆమె అందుకు న్నారు. బెంగాల్, ఒడిశా, కేరళ రాష్ట్రాల్లో విజయం సాధిస్తే... సంపూర్ణ స్వర్ణ యుగం వచ్చినట్టేనని బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇచ్చిన 'ఛలో ఢిల్లీ' నినాదాన్నే తాము కూడా నమ్ముతామని చెప్పారు. బెంగాల్ కేవలం ఈ దేశాన్నే కాదు... యావత్ ప్రపంచాన్ని కూడా గెలుచుకోగలదని అన్నారు.

మూడు నెలల్లో దీపిక-రణ్‌వీర్ వివాహం?



ముంబై: బాలీవుడ్ హాట్ కపుల్ రణ్ వీర్ సింగ్-దీపిక పదుకొణెలు మూడుముళ్ల బంధంతో ఒక్కటవ్వబోతున్నారా? అంటే బాలీవుడ్ అవుననే అంటోంది. రణ్ బీర్ కపూర్ తో ప్రేమ విఫలమైన తరువాత రణ్ వీర్ తో ప్రేమలో పడింది దీపిక. అలాగే అనుష్క శర్మతో ప్రేమ విఫలమైన తరువాత దీపికతో ప్రేమలో పడ్డాడు రణ్ వీర్. వీరిద్దరూ 'గోలీయోంక రాస్ లీలా 'రామ్ లీల' సినిమాలో జంటగా నటించిన తరువాత తమ ప్రేమను వివిధ సందర్భాల్లో వ్యక్తం చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో వారిద్దరూ వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు వారిద్దరి కుటుంబ సభ్యులు మాట్లాడుకున్నారని, వారి వివాహాన్ని నిశ్చయించిన తరువాత సరదాగా అందరూ కలిసి ముంబైలోని ఫోర్ సీజన్స్ హోటల్ లో డిన్నర్ చేశారని బీటౌన్ సమాచారం. వీరిద్దరూ విరాట్ కోహ్లి-అనుష్క శర్మ లాగే విదేశాల్లో డెస్టినేషన్ మ్యారేజ్ కి మొగ్గు చూపారట. అయితే రణ్ వీర్ తల్లిదండ్రులు ముంబైలోనే వివాహం జరగాలని కోరడంతో సరే అన్నారు. వివాహం దక్షిణభారత సంప్రదాయం ప్రకారం జరగనుందని సమాచారం. మరో మూడునెలల్లో వారి వివాహ తంతు ముగియనుందని తెలుస్తోంది. వివాహం ముంబైలోని తాజ్ ల్యాండ్స్ ఎండ్ కానీ, ఫోర్ సీజన్స్ హోటల్ లేదా సెయింట్ రెగిస్ లలో ఏదో ఒకదానిని ఎంచుకోనున్నారని తెలుస్తోంది. వివాహానంతరం ప్రముఖులు, స్నేహితులు, సన్నిహితులకు గ్రాండ్‌గా విందు ఏర్పాట్లు చేయనున్నారు. పెళ్లి షాపింగ్ కు దీపిక, రణ్ వీర్ తల్లిదండ్రలతో కలిసి లండన్ వెళ్లిందని బాలీవుడ్ సమాచారం.

సౌత్ ఢిల్లీ స్కూళ్లలో వారంలో ఓ రోజు 'బ్యాగ్‌లెస్ డే'

న్యూఢిల్లీ: విద్యార్థులు చదువుతో పాటు ఇతర కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొనేలా చేయడానికి సౌత్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎస్‌డీఎంసీ) ఓ కొత్త విధానాన్ని తీసుకొస్తోంది. తన పరిధిలోని స్కూళ్లలో వారానికి ఓ రోజు విద్యార్థులు పుస్తకాలను తీసుకురావాల్సిన పనిలేకుండా చేయాలనుకుంటోంది. దీనిపై ఎస్‌డీఎంసీ మేయర్ కమల్‌జీత్ షెరావత్ మాట్లాడుతూ....వారంలో ఓ రోజు క్విజ్‌లు, క్లిష్టమైన పజిళ్లను సాధించడం, క్రీడలు లాంటి కార్యకలాపాల కోసం కేటాయిస్తున్నామని చెప్పారు. ఆ రోజు విద్యార్థులు పుస్తకాల బ్యాగులను స్కూలుకు తీసుకురావాల్సిన అవసరం లేదని ఆమె అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రకాలుగా రాణించేందుకు ఈ ప్రయత్నం దోహదం చేయగలదని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ 'బ్యాగురహిత' రోజున ఎలాంటి కార్యకలాపాలను చేపట్టాలనే దానిపై ఇంకా ఓ నిర్ణయం తీసుకోలేదని ఆమె చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి దీనిని అమలు చేస్తామని ఆమె చెప్పారు. కాగా, సౌత్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 581 స్కూళ్లు ఉన్నాయి. వాటిలో దాదాపు 3 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు.

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి ఎక్కడుందో చూపగలరా?

వచ్చాక కరెంట్ బిల్లులు తగ్గిస్తానన్నాడు. అవేమో ఇప్పుడు విపరీతంగా వస్తున్నాయి. రేషన్ సరుకుల్లో కోత పడింది. రైతుల కోసం ప్రవేశపెట్టిన రుణ మాఫీ పథకం వడ్డీలకు కూడా సరిపోని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతీ మహిళా కన్నీరు పెట్టే పరిస్థితి కనిపిస్తోంది. చివరకు నిరుద్యోగుల భృతి విషయంలో మాట తప్పాడు. ఇలా అబద్ధాలు, మోసాలతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి అసలు ముఖ్యమంత్రి ఎలా అవుతాడు." అని వైఎస్ జగన్ నిలదీశారు. చెడిపోయిన రాజకీయాల్లోకి విశ్వసనీయత వస్తేనే బాగుపడుతుందని, నేతలు ఎవరైనా సరే ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఇంటికి వెళ్లే పరిస్థితి రావాలని ఆయన అభిప్రాయపడ్డారు. అవినీతితో అడ్డగోలు డబ్బు సంపాదించి ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన చంద్రబాబు వారిని ప్రజల్లోకి తీసుకెళ్లి గెలిపించుకోలేని స్థితిలో ఉన్నారన్నారు. నిజాయితీ, విలువలతో కూడిన రాజకీయాలు తేవాలన్న తన ప్రయత్నానికి ప్రజల నుంచి మద్ధతు కావాలని జగన్ కోరారు. ఇప్పుడు చంద్రబాబును క్షమిస్తే రేపు పెద్ద మోసాలకు తెరలేపుతాడు. అలాంటి వాళ్లకు తగిన బుద్ధి చెప్పి బంగాళాఖాతంలో




కలిపేయండి. మనస్సాక్షిగా ఓటేయండి అంటూ ప్రజలను జగన్ కోరారు.

నవరత్నాల్లో రైతన్నల కోసం...

ఇక సభలో నవరత్నాల ద్వారా రైతులకు ఏం చేయబోతున్నారన్నది జగన్ ప్రస్తావించారు. చంద్రబాబు పాలనలో రైతులు దీనావస్థలో ఉన్నారన్న జగన్ ప్రజాప్రభుత్వంలో వారిని ఆదుకునేందుకు అన్ని విధాల ప్రయత్నిస్తామని భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో వారికున్న సమస్యలను వివరించిన ఆయన రైతులకు పెట్టుబడి తగ్గించగలిగితే ఆదాయాలు బాగా పెరుగుతాయన్న అభిప్రాయ పడ్డారు.

రైతుల కోసం మేం అధికారంలోకి వస్తే ఇవి చేస్తామని వై.ఎస్.జగన్ ప్రకటించారు. "పగటి పూట 9గంటల ఉచిత కరెంట్, క్రాప్ లోన్లపై వడ్డీలు భారం లేకుండా చూడటం, రైతులకు ఉచితంగా బోర్లు వేయించ టం, మే నెలలో రైతులకు సాయం కింద రూ. 12,500 అందజేత, పంట వేయకముందే మద్ధతు ధర ప్రకటించి, కొనుగోలు చేయటం, గిట్టుబాటు ధర కోసం రూ. 3వేల కోట్లు కేటాయింపు, విపత్తు నిధి కింద రూ. 4 వేల కోట్ల కేటాయింపు. తద్వారా కరువు, వరదల నుంచి రైతులను ఆదుకోవటం, యుద్ధ ప్రతిపాదికన పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి, కో-ఆపరేటివ్ డైరీల పునరుద్ధరణ. పాడి రైతులను అన్ని రకాలుగా ఆదుకోవటం." జరుగుతుందని వై.ఎస్.జగన్ ప్రకటించారు.

నేడో, రేపో కటీఫ్



కోరాను. మిత్రపక్షం కాబట్టే సంయ మన ంతో మాట్లాడుతున్నా. లేకపోతే పరిస్థితి వేరేలా ఉండేది' అని చంద్రబాబు అన్నారు.

ప్రత్యేక హోదా పొడిగించలేదు: ప్రత్యేక హోదాపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తమని బిజెపి ఎమ్మెల్యే ఆకుల సత్య నారాయణ శాసనసభలో తెలిపారు. హోదా వస్తే ఏదో జరిగిపోతోందని చెప్పడం సరికాదన్నారు. ప్రత్యేక హోదా ప్రస్తుతం ఏ రాష్ట్రానికి పొడిగించ లేదని తెలిపారు. రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివద్ధి సాధించేవరకు కేంద్రం సహకరిస్తుందన్నారు. విభజన చట్టంలో లేనివి కూడా రాష్ట్రానికి కేంద్రం ఎన్నో ఇచ్చిందన్నారు. 2014-15 రెవెన్యూ లోటు లెక్కల్లో కేంద్రం, రాష్ట్రం మధ్య వ్యత్యాసం ఉంద న్నారు. ఆదాయలోటు భర్తీ కోసం ఇప్పటికే కేంద్రం రూ.3,900కోట్లు ఇచ్చిందని తెలిపారు.

విభజన హామీల అమలుపై తెలుగుదేశం, బీజేపీ మధ్య వాదోపవాదాలతో ఆంధ్రప్రదేశ్ శాసనసభ వేడెక్కింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఏ రాష్ట్రానికీ హోదా లేదంటేనే ప్యాకే జీకి ఒప్పుకున్నామని స్పష్టం చేశారు. తెలుగు వారితో ఆడుకున్న కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేకుండా పోయిందంటూ కాంగ్రెస్‌కు పట్టిన ఈ గతిని బీజేపీ గుర్తుంచుకోవాలి హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్‌కు అది చేస్తాం..ఇది చేస్తామంటున్నారు కానీ ఏదీ చేయడం లేదని కేంద్రం తీరును విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీలేదన్న ముఖ్యమంత్రి, ప్రజల మనోభావాలను కేంద్రం గౌరవించాలని, విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. భారతీయ జనతా పార్టీ తమ మిత్రపక్షం కాబట్టే శాంతియుతంగా పోరాటం చేస్తున్నామన్న చంద్రబాబు, బీజేపీ చేసిన మంచిపనుల గురించి తాము రాష్ట్ర ప్రజలకు చెప్పామన్నారు. అయితే, ఇప్పటికీ నెరవేర్చని హామీల అమలు కోసమే తమ పోరాట మన్నా రు.**ఎమ్మెల్యేకు చంద్రబాబు క్లాస్ :** ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కు చంద్రబాబు క్లాస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎదుటివారిని కించపరిచేలా నిరసనలు చేపట్ట వద్దని ఎమ్మెల్యేకు సీఎం చంద్రబాబు సూచించారు. వివరణ ఇవ్వాలని వాసు పల్లి గణేష్‌కు చంద్రబాబు ఆదేశించారు. విశాఖ రైల్వేజోన్ కోరుతూ మోదీకి వ్యతిరేకంగా విశాఖలో వాసుపల్లి గణేష్ నిరసన ప్రదర్శన నిర్వహించారు.

బీజేపీ చేసిన ఆ పనుల గురించి కూడా చెప్పాం...


విభజన హామీల అమలుపై తెలుగుదేశం, బీజేపీ మధ్య వాదోపవాదాలతో ఆంధ్రప్రదేశ్ శాసనసభ వేడెక్కింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఏ రాష్ట్రానికీ హోదా లేదంటేనే ప్యాకేజీకి ఒప్పుకున్నామని స్పష్టం చేశారు. అయితే, ఇప్పటికీ నెరవేర్చని హామీల అమలు కోసమే తమ పోరాటమన్నారు.

ఆంధ్రుల మనోభావాలు ఒకలా... బిజెపి నేతల తీరు మరోలా...

ఐదుకోట్ల మంది ఆంధ్రులు మనోభావాలు ఒకలా ఉంటే బిజెపీనేతల తీరు మరోలా ఉన్నాయని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. కేంద్రం రాష్ట్రానికి ఏం చేసిందో ముఖ్యమంత్రి చంద్రబాబు చాలాసార్లు బహిరంగంగా చెప్పారని.. ఇంకా ఏం చేయాల్సి ఉందో చెబితే మ్రాం తట్టుకోలేకపోతున్నారన్నారు. ప్రధానిని, కేంద్రాన్ని విమర్శించే ఉద్దేశం తమకు లేదన్నారు.

ఏపీకి సంబంధించి రావాల్సిన నిధులు, విభజన హామీలపై నిన్న సాయత్రం కూర్చుని మాట్లాడతామని అన్నారని, కానీ చర్చలు సానుకూలంగా జరగలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం టీడీఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాటి ప్రధానమంత్రి ఏమైతే హామీ ఇచ్చారో, ఆ హామీలను నిలెట్టుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నామన్నారు. సమస్యలు పరిష్కరించాలని ప్రజలు మనకు ఓటేశారని, జవాబుదారీ పాలన ఇవ్వాలని మనల్ని ప్రజలు చట్ట సభలకు పంపారని, బాధ్యతలేని ప్రతిపక్షం రాష్ట్రంలో ఉందని చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శించారు. తన రాజకీయ జీవితంలో ఇలాంటి ప్రతిపక్షాన్ని ఎప్పుడూ చూడలేదని ఆయన అన్నారు. అభివద్ధిని అడ్డుకోవడం, నరేగా నిధులపై ఫిర్యాదులు చేయడం, పోలవరం ప్రాజెక్ట్‌కు అడ్డంకులు సష్టించడం వంటి పనులకు పాల్పడుతోందని మండిపడ్డారు. అసెంబ్లీకి సభ్యులంతా హాజరుకావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా రాష్ట్రాన్ని విభజించారని, రెండు పార్టీలు కలిసే బిల్లు పాస్ చేశాయని కాంగ్రెస్, బీజేపీని ఉద్దేశించి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు జాతీయ పార్టీలు ప్రజల మనోభావాలను పట్టించుకోలేదని సీఎం విమర్శించారు. పోలవరానికి ఖర్చు చేసిన 3,200 కోట్లు కేంద్రం నుంచి రావాల్సి ఉందని, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రస్తావనే లేకపోవడంతో నిలదీశామని అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లోనే కేంద్రంపై పోరాడుతున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హోదా, రాయితీల గురించి మొదటి నుంచి అడుగుతున్నామని, సోమవారం జైట్లీతో చర్చలు సానుకూలంగా జరగలేదని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ టిడిపీ కలిసి ధర్నా




కూడా ఆందోళనలతో హోరెత్తించారు. సోమవారం ఉభయసభల్లో నిరసనల కు దిగిన టీడీపీ పోరును తీవ్రతరం చేసింది. పార్లమెంటు వెలుపల ఉన్న గాంధీ విగ్రహం వద్ద టీడీపీ ఎంపీలు ధర్నాకు దిగారు. ఇటు కాంగ్రెస్ ప్రత్యేకహోదా డిమాండ్ల పేరుతో ఆందోళనలో రాజ్యసభ సభ్యుడు కె.వి.రామచంద్రరావు పాల్గొన్నారు. ఆంధ్రుల ఆత్మ గౌరవ దీక్ష పేరుతో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు దీక్షలు చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఇటు పార్లమెంటు వీధిలో విభజన హామీల సాధన సమితి ధర్నాకు దిగింది. వామపక్షాల నేతలు నిరవధిక నిరసన దీక్ష చేపట్టాలని నిర్ణయించాయి.

పార్లమెంటు వెలుపల తెలుగు రాష్ట్రాల ఎంపీల ధర్నా : తెలుగు రాష్ట్రాల ఎంపీలు పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద మంగళవారం ధర్నాకు దిగాయి. టీడీపీ, టీఆర్ఎస్, కాంగ్రెస్, వైసీపీ ఎంపీలు ధర్నాల్లో పాల్గొన్నాయి. ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయాలని ఏపీ ఎంపీ లు ఆందోళనకు దిగారు. ప్లకార్డులు పట్టుకుని నిరసన చేపట్టారు. టీడీపీ ఎంపీ శివప్రసాద్ ఎన్టీఆర్ వేషధారణలో ధర్నాలో పాల్గొన్నారు. రిజర్వేషన్ల కోటా పెంపు అధికారం రాష్ట్రాలకు ఇవ్వాలని టీఆర్ఎస్ ఎంపీలు డిమాండ్ల చేస్తున్నారు.

పార్లమెంట్‌లో టీడీపీ వాయిదా తీర్మానం :ఏపీకి న్యాయం జరిగే వరకు టీడీపీ ఎంపీలు తమ పోరాటం కొనసాగించాలని నిర్ణయించారు. విభజన హామీలు నెరవేర్చాలంటూ ఈరోజు కూడా పార్లమెంటును స్తంభింపచేసేందుకు సిద్ధమయ్యారు. ఈమేరకు పార్లమెంట్ ఉభయసభల్లో టీడీపీ వాయిదా తీర్మానం ఇచ్చింది. సభా కార్యక్రమాలను పక్కనబెట్టి విభజన చట్టంపై చర్చించాలని వాయిదా తీర్మానం అందజేసింది. అలాగే ప్రత్యేక హోదాపై చర్చించాలని వైసీపీ ఎంపీ సుబ్బారెడ్డి వాయిదా తీర్మానం ఇచ్చారు.

ప్రత్యేక హోదా హుళక్కే



మలయాళం కూడా అలానే అంటాయని ఢిల్లీ వర్గాలు వ్యాఖ్యానించాయి. ఇప్పటి వరకు రూ. 12వేల 500 కోట్లు ఏపీకి ఇచ్చామని, అయితే ఇంత వరకు ఒక్క రూపాయికి కూడా లెక్క చెప్పలేదని కేంద్ర ఆర్థిక శాఖ వర్గాలు పేర్కొన్నాయి. ప్రత్యేక హోదా కోసం పోరాడుతోన్న ఆంధ్రప్రదేశ్ నేతలకు, ప్రజలకు కేంద్ర ఆర్థిక శాఖ షాక్ ఇచ్చింది. పన్ను రాయితీలు ఇచ్చే అవకాశాలు లేవని స్పష్టం చేసింది. ఈశాన్య రాష్ట్రాలకు ఇచ్చిన రాయితీలు ఏపీకి ఇస్తే.. ఇతర రాష్ట్రాలు కూడా అడుగుతాయని తెలిపింది. అంతేకాదు, ఆత్మ గౌరవం అంటూ రాజకీయ వేడిని పెంచుకుని ఆంధ్రప్రదేశ్ నేతలు సతమతం అవుతున్నారని సంచనల వ్యాఖ్యలు చేసింది. ఈ రోజు తెలుగువారి సెంటిమెంట్ అంటున్నారని, ఒకవేళ రాయితీ ఇస్తే రేపు తమిళం, మలయాళం సెంటిమెంట్ అంటూ మరో ప్రాంతం వారు అంటారని పేర్కొంది. అప్పుడు వారి సెంటిమెంట్ కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. ఏపీకి ప్యాకేజీ అమలు చేయడం ఉత్తమమని, మిగిలినవి సాధ్యం కాదని తేల్చి చెప్పింది. కాగా, ఏపీకి ఇచ్చిన నిధుల్లో ఒక్క రూపాయికి కూడా లెక్కలు చెప్పలేదని తెలిపింది. ప్రత్యేక హోదా ఏపీకి ఇవ్వడం సాధ్యం కాకపోవచ్చని తెలిపింది. కొన్ని రాష్ట్రాలకు ఇచ్చిన హోదా తమకెందుకు ఇవ్వరని అడగడంతో అర్థం లేదని వ్యాఖ్యానించింది.

మూడో కూటమి దిశగా కేసీఆర్ ప్రయత్నాలు



చిట్యాల,మేజర్‌న్యూస్: దేశ రాజకీయాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ రాణి స్తారని, బీజేపి, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్మయంగా మూడో కూటమికి శ్రీకారం చుట్టారని ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి,తుమ్మల నాగేశ్వర్‌రావు తెలి పారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో రూ. 3 కోట్లతో 500 మెట్రిక్ టన్నుల సామర్యార్ధం గల రెండు గిడ్డంగు లను, రూ 10 కోట్లతో నిర్మించిన 50 పడకల ఆసు పత్రిని మంత్రులు కడియం శ్రీహరి, ఆరోగ్యశాఖమంత్రి లక్ష్మారెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో పాటు శాసనస భాపతి సిరికొండ మధుసూధనచారిలతో కలసి లాంచనంగా ప్రారం బించారు. స్పీకర్ మధుసూదనచారి అద్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రులు కడియం శ్రీహరి, తుమ్మల నాగేశ్వర్ రావులు మాట్లాడుతు కేంద్రం లో పాలించిన బీజేపి, కాంగ్రెస్ పార్టీలు ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తు 70 ఎండ్లలో అవినీతి, అక్రమాల ద్వారా దేశాన్ని భ్రష్టు పట్టించాయన్నారు. రైతు సంక్షేమం, పేదరిక నిర్మూలన ద్యేయం గా ప్రత్యామ్మాయ రాజకీయ పునరేకీ కరణ కోసం కేసిఆర్ ఆడుగులు వేస్తు, ప్రాంతీయ పార్టీలను ఏకం చేసే దిశగా చోరవ తీసుకుంటున్నా రని వారు పేర్కొన్నారు. త్వరలోనే ప్రాంతీయ పార్టీల నాయకులతో జాతీయ స్థాయి సమావేశాలనే ఏర్పాటు చేసి తృతీయ ఫ్రంట్ ఏర్పాటు కు శ్రీకారం చుడుతారని వారు తెలిపారు.నాలుగేళ్లుగా కేంద్రంలో పాలిస్తున్న బీజేపి దేశ ప్రజల సంక్షేమం కోసం నిధులను ఖర్చు చేయ కుండ నిర్లక్ష్యం చేస్తుందని, తెలంగాణా ప్రభుత్వంలాగా పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఎందుకు అమలు చేయడం లేదని వారు ప్రశ్నిం చారు. కేసిఆర్ అమలు చేస్తున్న పథకాలను చూసి కాంగ్రెస్, ప్రతిపక్షాల పార్టీల నాయకుల కాళ్ల కింద భూమి కంపిస్తుందని వారు విమ ర్శించారు. సమావేశంలో రాష్ట్ర హౌజింగ్‌బోర్డు చెర్మెన్ కడారి నవ నీతరావు, మార్కెట్ కమిటి చైర్మెన్ కుంభం రవిందర్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మెన్ సాంబారి సమ్మారావు, సర్పంచ్ పుల్లూరి రమాదేవి, జడ్పీ టీసీ కాట్రెవుల సాయిలు, ఎంపీటీసీలు గుర్రం సునిత, కొక్కుల సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ చేయలేని అభివృద్ధిని మేము చేసాం



● సంక్షేమం లో తెలంగాణ దేశం లోనే నెంబర్ వన్ ● ఆడ కూతుళ్ళ కు కళ్యాణ లక్ష్మీ కానుక ఇచ్చి కెసిఆర్ మేనమామ అయ్యిండు ● కెసిఆర్ మనవడు, మనవరాలు తినే బువ్వే సంక్షేమ హాస్టళ్ళ లో పేద పిల్లలు తింటుర్రు ● తెలంగాణ ముఖ ద్వారం కోదాడ తోనే 2019 ఎన్నికల్లో ● విజయ యాత్ర ప్రారంభంకావాలి ● వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్ధ యాత్ర కు వెళ్ళినట్లు ఉండి కాంగ్రేస్ నాయకుల బస్సు యాత్ర ● స్వాగతం పలుకుతున్న నాయకులు

కోదాడ, మేజర్‌న్యూస్ : యాభై ఏళ్ళ పాలన లో కాంగ్రేస్ చేయలేని అభివృద్ధి మూడున్నర ఏళ్ళ లో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని మునిసిపల్ , ఐటి శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణం లో రెండు పడకల గదుల శంకుస్థాపన అనంతరం తహసిల్దార్ కార్యాలయం పక్కన గల స్థలం ఏర్పాటు చేసిన బహిరంగ సభ లో ఆయన ప్రసంగించారు.సంక్షేమం లో తెలంగాణ దేశం లోనే నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు.ఎన్నికల మెనిఫెస్టో లీ ఇచ్చిన హామీలన్నింటిని నెర వేర్చ డమే కాకా హామీలు కాని వి కళ్యాణ లక్ష్మి, విద్యార్దుల కు సన్న బియ్యం , రైతుల కు 24 గంటల కరెంటు, ఎరవులు, ఎకరానికి 4 వేల పెట్టు బడి వంటి పథకాలు ఎన్నో అమలు చేసామన్నారు.ఆడ కూతుళ్ళు తల్లి దండ్రుల కు భారం కాకుండా కళ్యాణ లక్ష్మి పథకం అన్ని కులాల వర్గాల కు అమలు చేసి ఆడ కూతుళ్ళ కు కెసిఆర్ మేనమామ అయ్యిండు అన్నారు. ఏ విద్యార్ది సంఘం ధర్నా చేయక పోయిన అడగ క పోయిన 50 ఏళ్ళ నుండి పురుగుల అన్నం తింటున్న పేద విద్యార్దుల కు కెసిఆర్ తన మనవడు, మనవరాలు తినే సన్న బియ్యం బువ్వే సంక్షేమ హాస్టళ్ళ లో పేద పిల్లల కు తినిపిస్తుండన్నారు.కోదాడ నియోజకవర్గ వర్గం లో పేదింటి కల నె వేరడానికి 1400 ల రెండు పడకల గదులు ఇళ్ళు నిర్మిస్తున్నామన్నారు. తెలంగాణ ముఖ ద్వారం కో దాడ తోనే 2019 ఎన్నికల్లో విజయ యాత్ర ప్రారంభంకావాలన్నారు.కెసిఆర్ చేస్తున్న అభివద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రేస్ పెద్దలు ఉత్తమ్ కుమార్ రెడ్డి జాన రెడ్డి ల తో పాటు మరి కొంత మంది వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్ధ యాత్ర కు వెళ్ళినట్లు ఉండి బస్సు యాత్ర లు చేస్తున్నారని విమర్శించారు. నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ పాపం జాన , కాంగ్రేస్ నాయకుల దే అన్నారు.వారి వారి నియోజకవర్గా ల్లో వరుసగా ణాళుగు సార్లు ఐదు సార్లు గెలిచి చేసింది ఏమి లేదని ఆస్థులు పెంచు కున్నారే తప్పా ఫ్లోరైడ్ సమస్య, సాగు నీరు కోసం చేసింది ఏమిలేదన్నారు.కాంగ్రేస్ టిడిపి ల హాయంలో 75 రూ.లు 200 ల రూ.ల పించన్ లు ఇస్తే తమ ప్రభుత్వం వృద్దులు, వితంతువుల ఓటరి మహిళ లకు వెయ్యి వికలాంగుల కు 1500 రూ.ల పించన్ ఇచ్చిన ఘనత తమదే అన్నారు.కోదాడ మునసిపాలిటీ అభివృద్ధికి 50 కోట్లు రెండు దఫ్లా మంజూరు చేస్తానని తెలిపారు. మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతు తమ ప్రభుత్వం ఓట్ల కోసమ కాకుండా ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు.నల్గొండ జిల్లా లో ఏడు సంవత్సరాలు గా నీళ్ళ చుక్క లేదని తమ ప్రభుత్వం వచ్చిన మూడున్నర సంవత్సరాల్లో నీళ్ళు వచ్చాయన్నారు.కాంగ్రేస్ నాయకులు జిల్లా లో ఓట్లు వస్తాయని కలలు కంటున్నారని కోదాడ సభ కు వచ్చిన ప్రజా నికాన్ని చూసి ముఖ్య మంత్రి అని కలలు కంటున్న నాయకుల కు నిద్ర పట్టదన్నారు.2019 ఎన్నికల్లో జిల్లా లో గులాబీ జెండా ఎగుర వేయడం ఖాయన్నారు.`కోదాడ టిఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షు డు కన్నంతరెడ్డి శశిధర్ రెడ్డి అధ్యక్షత వహించిన సభ లో రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుత్తా సుఖేందర్ రెడ్డి, సుఖేంధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్ రావు, లు మాట్లాడారు.ఈకార్యక్రమంలో శాసన మండలి ఉపాధ్యక్షులు నేతి విద్యాసాగర్, ప్రభుత్వ ఛీప్ విప్ గొంగిడి సునీత, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు గాదర కిషోర్, బాస్కర్ రావు, వేముల వీరేశం, పైళ్ళ శేఖర రెడ్డి, కుసుకుంట్ల ప్రభాకర్, ఎమ్మెల్సిలు కర్నె ప్రభాకర్, పూల రవిందర్,ఎంబిసి ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యవతి రాథోడ్, రాష్ట్ర కార్యదర్శులు యర్నేని బాబు, వై వెంకటేశ్వర్లు, ఎంబిసి రాష్ట్ర ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్ మునసిపల్ ఛైర్మన్ అనిత నాగరాజు, ఎంబిసి జిల్లా అధ్యక్షుడు వంటిపులు నాగరాజు,కంచర్ల భూపాల్ రెడ్డి, బండా నరేందర్ రెడ్డి స్థానిక నాయకులు పార సీతయ్య, దేగ బాబు, దేగ రాణి, కెఎల్ఎన్ ప్రసాద్, గట్ల కోటేశ్వరావు, మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్, కుక్కడపు బాబు, రాయపూడి వెంకట్ నారాయణ, తుపాకుల భాస్కర్, పాల్గొన్నారు.


ఖమ్మం ఎంపిగా నామా పోటి ఖాయం




● పార్టీ ఏదని అడగద్దు అంతా సస్పెన్సు
● కాంగ్రెస్సా... టిడిపినా....టీఆర్‌యస్ నా...?
● కార్యకర్తల అభిష్టమేరకే నంటున్న నామా
● పొత్తులుంటాయని బాబు సంకేతాలు
● ఎన్నికల నాటికి ఎవరితోననేది నిర్ణయిస్తానని వెల్లడి
● తెలంగాణలో తమ్ముళ్ళకు భరోసా
● బాబు మాట్కై నమ్మకంలేక అనేక మంది జారుకుంటున్న వైనం ● కమ్మసామాజికవర్గం ఓట్లకోసం నామను కాంగ్రెస్‌లోకి లాగే ప్రయత్నం

(ఖమ్మం-సూర్యబ్యూరో): ఖమ్మం ఎంపిగా పోటి చేసేందుకు నామా సిద్దమౌతున్నారనేది ఆయన జిల్లా పర్యటనలను బట్టి తెలుస్తుంది. ఆయన నిరంతరం పర్యటనలు చేస్తున్నా ఇప్పుడు చేసే పర్యటనలపై చర్చ కాస్త ఎక్కువగా జరుగుతుంది. ఇటీవల కాలంలో ఆయన పార్టీ మారుతున్నారని కాంగ్రెస్‌లో చేరి ఖమ్మం ఎంపిగా పోటిచేస్తారని వార్తలు వస్తున్న నేపద్యంలో ఆయన పర్యటనలకు ప్రాదాన్యత ఏర్పడింది. తరుచు జిల్లాలో పర్యటిస్తుండటం, కార్యకర్తలను పరామర్శించటం వారి బాగోగులు తెలుసుకోవటం చేస్తున్నారు. ఆయన నిజంగా కాంగ్రెస్‌లో చేరి ఎంపిగా పోటిచేస్తారా? లేక తెలుగుదేశం నుంచి కాంగ్రెస్ తెలుగుదేశం మైత్రితో పోటిచేస్తారా?టిఆర్‌యస్‌తో ఎన్నికల పొత్తు పెట్టుకుని తెలుగుదేశం నుంచి ఖమ్మం టిక్కెట్ ఆశిస్తున్నారా? అనేది చర్చనీయాంశంగా మారింది. అధినేత చంద్రబాబు ఇటీవల తెలంగాణ తెలుగుతమ్ముళ్ళతో జరిపిన సమావేశంలో పార్టీ పరిస్థితి రాజకీయ సమీకరణల గురించి సుదర్ఘీంగా చర్చించారు. అందులో కూడా ఆయన ప్రత్యేకంగా ఫలానా పార్టీతో కలుస్తున్నామని చెప్పకుండా ఎన్నికల్లో పొత్తు ఉంటుంది. మీరు ఆధైర్య పడకండి పొత్తుల గురించి నాకు వదిలేయండి అన్నట్లు సమాచారం. దీంతో ఎవరికి వారు పొత్తులపై గుసగుస లాడుకుంటున్నారు. నామా లాంటి సీనియర్లు తమ రాజకీయభవిష్యత్‌పై వ్యూహత్మకంగా అడుగులు వేస్తున్నారు. గతంలో మూడు సార్లు ఖమ్మం పార్లమెంట్‌కు పోటిచేసిన నామా ఒక సారి విజయం సాధించారు. తెలంగాణ రాష్ట్ర వీడిపోయిన తరువాత జరుగుతున్న మొదటి ఎన్నికలు అయినందున ఈ సారి ఎన్నికల్లో రాజకీయసమీకరణలు మారనున్నాయనే సంకేతాలు అందుతున్నాయి.తెలంగాణలో తెలుగుదేశం నుంచి గెలిచిన 13 ఎమ్మెల్యేలు, ఒక ఎంపి పార్టీ మారారు. అనేక మంది మాజీలు సైతం అధికార పార్టీలో చేరిపోయారు. నామ మాత్రం తెలుగుదేశంలోనే కొనసాగుతున్నారు. ఆయనకు టిఆర్‌యస్‌లోకి రమ్మని 2014లోనే ఆఫర్ వచ్చినట్లు విశ్వసనీయసమాచారం. అయితే తెలుగుదేశం నుంచి మరో పార్టీలోకి చేరటం ఇష్టలేక పోవటం అధినేత చంద్రబాబుతో ఉన్న సంబంధాలు ఆయన్ను టిడిపి నుంచి బయటకు రాకుండా చేశాయి. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యునిగా కొనసాగుతున్న నామ తన రాజకీయభవిష్యత్‌పై ఆలోచనలో పడ్డారు. అయితే దేశంను వీడి వేరే పార్టీలో చేరాలని ఆయనపై వత్తిడి వస్తున్నప్పటికి అందుకు ఆయన నిరాకరిస్తు వస్తున్నారు. మొదటి నుంచి తెలుగుదేశంలో ఉండి తీరా పదవులకోసం పార్టీ మారారనే ఆపవాదు మూట కట్టుకోవాల్సి వస్తుందనే అభిప్రాయంతో ఆయన ఉన్నారు. ఆయనకు పార్టీ పదవి తప్ప ఏలాంటి ప్రజాప్రతినిధిగా లేనందున ఇబ్బందులు ఉండవని, ఆపవాదు మూట కట్టుకోవల్సిన అవసరం ఉండదని ఆయన హితులు , సన్నిహితులు చెబుతున్నారు. అనేక మంది ఆయన్ను నేరుగా కలిసి లేదా పోన్ల ద్వారా కాంగ్రెస్‌లో చేరమని సలహ ఇస్తున్నట్లు తెలుస్తుంది. దీంతో ఆలోచనలో పడ్డ ఆయన చంద్రబాబుతో స్నేహమా? రాజకీయభవిషత్ అనేది తేల్చుకోలేకుండా ఉన్నారు. ఆయన చేరితే ఖమ్మంజిల్లాలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోనే కమ్మ సామాజికవర్గంలో మార్పు వస్తుందని హైద్రాబాద్‌లో ఉన్న ఆంధ్రకు చెందిన కమ్మసామాజిక వర్గం వారిలో కూడా మార్పు వచ్చే ఆవకాశం ఉందనే అభిప్రాయాలు ఉన్నాయి. పారిశ్రామిక వేత్తగా, రాజకీయనాయకుడిగా ఆయనకు మంచి పేరు గుర్తింపు ఉంది. కమ్మ సామాజిక వర్గం ఓట్లు 25 నుంచి 30 నియోజకవర్గాల్లో గెలుపోటములను నిర్ణయించగలిగే సత్తా ఉంది. అంతే కాకుండా రాజకీయాల్లోనూ పారిశ్రామికంగాను , బుల్లి తెర, వెండి తెరమీద వారి అధిపత్య ఉంది. వ్యవసాయరంగంలోనూ వారు కీలకంగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యేకించి కాంగ్రెస్ పార్టీకి ఆలోటు ఉంది. కాంగ్రెస్‌లో రేణుకాచౌదరి ఉన్నప్పటికి ఆమెను పెద్దగా పట్టించుకోని పరిస్థితి ఉందనే అభిప్రాయాలు ఉన్నాయి. నామకు రాజకీయాల్లో అవినీతి మరక లేదు. పైగా తన ట్రస్టు ద్వారా అనేక సామాజికసేవ కార్యక్రమాలు చేస్తుంటారనే పేరుంది. ప్రత్యేకించి ఖమ్మం జిల్లాలో ఆయన ఏపార్టీలో చేరినా దానికి మంచి ఊపు రావటం ఖాయం అనే అభిప్రాయాలు ఉన్నాయి. అయితే తెలుగుదేశాన్ని వీడి వేరే పార్టీలో చేరేందుకు అంతగా ఇష్టపడని నామ కార్యకర్తల కోసం ఏదైనా చేయాలనే పట్టుదలతో ఉన్నారు. ఆ ఒక్క మైనస్ పాయింట్ తప్ప ఆయన పార్టీ మారేందుకు సిద్దంగా లేరని తెలుస్తుంది. అయితే రానున్న ఎన్నికల కోసం ఆయన ప్రణాళికలు రూపొందించుకుంటున్నారనేది నిర్వివాదాంశం. అందులో భాగంగానే ఇటీవల జిల్లాలో తరుచు పర్యటిస్తూ కార్యకర్తలను పరామర్శిస్తున్నారు. పార్టీ మీటింగ్‌లకు హాజరౌతున్నారు. మీడియా నామ పార్టీ మార్పుపై వస్తున్న వార్తలు గురించి అడిగితే సమాధానం దాటవేయటంపైనే సందేహలు ఉన్నాయి. ఆయన పార్టీ మార్పు గురించి దాదాపు అన్ని పత్రికల్లోనూ, టివి చానళ్ళలోనూ వార్తలు వచ్చాయి. ఆయన దానిపై ఏలాంటి స్పందన ఆయన వ్యక్తం చేయలేదు. దీంతో నామా పార్టీ మార్పు ఖాయంమనే అభిప్రాయాలు జోరుగా సాగుతూనే ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో అనేక మంది తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఆయన నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. నామ పార్టీ మారితే అనేక మంది టిడిపికి గుడ్‌బై చెప్పే ఆవకాశం ఉంది. ఏది ఏమైనా నామా మాత్ర రానున్నెఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ బరిలో అభ్యర్దిగా నిలవటం ఖాయం ఏపార్టీ అని మాత్రం ఇప్పుడు అడగద్దు సస్పెన్సు.

కొత్త నాటకం ఆడుతున్న కేసిఆర్



● ఓటమి భయంతోనే కొత్త ఫ్రంట్ ● రాష్టానికి కేసిఆర్ చేసింది శూన్యం ● ధనిక రాష్ట్రం అని చెప్తాడు ప్రజలపై అప్ప లభారం మోపుతాడు ● అన్నదాతలపై అక్రమకేసులు బనాయిస్తాడు ● ఎన్నికల తరువాత వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే ● కెసిఆర్ వైపల్యాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి ● కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతన్నలకు 2లక్షల రుణమాఫి ● ప్రజా చైతన్యయాత్రలో టిపిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



(కరీంనగర్-సూర్యప్రతినిధి): కేసిఆర్ ఫ్రంట్ పేరుతో కొత్త నాటకం ప్రారంభించారని తెలంగాణ ప్రదేష్ కాంగ్రెస్ కమిటి రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రజాచైతన్య యాత్ర జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి పట్టణానికి చేరుకుంది. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే కొత్త నాటకం ప్రారంభించారన్నారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు కేసిఆర్‌కు మద్దతు ఇవ్వక పోతే ఆ ప్రభుత్వాలపై దుమ్మెత్తి పోయడం ఆయనకు ఆనవాయితిగా మారిందన్నారు. తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుకుంటే ఉమ్మడి ఆంధ్రప్రదేష్‌లో ఉన్న కాంగ్రెస్ వాదులమంతా కాంగ్రెస్ ఆధినేత్రి సోనియాగాంధిని ఒప్పించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించామని గుర్తు చేశారు. కేసిఆర్ చేసిన ఉద్యమం ఆయన లబ్ది కోసమేనని, ఎన్నడు కూడా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాడలని కృత నిశ్చయంతో ఉద్యమం చేయలేదని విమర్శించారు. ఉద్యమ సమయంలో కోట్లాది రూపాయాలను కూడ గట్టారని ఆరోపించారు. సోనియాగాంధీ తెలంగాణ ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటును ప్రక టించిన వెంటనే కేసిఆర్ కుటుంబం సోనియాగాంధీని కలిసి తమకు రుణపడి ఉంటామని, తమకు అధికారం ముఖ్యం కాదని తెలిపిన మాటలు ప్రస్తుతం కేసిఆర్ మర్చిపోయారని అన్నారు. మాటల గారడి కేసిఆర్‌ను తెలంగాణ ప్రజలు ఇకనుండి నమ్మ పోరన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న కాలంలో అన్నదాతల కష్టసుఖాలను పాలుపంచుకున్నాయని తెలిపారు. కేసిఆర్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతన్నలకు సంకెల్లు వేశారని తెలిపారు. తెరాస ప్రభుత్వం రాష్ట్రానికి చేసింది ఏమి లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రపంచ దేశాల్లోనే ధనిక రాష్ట్రం అని చెపుతున్న కేసిఆర్ ప్రజలపై ఎంత అప్పులు వేస్తున్నాడో లెక్కలు చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ వ్యక్తికి కేసిఆర్ ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూరడం లేదని అన్నారు. కాని కేసిఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం అన్ని పథకాల ద్వారా వచ్చే కమిషన్‌లతో కోట్లాది రూపాయలను కూడగట్టుకున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఒడి పోతామన్న ముందస్తు సమాచారంతోనే రాష్ట్రంలో, దేశంలో ఫ్రంట్ పేరుతో గారడి చేస్తున్నారని తెలిపారు. ప్రజలను మరో సారి మోసం చేసి తన కుమారున్ని ముఖ్యమంత్రి చేయాలన్న సంకల్పంతోనే ముందుకు సాగుతున్నారని జోస్యం చెప్పారు. కేసిఆర్ ఎన్ని ఎత్తుగడలు వేసిన ప్రజలు నమ్మపోరని అన్నారు. కేసిఆర్ వైపల్యాలే రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌ను గద్దె నెక్కిస్తాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతలు తీసుకున్న రెండు లక్షల రుణాలను మాఫి చేస్తామని హామి ఇచ్చారు. హన్మంతురావు మాట్లాడుతు కేసిఆర్ మాయలమారటి అని ప్రజలను మాయ చేయడంలో దిట్ట అని అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రారంభించిన ప్రాజెక్టులనే రి డిజైన్ చేసి కమిషన్‌ల డబ్బులను వెనుకేసుకొని, కొత్తగా తామే ప్రాజెక్టులు కడుతున్నామని అన్న దీమాలో కేసిఆర్ ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రజలు ఏ ప్రభుత్వంలో సంక్షేమం జరిగిందో ఆలోచిస్తున్నారని తెలిపారు. కొత్తగా రైతు సమితిల పేరుతో వారి కార్యకర్తలకు ఒక హోదాను కలిపించారే తప్ప ఆయన అన్నదాతలకు చేసింది ఏమి లేదని అన్నారు. రాష్ట్రంలో ఒటమి భయంతోనే కొత్త ఫ్రంట్ ఏర్పాటు కోసం కేసిఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శిస్తున్నారు. రాష్ట్రంలో కేసిఆర్ చేసింది ఏమిటని, కేంద్రంలో ఆయన చేసేదే ఏమిటని ప్రశ్నించారు. ఇక్కడ చేసింది శూన్యం అక్కడికి వెల్లి ఆయన చేసే ఘన కార్యం ఏమిటన్నారు. ఈ మాటల మాయల పకీరును ఓ గుహలోకి పంపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ యాత్రలో సిఎల్పి ఉప పక్ష నేతా తాటిపత్రి జీవన్‌రెడ్డి, మాజి మంత్రి షబ్బీర్ ఆలీ, పొన్నం ప్రభాకర్, కటుకం మృత్యుంజయం, సత్యనారాయణ,కొమిరెడ్డి రాములు, రాష్ట్ర, వివిద జిల్లాల నాయకులు, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

బయట పడ్డ విబేధాలు: ప్రజా చైతన్యయాత్ర బస్సుకు జగిత్యాల జిల్లాలోని గండిహన్మండ్ల వద్ద జాతీయ రహదారిపై స్వాగతం పలికే క్రమంలో కాంగ్రెస్ పార్టీలోని విభేదాలుబయట పడ్డాయి. కొమిరెడ్డి రాములు వర్గీయులు జంగిలి సునిత-వెంకట్ వర్గీయుల మధ్య కొంత సేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. కోరుట్ల నియోజకవర్గంలో కొంత కాలంగా ఈ రెండు వర్గాల మధ్య విఎబేధాలు ప్రారంభం అయ్యాయి. జెఎన్ వెంకట్ కాంగ్రెస్ పార్టీలోని రాష్ట్ర నేతాలతో నేరుగా సంబంధాలు ఉండడంతో ఆయన కూడా ఒక వర్గాన్ని కాపాడుకుంటు వస్తున్నారు.

సీఎం పదవిని తనయుడికి కట్టబెట్టేందుకే



మహబూబాబాద్: సీఎం పదవిని తనయుడికి కట్టబెట్టేందుకే.. కేంద్ర రాజకీయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ హడావిడి చేస్తున్నారని తెలంగాణ జేఏసీ ఛైర్మన్ కోదండరాం విమర్శించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాలుగేళ్లుగా రైతులకు ఏసాయమూ చేయని కేసీఆర్.. దేశంలోని రైతులు ఆందోళనగా ఉన్నారనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పనులను కమీషన్ కోసమే చేస్తున్నారని, చిత్తశుద్ధి ఉంటే విచారణ జరపాలని కోదండరాం డిమాండ్ చేశారు.

విభజన హామీలను సాధించడమే లక్ష్యం

టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



విజయవాడ, సూర్య బ్యూరో : ప్రత్యేక హోదా తో పాటు విభజన హామీల్లో ఉన్న 18 అంశాల్లో వాటిని సాధించటం టీడీపీ లక్ష్యమని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. సీఎం నాయకత్వంలో రాజీ లేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ తమ ఎంపీలు అవిశ్రాంతంగా పోరాటం చేస్తున్నారని, సీఎం, మోడీకి 118 పేజీల ప్రతులను అన్ని జాతీయ పార్టీలకు, ఎంపీలకు లేఖలు రాస్తారన్నారు. గత 3 సంవత్సరాలుగా సీఎం విభజన హామీల విషయంలో గట్టిగా వత్తిడి తెచ్చారు. అదే విధంగా ఇప్పుడు కూడా వత్తిడి తెస్తామన్నారు. ప్రతిపక్షానికి హోదా విషయంలో చిత్త శుద్ధి లేదన్నారు. ప్రతిపక్ష పార్టీ ఒక్క హోదా తప్ప మిగిలిన 18 హామీల గురించి మాట్లాడలేదన్నారు. మీరు కేస్‌లకు బయపడి అవినీతి సంపాదన కాపాడుకోవడం కోసం మోడీకి వ్యతిరేకంగా మాట్లాడరన్నారు. బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్‌రాజు వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, బీజేపీ నాయకులకు దమ్ముంటే కేంద్రం మీద వత్తిడి తెచ్చి రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆలోచించాలని హితవు పలికారు.

టీడీపీలో గూండాలకు, రౌడీలకే పదవులు

బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



వెలగపూడి, సూర్య బ్యూరో : బీజేపీ శాసనసభా పక్ష నేత విష్ణుకుమార్ రాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. టీడీపీలో గుండాలకు, రౌడీలకు మ్రామే పదవులు ఇస్తున్నారని ఆయన విమర్శించారు. రూ.5 లక్షలు ఇస్తే హత్య చేసేవారిని ప్రోత్సహిసు న్నారని విష్ణుకుమార్ రాజు మంగళవారమిక్కడ అన్నారు. ఆయన మంగళవారం అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ 'రూ.10 లక్షలను ఇస్తే నన్ను కూడా చంపేస్తారు. టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ హుందాగా నిరసన చేస్తే బాగుండేది. మోదీ మెడలు వంచినట్లు ఆయన నిరసన తెలిపారు. రౌడీలను అద్దెకు తెచ్చి టీడీపీ ధర్నాలు చేయిస్తోంది. హత్యకేసులో నేరస్తుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా నిరసన చేయడమా? అటువంటి వారికి నగర ఉపాధ్యక్ష పదవి ఎలా ఇచ్చారు. పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే సహించం. గవర్నర్ ప్రసంగానికి ఎమ్మెల్యే డుమ్మా కొట్టి ప్రధానిపై నీచంగా నిరసన చేయాల్సిన అవసరం ఏమొచ్చింది. మోదీపై నిరసన చేపట్టిన వారిని అరెస్ట్ చేయాలి. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌పై ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలి. వారిపై కేసులు నమోదు చేయాలి. ఇటువంటి వ్యక్తులు ఉన్న టీడీపీ చాలా దారుణంగా ఉంది. మేము నోరు విప్పతే టీడీపీ బండారం బయటపడుతుంది. మిత్ర ధర్మాన్ని పాటిస్తున్నాం కాబట్టే సంయమనంతో ఉన్నాం. మేము నోరు తెరిస్తే చాలా చెప్పాల్సి ఉంటుంది' అని ధ్వజమెత్తారు.

మూడో స్థానింపై టీడీపీ కన్ను?

రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వేడి
శిబిరం నిర్వహణ యోచనలో వైసీపీ



(వెలగపూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి): రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో మరోసారి రాజకీయ వేడి మొదలైంది. ఈ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి ముగ్గురికి అవకాశం ఉంది. శాసనసభ్యుల సంఖ్యాబలం ఆధారంగా టీడీపీకు రెండు, వైసీపీకు ఒక స్థానం దక్కే అవకాశం ఉంది. ఈ మేరకు వైసీపీ తన అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేరును ప్రకటించేసింది. ప్రభాకర్‌రెడ్డి ఇప్పటికే వైసీపీ ఎమ్మెల్యేలతో రాజ్యసభ ఎన్నికలపై మంతనాలు ప్రారంభించారన్న ప్రచారం సాగుతోంది. మరోవైపు టీడీపీకు దక్కే రెండు స్థానాలతోపాటు మూడో అభ్యర్థిని బరిలోకి దించే అవకాశం ఉందన్న చర్చ కొనసాగుతోంది. దీనిపై టీడీపీ తుది నిర్ణయం తీసుకోనప్పటికీ ఒకవేళ టీడీపీ మూడో అభ్యర్థిని పోటీకి పెడితే వైకాపా తన ఎమ్మెల్యేలతో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యేలు జారిపోకుండా చూసుకునేందుకే శిబిరం ఆలోచనలో వైసీపీ ఉన్నట్లు చెబుతున్నారు.

సకల ఉద్యోగుల మహాసభ పోస్టర్ విడుదల

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: సకల ఉద్యోగుల మహాసభ పోస్టర్‌ను ఉద్యోగ జేఏసీ నాయకులు కారం రవీందర్ రెడ్డి, మమత, చంద్రశేఖర్ గౌడ్ మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కారం రవీంద్రరెడ్డి మాట్లా డుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 11వ పీఆర్సీని నియమించాలని, ఉద్యోగుల బదిలీలు చేపట్టాలని, ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఏపీలో పనిచేస్తున్న 1200మంది ఉద్యోగులను తెలంగాణకు తీసుకురావాలని కారం రవీంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్

8న సభలో ప్రవేశపెట్టనున్న వ్యవసాయ శాఖా మంత్రి సోమిరెడ్డి



విజయవాడ, సూర్య బ్యూరో : అసెంబ్లీ సమావేశాల్లో ఈ ఏడాది కూడా వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇది టీడీపీ అధికారంలోకి వచ్చాక పెట్టే అయిదో బడ్జెట్ అవుతుంది. దేశం మొత్తం మీద ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ పెడుతున్నారు. గత నాలుగు బడ్జెట్లను అప్పటి వ్యవసాయ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సభలో ప్రవేశపెట్టగా ఈ ఏడాది వ్యవసాయ, ఉద్యానశాఖమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి అవకాశం దక్కింది. 2017-18 బడ్జెట్లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.18,214కోట్లు కేటాయించారు. ఇందులో ఉపాధిహామీ అనుసంధానంతో చేపట్టే నీరు-ప్రగతి, పశుగ్రాస క్షేత్రాలు, పొలం గట్లపై మొక్కల పెంపకం తదితర పథకాలకు రూ.6,040కోట్లు ఇచ్చారు. మూడో విడత రుణ ఉపశమన పథకానికి రూ.3,600కోట్లు, 16.39లక్షల ఉచిత వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లకు రూ.3,300కోట్లు కేటాయించారు. ఈ ఏడాది 20శాతం కేటాయింపులు పెంచాలని వ్యవసాయ, అనుబంధ శాఖలు ప్రతిపాదించాయి. ఆర్థికశాఖ ఎంతమేర పెంచుతుందనేది తేలాల్సి ఉంది.

మార్కెట్ స్థిరీకరణ నిధి రూ.300కోట్లు పైనే..: వ్యవసాయ, అనుబంధ రంగాల్లో యాంత్రీకరణకు పెద్దపీట వేసే అవకాశం ఉంది. పంట ఉత్పత్తుల కొనుగోలుకు మార్కెట్ స్థిరీకరణ నిధి కేటాయింపు ఈ ఏడాది బడ్జెట్లో సాకారం అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. తెలుగుదేశం ఎన్నికల ప్రణాళికలోనూ ఈ అంశం ఉంది. దీనికి రూ.500కోట్లు కేటాయించాలని మార్కెటింగ్‌శాఖ ప్రతిపాదించింది.

చౌక దుకాణాల్లో ఉగాది కానుక

కంది, పచ్చిసెనగపప్పు కిలో రూ.40 చొప్పున విక్రయం

విజయవాడ, సూర్య బ్యూరో : చౌకధరల దుకాణాల ద్వారా తెలువు రంగు కార్డుదారులకు ఈ నెలలో ఉగాది కానుకగా కందిపప్పు, పచ్చి సెనగపప్పు అందించనున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డుదారులకు పండగకు ముందుగానే పంపిణీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్కో కార్డుదారునికి కిలో రూ.40 చొప్పున పంపిణీ చేస్తారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం కార్డుదారులకు రేషన్ దుకాణాల ద్వారా బియ్యం, పంచదారతో పాటు కందిపప్పు సరఫరా చేసింది. టీడీపీ అధికారంలోకి వచ్చాక కార్డుదారులకు ఇచ్చే ధరకు ప్రయివేటు మార్కెట్‌లో ధరకు భారీ వ్యత్యాసం ఉండటంతో 2015 డిసెంబరు నుంచి కందిపప్పు సరఫరా నిలిపివేశారు. తాజాగా ఉగాది కానుకగా కందిపప్పు, పచ్చి శనగపప్పు అందించాలని సర్కారు నిర్ణయించింది. ప్రయివేటు మార్కెట్‌లో కందిపప్పు రూ.60 నుంచి రూ.75 వరకు, పచ్చిసెనగపప్పు రూ.55 నుంచి రూ.60 వరకు ఉంది. చౌకధరల దుకాణాల ద్వారా కందిపప్పుపై రూ.20 నుంచి రూ.25 వరకు, పచ్చిసెనగపప్పుపై రూ.15 నుంచి రూ.20 వరకు కార్డుదారులకు రాయితీ అందించనుంది. జిల్లాలో 2,250 చౌక ధరల దుకాణాలుండగా 12,60,594 మంది రేషన్ కార్డుదారులు ఉన్నారు. వీరికి ఇచ్చేందుకు కందిపప్పు, పచ్చిసెనగపప్పు వేర్వేరుగా 12.60 లక్షల కిలోలు అవసరం ఉంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు రెండు రకాల పప్పులను మండల స్థాయి నిల్వ కేంద్రాలకు (ఎంఎల్ఎస్ పాయింట్) తరలిస్తున్నారు. రేషన్ డీలర్లు రెండు రకాల పప్పులకు తక్షణమే డీడీలు తీయాల్సి ఉంది. మంగళవారం నుంచి ఎంఎల్ఎస్ పాయింట్‌ల ద్వారా చౌకధరల దుకాణాలకు పప్పులు సరఫరా చేయాల్సి ఉంది. కందిపప్పు, పచ్చి శనగపప్పు సరఫరా చేయడం ద్వారా జిల్లా నుంచి ప్రభుత్వంపై సుమారు రూ.5 కోట్లు వరకు అదనపు భారం పడనుంది. కంది పప్పు, పచ్చి పప్పు కోసం రేషన్‌డీలర్లు ప్రభుత్వానికి కిలోకి రూ.39.45 చొప్పున డీడీలు తీయాలి.



హోదా కోసం పోరాటం కొనసాగించండి

- అణగారిన వర్గాల కోసం కృషి
- దళిత సంక్షేమం - అభివద్ధి, ప్రీ బడ్జెట్ సమావేశం
- ఎంపీలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్



(అమరావతిసూర్య ప్రధాన ప్రతినిధి) : టీడీపీ ఎంపీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. విభజన హామీలపై కేంద్రమంత్రి అరుణ్‌జైట్లీతో జరిగిన చర్చలపై టీడీపీ అసంతప్తి వ్యక్తం చేసింది. పార్లమెంట్ లోపల, వెలుపల పోరాటం కొనసాగించాలని నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో చలసాని ఆధ్వర్యంలో జరిగే పోరాటానికి టీడీపీ మద్దతు తెలపాలని నిర్ణయించింది. దేశవ్యాప్తంగా ప్రాంతీయ, జాతీయ పార్టీల నేతలకు చంద్రబాబు పేరుతో ఉన్న లేఖలు అందజేయాలని, అవసరమైతే పార్టీల నేతలతో నేరుగా మాట్లాడాలని చంద్రబాబు నిర్ణయించారు. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం అన్యాయం చేస్తోందన్న భావన ఎంపీల్లో ఉందన్నారు. అరుణ్ జైట్లీతో సమావేశంలో ఈఏపీలు మినహా పారిశ్రామిక రాయితీల గురించి మాట్లాడలేదన్న టెలికాన్ఫరెన్స్ ఎంపి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

దళిత, గిరిజన, వెనకబడిన, అణగారిన వర్గాల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం అహర్నిశలు క షి చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఉండవల్లిలో ప్రజాదర్బార్ లో నిర్వహించిన దళిత సంక్షేమం-అభివద్ధి, ప్రీ బడ్జెట్ సమావేశంలో సీఎం చంద్రబాబు ముఖ్యప్రసంగం చేశారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకట్రావ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దళిత మంత్రులు నక్కా ఆనందబాబు, జవహర్, నేతలు జూపూడి ప్రభాకర్, వర్ల రామయ్య, దళిత శాసనసభ్యులు పాల్గొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నరేళ్లలో ఎన్నో అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికిందని గుర్తు చేశారు. అయినా అన్ని వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం రానున్న బడ్జెట్ లో ఇంకా ఏవిధమైన కార్యక్రమాలు, పథకాలు, మరింత మెరుగ్గా అమలు చేయవచ్చో సలహాలు, సూచనలు స్వీకరించడానికి గాను ఈ సమావేశం నిర్వహించామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దళిత, గిరిజన సంఘాల నేతలు ఎమ్మార్పీఎస్ , మాలమహానాడు, కొంతమంది ఫాస్టర్లు హాజరై ఇచ్చిన సూచనలు, సలహాలు అమలు చేయడానికి శాయశక్తులా క షి చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. విభజన సమస్యలు, ఆర్థిక లోటు కారణంగా కేంద్రం నుంచి నిధులు రావడంలో ఆలస్యమవుతున్నా తమ ప్రభుత్వం శక్తివంచన లేకుండా సంక్షేమ కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. దళిత నేతలు, సంఘాలు ఇచ్చే సూచనలు వీలైనంతలో అమలుకు ప్రయత్నిస్తామన్నారు. అన్ని వర్గాల అభిరాయాలు తీసుకుని బడ్జెట్‌లో ఆయా వర్గాల మనోభావాలు ప్రకారం నడుచుకోడానికి, సంక్షేమ పథకాల ద్వారా నెరవేరేలా తోడ్పడతామన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు దుయ్యబట్టారు. కేంద్రప్రభుత్వం నుంచి ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి నిధులు రాకుండా అడ్డుపడ్డారన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను అవుటర్ రింగ్ రోడ్ల, హుస్సేన్ సాగర్ పక్షాళన అంటూ దారి మళ్లించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇతరులకు రిజర్వేషన్లు కల్పించినా ఎస్టీలకు అమలు చేస్తున్న ఆరు శాతం రిజర్వేషన్లకు ఎటువంటి ఢోకా ఉండదని భరోసా ఇచ్చారు. అవసరమైతే ఎస్సీ, ఎస్టీలకు మరిన్ని మెరుగైన పథకాలకు, సంక్షేమ కార్యక్రమాల అమలుకు చొరవ తీసుకుంటామన్నారు. ఎస్సీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతిభావంతులైన 100, 200 మంది వీలయితే వేయి కి కూడా రుణాలిచ్చి పారిశ్రామికులుగా తీర్చిదిద్దుతామన్నారు. ఇప్పటికే నోవా, ట్రాక్టరులు, ప్రొక్లైనర్ల, జేసీబీలు అందించి స్వశక్తితో బతికే విధంగా అండగా నిలుస్తున్నామన్నారు. విజయం ఎక్కడ ఉంటుందో ఆలోచనలు అక్కడ ఉంటాయని, ధైర్యంగా ముందుకు వచ్చే ప్రతి ఒక్క వ్యక్తికి ఉపాధి, ఉద్యోగ భద్రతా కల్పిస్తామన్నారు. సంక్షేమ కార్యక్రమాల్లో 90 శాతం ఏసీ, ఎస్టీలకే కేటాయించడంలో తమ ప్రభుత్వ చిత్తశుద్ధిని గమనించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు రాష్ట్రంలో ఒక పద్ధతి ప్రకారం అమలు చేస్తున్న ఘనతమ్రామే కాకుండా దేశానికి దిక్సూచి గా నిలుస్తుమన్నారు. రేషన్ షాపుల్లో అయిదు కిలోల బియ్యం, పంచదార, కందిపప్పు అందిస్తున్నామన్నారు.

అన్ని పార్టీలు తీర్మానం చేయాలి

ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్



అమరావతి, సూర్య బ్యూరో : రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలకు ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవర ప్రసాద్ ఓ ప్రత్యేక వినతి చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం క షి చేస్తున్న వ్యక్తి చంద్రబాబు అని, కాంగ్రెస్, వైసీపీ, సీపీఎం, సీపీఐ అన్ని పార్టీలు ఒక తీర్మానం చేసి చంద్రబాబుకి అధికారం ఇవ్వాలని అప్పుడే కేంద్రం దిగి వస్తుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న సమస్య ప్రధానమైనదని, అన్ని పార్టీలు చంద్రబాబుకు నాయకత్వం అప్పజెప్పి కలసి నడవాలని కోరుతున్నానని స్పష్టం చేశారు.

అఖిలపక్షం ఏర్పాటు చేయాలి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహ రెడ్డి



అమరావతి, సూర్య బ్యూరో : స్పెషల్ స్టేటస్, స్పెషల్ ప్యాకేజి, విశాఖ రైల్వే జోన్ వంటివి అమలుకు నోచుకోలేదని, తక్షణం సీఎం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహ రెడ్డి అన్నారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ విభజన హామీలు ఏమున్నాయనేదానిపై రాష్ట్ర ప్రభుత్వం ముందుండి నడిపించాలన్నారు. ఇచ్చినటువంటి హామీల్లో ఎటువంటి పురోగతి లేదన్నారు. గాలి ముద్దు కష్ణమానాయుడు మతి పై ఆయన సంతాపాన్ని తెలియజేశారు. నగరిలోని డిగ్రీ కళాశాలకు, జలాశయానికి ఆయన పేరు పెట్టాలని సూచించారు.

హామీల అమలులో ఇంత జాప్యమా


టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్



వెలగపూడి, సూర్య బ్యూరో : విభజన హామీలు గత నాలుగు సంవత్సరాలుగా చేస్తాం, చూస్తామని చెప్పి చేయక పోవడం అన్యాయమని టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ అన్నారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ రైల్వే జోన్ విషయానికి వస్తే ఫ్యాబ్రికేషన్ చట్టం అవసరం లేదని, ఆఖరి క్షణం వరకు ఈదేశానికి, రాష్ట్రానికి సేవ చేయడానికి ముందుటానన్నారు. ఉద్యమంలో ముందుండే వారిని ముద్దాయి అంటారని, విష్ణు కుమార్‌రాజు మాట్లాడే ముందు అన్నీ తెలుసుకుని మాట్లాడాలన్నారు. 2019 నాటికి మీరుంటారనే నమ్మకం లేదని, చంద్రబాబు 29 సార్లు ఢిల్లీ వెళ్లినా దొరకని మోడీ అపాయింట్‌మెంట్ ఏ1 జగనికి, ఏ2 విజయసాయిరెడ్డికి అపాయింట్‌మెంట్ దొరికిందన్నారు. ప్రధానమంత్రిని విమర్శించడం లేదని, గుర్తు చేస్తున్నామని, భారత రాజ్యాంగాన్ని టీడీపీ గౌరవిస్తుందన్నారు.

నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న




వెలగపూడి, సూర్య బ్యూరో : దయచేసి సోము వీర్రాజు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిదని ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న హితవు పలికారు. సోము వీర్రాజు రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా మాట్లాడటం లేదన్నారు. చంద్రబాబు రాష్ట్రాన్ని మెరుగైన సంక్షేమ పథకాలు ద్వారా నడిపిస్తున్నారన్నారు. సోము వీర్రాజు గాడిదపాలు గూర్చి మాట్లాడారు. మీరు నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. ఇష్టానుసారం మాట్లాడడం సరికాదన్నారు. బీజేపీ నాయకులు మీరు ఇలా అడ్డు అదుపూ లేకుండా మాట్లాడితే సరికాదన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారు అలా మాట్లాడటము సరికాదు. గాడిద పాలు అని మాట్లాడుతున్న మీ విధానాలు ఏమిటని ప్రశ్నించారు.

'ఉషాకిరణ్మయి' మృతి పట్ల సంతాపం



విజయవాడ, సూర్య బ్యూరో : సమాచార పౌరసంబంధాల శాఖ విజయవాడ రాష్ట్ర సమాచార కేంద్రంలో పొరుగుసేవలు (ఔట్‌సోర్సింగ్) విధానంలో డి.టి.పి ఆపరేటర్‌గా పనిచేస్తూ ఆనారోగ్యంతో మృతి చెందిన సోము ఉషాకిరణ్మయి (38)కి సమాచార శాఖ అధికారులు, సిబ్బంది కన్నీటి వీడ్కోలు పలికి ఆమె మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వెలుబుచ్చి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. సమాచార పౌరసంబంధాల శాఖ నందు కమీషనర్ వారి కార్యాలయంలో 2014 జులై నుండి డి.టి.పి ఆపరేటర్‌గా పనిచేసిన ఉషాకిరణ్మయి 2015వ సంవత్సరం నుండి విజయవాడ రాష్ట్ర సమాచార కేంద్రంలో ఔట్‌సోర్సింగ్ విధానంపై సేవలు అందిస్తున్నారు. ఇటీవల ఆనారోగ్యానికి గురి అయిన ఆమె విజయవాడలోని ప్రైవేట్ వైద్య శాలలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందారు. ఆమె ఆకస్మిక మృతి పట్ల సమాచార శాఖ కమీషనర్ కార్యాలయం, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, రాష్ట్ర సహాయ సంచాలకులు, జిల్లా పౌరసంబంధాలాధి అధికారులు, సిబ్బంది తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఆమె ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

టీడీపీ ఎంపీల జోకర్ వేషాలు: ఎమ్మెల్సీ మాధవ్



అమరావతి, సూర్య బ్యూరో : టీడీపీ-బీజేపీ మధ్య మాటలయుద్ధం కొనసాగుతోంది. ఏపీ ప్రత్యేక హోదా కోసం టీడీపీ అనేక రకాలుగా నిరసన ప్రదర్శనలు దిగడం పట్ల బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మోదీని కించపరుస్తున్నారంటూ మండిపడుతున్నారు. తాజాగా పార్లమెంటులో టీడీపీ ఎంపీలు నిరసనల పట్ల బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటులో టీడీపీ ఎంపీలు జోకర్ వేషాలు వేస్తున్నారని విమర్శించారు. మోదీని టీడీపీ వాళ్లు అవమానిస్తున్నారని, ఇదేనా మిత్రధర్మం పాటించడమంటే అని ప్రశ్నించారు. టీడీపీ ఫేస్‌బుక్ పేజీలో ప్రధానిపై తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారని ఎమ్మెల్సీ మాధవ్ విరుచుకుపడ్డారు.

ఏపిఎంఎఫ్ డైరీని ఆవిష్కరించిన జాయింట్ పోలీస్ కమిషనర్



విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపి.ఎం.ఎఫ్) డైరీని మంగళవారం జాయింట్ పోలీస్ కమిషనర్ దాడి నాగేంద్రకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టల సమస్యలపై పోరాటం చేసేందుకు ఏపి.ఎం.ఎఫ్ ముందుండాలని, ఈ యూనియన్ అందరిలోనూ మంచి పేరు తెచ్చు కోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీ.ఎం.ఎఫ్ విశాఖ యూనియన్ సభ్యులు దొండా రమేష్, బంగారు అశోక్ కుమార్, కిషోర్, పల్లా రాజుబాబు, సత్య, అజయ కుమార్ బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు,

మార్చి 31లోగా కొత్త అక్రిడేషన్ కార్డులు


ఎపి సమాచార శాఖా మంత్రి కాల్వ శ్రీనివాస్



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఫిబ్రవరి 20న సమర్పించిన వినతిప్త్రం మేరకు జీవో నెంబర్ 96 ప్రకారం కొత్త అక్రిడేషన్ కార్డులు మార్చి 31లోగా ఇచ్చేందుకు మంత్రి కాల్వ శ్రీనివాస్ అంగీకరించారు. ఈ మేరకు సమాచార శాఖ కమిషనర్ వెంకటేశ్వర్లుకు మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో పలు జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులతో మంత్రి కాల్వ శ్రీనివాస్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎపిజెఎఫ్ తరవున ప్రధాన కార్యదర్శి పి.ఢిల్లీబాబు రెడ్డి, ఇస్కా రాజేష్ బాబు, వల్లూరు ప్రసాద్ కుమార్, ఏ శ్రీనివాసులు (గుంటూరు)హాజరయ్యారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ పాత నిబంధనల తోనే కొత్త అక్రిడేషన్స్ ఈ నెలలోనే ఇస్తారని, కొత్త నిబంధన ల ను పక్కన పెడుతున్నట్లు ప్రకటించారు. గహనిర్మాణంకు సంబంధించి మంత్రులు కాలువ శ్రీనివాసులు, నారాయణ, మీడియా సలహాదారులు పరకాల ప్రభాకర్ సభ్యులుగా కమిటీ మూడు రోజులలో ఏర్పాటు చేయనున్నారు. ఏప్రిల్ చివరినాటికి జర్నలిస్టలకు ఇళ్ళ నిర్మాణ ప్రక్రియ కార్యక్రమం ప్రారంభించే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. ఈ బడ్జెట్‌లో జర్నలిస్టల సంక్షేమం కోసం రూ. 200 కోట్లు నిధుల కేటాయించే అవకాశాలున్నట్లు సూచనప్రాయంగా తెలిపారు. మ తి చెందిన జర్నలిస్ట్ కుటుంబానికి ఇచ్చే పెన్షన్ 1,000 నుండి మూడు వేలకు పెంచుతామని, సాధారణ మతి చెందిన జర్నలిస్ట్ కుటుంబానికి రూ 3 లక్షల ఆర్థిక సహాయం అందించేందుకు ప్రయత్నిస్తామని స్పష్టం తెలిపారు.

ప్రాధాన్యతా ప్రాజెక్టులుగా మరో 21 ప్రాజెక్టులు

- రాష్ట్రంలో మొత్తం 50 ప్రాధాన్యతా సాగునీటి ప్రాజెక్టులు
- ఇప్పటికే 29 ప్రాజెక్టు పనులు ప్రారంభం
- వాటిలో 8 జాతికి అంకింతం
- మరో 10 ప్రారంభానికి సిద్ధం
- కొత్త ప్రాజెక్టులను ఏడాదిలో పూర్తి చేయాలని సీఎం ఆదేశం
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



వెలగపూడి, సూర్య బ్యూరో : రాష్ట్రంలో ప్రస్తుతం 29 ప్రాధాన్యతా ప్రాజెక్టు పనుల్లో 8 ప్రాజెక్టులను జాతికి అంకితంగా చేయగా, మిగిలిన 21 ప్రాజెక్టుల్లో 10 ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, ఇవే కాక మరో 21 కొత్త ప్రాధాన్యతా ప్రాజెక్టులుగా గుర్తించి, త్వరలో టెండర్లు పిలిచి, పనులు ప్రారంభిస్తామని ఎపి జలవనరుల శాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. సచివాలయంలో పోలవరం సహా ప్రాధాన్య ప్రాజెక్టుల పురోగతిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారన్నారు. ఇప్పటికే 29 ప్రాధాన్య ప్రాజెక్టులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరో 21 ప్రాజెక్టులను ఈ జాబితాలో చేర్చాలని అధికారులకు సూచించారని మంత్రి తెలిపారు. ఇప్పటికే చేపట్టిన 29 ప్రాధాన్య ప్రాజెక్టులలో 8 ప్రాజెక్టులను జాతికి అంకితం చేయగా, మిగిలిన 21 ప్రాజెక్టుల్లో 10 ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, మిగిలనవి పూర్తికావస్తున్నందున కొత్త ప్రాజెక్టులను వచ్చే ఏడాదిలోగా పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారని మంత్రి తెలిపారు.

కొత్త ప్రాధాన్యతా ప్రాజెక్టులివే

గోదావరి-పెన్నా అనుసంధానం మొదటి దశ, మహేంద్రతనయ, జీఎన్ఎస్ఎస్ రెండో దశ, వెలిగొండ 1, 2 సొరంగాలు, వైకుంఠపురం బ్యారేజ్, స్వర్ణముఖి-సోమశిల, మల్లెమడుగు, బాలాజీ రిజర్వాయర్, వేణుగోపాల్ సాగర్, హీరమండలం-ఇచ్ఛాపురం-సోంపేట, జీడిపల్లి-భైరవానితిప్ప, మూలపల్లి-కుప్పం, పాలేరు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, ఆల్తూరుపాడు సహా 21 పైగా ప్రాజెక్టులను ముఖ్యమంత్రి ప్రాధాన్య ప్రాజెక్టులో చేర్చాల్సిందిగా సూచించారన్నారు. వాటికి అంచనాలను తక్షణం రూపొందించి, ఏయే ప్రాజెక్టును ఎప్పటికల్లా పూర్తి చేయాలో లక్ష్యం నిర్దేశించుకుని, టెండర్లను త్వరితగతిన పిలవాలని చెప్పారు. తాజా జాబితాతో ప్రాధాన్య ప్రాజెక్టుల సంఖ్య 50కు చేరుకుందని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు.


వచ్చే వర్షాకాలం నాటికి తారకరామ, వెలిగొండ ప్రాజెక్టుల నీరు

అలాగే తారకరామ తీర్థ సాగరం, వెలిగొండ ప్రాజెక్టులను ఈ సీజన్‌కల్లా పూర్తి చేయాలని, ఈ ఏడాది వర్షాకాలం నాటికి నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయు అధికారులకు నిర్దేశించారని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. నాగావళి కాలువలు అభివ ద్ధి చేసి 110 ఏళ్లు కావస్తున్నందున వాటిపైనా దష్టి పెట్టాలని తెలిపారు. వచ్చే ఏడాది కల్లా రాష్ట్రంలో భూగర్భజలాలు కనీసం 15 మీటర్ల మేరకైనా ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. ఉద్యానవనాల సాగు విస్తీర్ణాన్ని గుర్తించాలని, రాష్ట్రంలో ఎంతవరకు తాగునీరు, సాగునీరు, పరిశ్రమలకు నీరు అవసరం ఉందో లెక్కలు తేల్చాలని చెప్పారు.

చురుగ్గా పోలవరం పనులు

పోలవరం ప్రాజెక్టులో వివిధ పనులకు సంబంధించి ఇంకా మిగిలి వున్న డిజైన్లను శరవేగంగా రూపొందించి, కేంద్రం నుంచి ఆమోదం పొందేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారని మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు తెలిపారు. డిజైన్ల రూపకల్పనకు, పర్యవేక్షణకు ప్రత్యేకంగా అధికారిని నియమించాలని చెప్పారు. 2018 జనవరి వరకు పోలవరం ప్రాజెక్టు కోసం రూ. 13,053.91 కోట్లు ఖర్చు చేయగా, జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన అనంతరం రూ. 7,918.04 కోట్లు ఖర్చు చేసినట్టు అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. ఇందులో ఈ ఏడాది ఫిబ్రవరి 9 వరకు కేంద్రం రూ. 4,932.26 కోట్లు కేంద్రం ఇచ్చిందని, మరో రూ. 3,103 కోట్లు ఇవ్వాల్సి ఉందని మంత్రి తెలిపారు. గడిచిన వారం రోజుల్లో 24 వేల క్యూబిక్ మీటర్ల మేర మట్టితవ్వకం పనులు చేపట్టగా, 11 వేల క్యూబిక్ మీటర్ల మేర స్పిల్ వే, స్టిల్లింగ్ బేసిన్ కాంక్రీట్ పనులు పూర్తి అయ్యాయని, డయాఫ్రమ్ వాల్ 7.6 మీటర్ల వరకు నిర్మాణం జరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారన్నారు. పోలవరం ప్రాజెక్టులో మొత్తంమీద 1115.59 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను ఇప్పటివరకు 777.54 లక్షల క్యూబిక్ మీటర్లు మేర తవ్వకం పనులు పూర్తయ్యాయన్నారు. స్పిల్ వే, స్టిల్లింగ్ బేసిన్, స్పిల్ చానల్‌కు సంబంధించి 35.14 లక్షల క్యూబిక్ మీటర్ల వరకు కాంక్రీట్ పనులు చేపట్టాల్సి వుండగా, ఇప్పటికి 5.4 లక్షల క్యూబిక్ మీటర్ల మేర పనులు పూర్తయ్యాయని, 1,427 మీటర్లు పొడవైన డయాఫ్రమ్ వాల్‌కు గానూ 1011.6 మీటర్ల వరకు నిర్మాణం పూర్తయ్యిందని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు.

'గాలి' ఏపీ శాసనమండలి నివాళి



వెలగపూడి, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సమావేశాలు మంగళవారం ప్రారం భమయ్యాయి. సభ మొదలైన వెంటనే దివంగత నేత గాలి ముద్దుకృష్ణమ నాయుడి మృతి పట్ల మండలి నివాళులర్పించింది. రాష్ట్రానికి ముద్దుకృష్ణ చేసిన సేవలను నేతలు కొనియాడారు. అనంతరం శాసన మండలి బుధవారానికి వాయిదా పడింది. దివం గత నేత గాలిముద్దుకృష్ణమకు ఏపీ శాసనమండలి మంగళవారం నివాళులర్పిం చింది. ముఖ్యమంత్రి గాలి ముద్దుకృష్ణమ సంతాప తీర్మానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లా డుతూ ముద్దుకష్ణమ మతి చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు ప్రజల మధ్య ఉండాలనుకునే వ్యక్తి ముద్దుకష్ణమ అని అన్నారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా, మూడుసార్లు మంత్రిగా పనిచేసినా నిరంతరం ప్రజా సేవ కోసం పరితపించేవారని చంద్రబాబు కొనియాడారు.

ప్లీనరీ ప్రణాళికలో జనసేనాని

- ప్రసంగానికి మెరుగులు దిద్దుతున్న పవన్
- పవన్ ప్లీనరీపైనే అందరి దష్టి
- 14న జనసేన సభ నిర్వహణకు భారీ ఏర్పాట్లు
- ఏఎన్‌యూ ఎదుట 14 ఎకరాల్లో బహిరంగసభ
- 13 జిల్లాల నుంచి జన సమీకరణలో నేతలు



(సూర్యఅమరావతి): గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట 14 ఎకరాల స్థలంలో మార్చి 14న జనసేన ప్లీనరీ సభ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. పార్టీ ప్లీనరీ తరహాలో నిర్వహించే ఈ సభకు 13 జిల్లాల నుంచి పెద్ద ఎత్తున జనం తర లివస్తారని భావిస్తున్నారు. ప్రాథమికంగా నాలుగు నుంచి ఐదులక్షల మందిని సమీకరించాలని జనసేన భావిస్తున్నట్లు సమాచారం. దీనికి సంబంధిన వ్యూహం ఇప్పటికే ఖరారుచేసి ఆచరణలో పెట్టినట్లు తెలుస్తోంది. సభా వేదికను భారీగా నిర్మించనున్నారు. 120 అడుగు ల పొడవు, 20 అడుగుల వెడల్పుతో వేదికను డిజైన్ చేశారు. ఒకే వేదిక కాకుండా దీనిని రెండు, మూడు భాగాలు నిర్మిస్తారని నాయకులు చెబుతున్నారు. వేదిక వెనుక బ్యాక్‌గ్రౌండ్లలో మ్రాం భారీ ఎల్ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేయనున్నారు. సభా వేదికపై ఎవరెవరు ఉంటారనే విషయంపై ఇంకా వెల్లడికాలేదు. ఇటీవల జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాయింట్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీలో సభ్యులుగా వ్యవహరించిన జేపీ, ఉండవల్లి, కష్ణారావు, పద్మనాభయ్య వంటి వారిని ఈ సభకు ఆహ్వానించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చె బుతున్నాయి. జనసేన పార్టీ వర్గాలు చెబుతున్న దాని ప్రకారం ఎప్పటి లాగే పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఒక్కరే వేదికపై ప్రసంగిస్తారని తెలుస్తోంది.

బార్‌కోడ్ సిస్టమ్‌తో సభ నిర్వహణ: రాజకీయ సభల్లో తొలిసారిగా జనసేన సభకు బార్‌కోడ్ల సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. దీనికి అవసరమైన సామగ్రిని, ఇతర కంప్యూటర్ పరికరాలను జనసేన నాయకులు కొనుగోలు చేస్తున్నారు. సభలో వినియోగించే సౌండ్ల సిస్టమ్, లైటింగ్, ఎల్ఈడీ స్క్రీన్లను కూడా శాశ్వత ప్రాతిపదికన కొనుగోలు చేస్తున్నారు. ఈ సామగ్రిని గుంటూరు సభలో వాడిన తర్వాత భద్రపరిచి ఆ తర్వాత అవసరానికి వినియోగించేలా ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం. ప్రతి విభాగానికి ఒక ప్రవేశ ద్వారం ఉంటుంది. అన్ని విభాగాలకు మధ్యలో నేరుగా దారి ఉంటుంది. ఎక్కడా ఎలాంటి తొక్కిసలాట జరగకుండా ప్రణాళికలు రూపొందించారు.

సాంస్క తిక కార్యక్రమాలు: సభా ప్రారంభానికి ముందు వేదికపై పరిమితంగా సాంస్క తిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. పవన్ కల్యాణ్ నటించిన గోపాలగోపాల సినిమాకు సంగీతం అందించిన అనూప్ రూబెన్స్ చేత జనసేన ప్లీనరీకి సంబం ధించిన పాటలు రూపొందిం చినట్లు తెలిసింది. దీనిని సభా వేదికపై వినిపి స్తారని సమాచారం. గుంటూరులో నిర్వహించే పవన్ సభపై యావత్తు రాష్ట్ర ప్రజలు, రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.


మోడీ... వాగ్దానాలు మర్చిపోయారా? ఎంపీ శివప్రసాద్



న్యూఢిల్లీ, సూర్య బ్యూరో : ఏపీని అన్ని విధాలుగా ఆదుకుంటా మంటూ శ్రీవారి సాక్షిగా ప్రధాని మోదీ చేసిన వాగ్దానాలు మర్చి పోయారా? అని ఎంపీ శివప్రసాద్ ప్రశ్నించారు. కేంద్రం తెలుగువారికి అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. ఏపీకి న్యాయం చేయాలని డిమాండ్ టీడీపీ ఎంపీలు పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఎంపీలు మీడియాతో మాట్లాడారు. విభజన హామీలన్నీ నెరవేర్చే వరకు రాజీలేని పోరాటం చేస్తామని మరో ఎంపీ అవంతి శ్రీనివాస్ స్పష్టం చేశారు. హోదా, రైల్వేజోన్, స్టీల్‌ప్లాంట్ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరుణ్‌జైట్లీతో చర్చల్లో పురోగతి లేదని ఎంపీ రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రత్యేక హోదా, రెవెన్యూ లోటు గురించి అడిగామని చెప్పారు. జైట్లీ తెలుగు ప్రజల మనోభావాలను పట్టించుకోలేదని విమర్శించారు. ఈశాన్య రాష్ట్రాల తరహాలో ఏపీకి రాయితీలు ఎందుకివ్వడం లేదని ఎంపీ ప్రశ్నించారు. ఏపీని ప్రత్యేక దృష్టితో ఎందుకు చూడడం లేదని నిలదీశారు. నాలుగేళ్లు వేచి చూసాం. మిత్ర ధర్మాన్ని పాటించామని, ఇకపై పోరాటం ఆగదని ఎంపీ రామ్మోహన్‌నాయుడు స్పష్టం చేశారు.

కనువిందు చేసిన ఆస్కార్ పురస్కారం





ఉత్తమ నటి
ఫ్రాన్సెస్ మెక్ డొర్మాండ్
(త్రీ బిల్‌బోర్డ్స్ ఔట్‌సైడ్ ఎబ్బింగ్ మిస్సోరీ)

ఉత్తమ సహాయ నటి
అల్లిసన్ జన్నె
(ఐ, టోన్యా)

ఉత్తమ చిత్రం
(యానిమేటెడ్) కోకో
(డెంజల్ వాషింగ్టన్)



ఉత్తమ నటుడు
గ్యారీ ఓల్మన్
(డార్కెస్ట్ అవర్)

ఉత్తమ సహాయ నటుడు
సామ్ రాక్వెల్
(త్రీ బిల్బోర్డ్స్ ఔటొ్సైడ్
ఎబ్బింగ్, మిసొ్సొరి)

ప్రతిష్టాత్మక 90వ అకాడమీ అవార్డుల (ఆస్కార్ అవార్డులు) ప్రదానోత్సవం లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ఘనంగా జరిగింది. కిందటేడాది ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన ప్రముఖ టాక్ షో వ్యాఖ్యాత జిమ్మీ కిమ్మెల్ ఆస్కార్ 2018 కార్యక్రమాన్ని హోస్ట్ చేశారు. ఈ ఏడాది ఏకంగా 13 విభాగాల్లో నామినేట్ అయిన ది షేప్ ఆఫ్ వాటర్ చిత్రం నాలుగు ఆస్కార్లను కైవసం చేసుకుంది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకత్వంతో పాటు మరో రెండు అవార్డులు దక్కాయి. ఇక 8 విభాగాల్లో నామినేట్ అయిన డన్కిర్క్‌కు మూడు అవార్డులు వచ్చాయి. డార్కెస్ట్ అవర్ చిత్రంలో నటనకు గాను గ్యారీ ఓల్డ్‌మెన్ ఉత్తమ నటుడు అవార్డు అందుకున్నారు.

ప్రపంచ సినీ జగత్తులోనే అత్యంత ప్రతిష్టాత్మక అవార్డులుగా చెప్పుకుని ఆస్కార్ అవార్డుల [illegible]

ఉత్తమ చిత్రంగా ది షేప్ ఆఫ్ వాటర్ : [illegible] ఉత్తమ దర్శకుడు, బెస్ట్ ఒరిజి నల్ స్కోర్, బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్ అవార్డులు కూడా ది షేప్ ఆఫ్ వాటర్ సినిమానే వరించాయి.

ఉత్తమ నటుడుగా గ్యారీ ఓల్డ్‌మ్యాన్ : డార్కెస్ట్ అవర్ చిత్రానికి గ్యారీ ఓల్డ్‌మ్యాన్ ఉత్తమ నటుడి అవార్డు దక్కించుకున్నారు. ఈ చిత్రంలో గ్యారీ.. మాజీ బ్రిటన్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ పాత్ర లో నటించారు. ఈ అవార్డు ఇంటికి తెస్తానని తన 99 ఏళ్ల తన తల్లితల్లి వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారనిఆనందం వ్యక్తం చేయటం విశేషం.

ఉత్తమ నటిగా ఫ్రాన్సెస్ మెక్‌డొర్మండ్ : త్రీ బిల్‌బోర్డ్స్ ఔట్‌సైడ్ ఎబ్బింగ్ మిస్సోరీ' చిత్రంలో ఓ హత్య కేసులో కూతుర్ని పోగొట్టుని న్యాయం కోసం పోరాడే తల్లి పాత్రలో జీవించిన చిత్రానికి గానూ ఫ్రాన్సెస్ మెక్‌డొర్మండ్ ఉత్తమ నటిగా ఆస్కార్ అవార్డును అందుకున్నారు. ఇప్పటికే ఈ అత్యుత్త మ ప్రదర్శన చేసిన ఆమె నటనకు గానూ గోల్డెన్ గ్లోబ్, బాఫ్టా అవార్డులను సైతం సొంతం చేసుకున్న విషయం విదితమే.

ఉత్తమ దర్శకుడగిగా గల్లీర్మో డెల్‌టోరో : ది షేప్ ఆఫ్ వాటర్ సినిమాకు దర్శకత్వం వహించిన గల్లీర్మోకు ఉత్తమ దర్శకుడుగా ఆస్కార్ అవార్డు దక్కింది. 'ఐ, టోన్యా' సినిమాకి గానూ జాన్నే ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. ఈ సినిమాలో జాన్నే తల్లి పాత్రలో నటించారు. ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా చూశాక విమర్శకులు సైతం ఆమె నటనను అభినందించకుండా ఉండలేకపోయారు. గోల్డెన్ గ్లోబ్ అవార్డును సొంతం చేసు కున్నారు.

ఉత్తమ సహాయనటుడుగా సామ్ రాక్వెల్ : 'త్రీ బిల్‌బోర్డ్స్ ఔట్‌సైడ్ ఎబ్బింగ్ మిస్సోరీ' చిత్రానికి గానూ రాక్వెల్ ఉత్తమ సహాయ నటుడిగా అవార్డు అందుకున్నారు. మద్యానికి బానిసై న పోలీస్ అధికారిగారాక్వెల్ నటించారు. సహాయ నటుడిగా తన పేరు ప్రకటించగానే తన ప్రేయసివల్లే అవార్డు వరించిందని తెలిపారు.

డన్కర్క్ చిత్రానికి మూడు అవార్డులు : డన్కర్క్ చిత్రాన్ని మూడు ఆస్కార్ అవార్డులు వరించాయి. బెస్ట్ సౌండ్ మిక్సింగ్, బెస్ట్ [illegible] బెస్ట్ విజువల్ ఎఫెక్ట్ కేటగిరిల్లో ఈ చిత్రం [illegible]లను ఎగరేసుకుపోయింది.

ఉత్తమ యానిమేటెడ్ చిత్రం: కోకో : ఉత్తమ యానిమేటెడ్ చిత్రంగా కోకో, ఉత్తమ యానిమేటెడ్ షార్ట్ ఫిలింగా డియర్ బాస్కెట్‌బాల్, ఉత్తమ సినీమాటోగ్రఫీ చిత్రంగా బ్లేడ్ రన్నర్ 2049, ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్‌గా మార్క్ బ్రిడ్జెస్, ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్‌గా ఇకారస్, ఉత్తమ లఘు చిత్రంగా హెవెన్ ఈజ్ ఎ ట్రాఫి క్ జామ్ ఆన్ ది 405, ఉత్తమ ఎడిటర్‌గా లీ స్మిత్, ఉత్త మ అలంకరణ, కేశాలంకరణ అవార్డులు కజుహిరో సుజి, డేవిడ్ మాలినోవిస్క్, లైసీ సిబ్‌మెక్‌కు వరించా యి. బెస్ట్ సౌండ్ మిక్సింగ్ కేటగిరిలో మార్క్ వీన్‌గాం స్టైన్, గ్రెగ్ ల్యాన్‌డర్కర్, గ్యారీ ఎ.రిజ్జోలు డన్కర్క్ చిత్రంకుగాను ఆస్కార్ అవార్డును అందుకున్నారు. బెస్ట్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పాల్ డెన్హామ్, ఆస్టర్బెర్రీ ఆస్కార్‌ను అందుకున్నారు.

ఉత్తమ విదేశీ చిత్రంగా చిలీకి చెందిన ఎ ఫెంటాస్టిక్ ఉమెన్ చిత్రం ఆస్కార్ అందుకుంది.

ఉత్తమ యానిమేటెడ్ షార్ట్ ఫిలిం : డియర్ బాస్కెట్బాల్

ఉత్తమ యానిమేటెడ్ షార్ట్ ఫిలింగా డియర్ బాస్కెట్‌బాల్,

బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్‌కు జాన్ నీల్సన్, గెర్డ్ నెఫ్జర్, పాల్ లాంబర్ట్, రిచర్డ్ ఆర్. హూవర్లు ఆస్కార్ అందుకున్నారు.


బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిం:
ది సైలెంట్ చైల్డ్, బెస్ట్ అడాప్టెడ్ స్క్రీన్ ప్లే అవార్డు జేమ్స్ ఐవరీ , బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్‌ప్లే అవార్డును జోర్డన్ పీలే, బెస్ట్ ఒరిజినల్ పాటకు గాను రిమెంబర్ మీ ఆస్కార్ అవార్డులను అందుకున్నారు.

ఉత్తమ నటి అవార్డు చోరీ

ఆస్కార్ అందుకున్న కాసేపటికే నటి ఫ్రాన్సెస్ అవార్డు చోరీకి గురైంది. త్రీ బిల్ బోర్డ్స్ ఔట్ సైడ్ ఎబ్బింగ్, మిస్సోరీ అనే సినిమాకుగాను ఫ్రాన్సెస్ ఉత్తమ నటిగా ఆస్కార్ గెలుచుకుంది. అవార్డు అందుకున్న కాసేపటికే ఆ ట్రోఫీ చోరీకి గురవడంతో ఫ్రాన్సెస్ కన్నీరుమున్నీరైంది. టెర్రీ బ్రయాంట్ అనే 47 ఏళ్ల వ్యక్తి ఫ్రాన్సెస్ అవార్డును చోరీ చేసినట్లు గుర్తించిన లాస్ ఏంజె ల్స్ పోలీసులు నిందితుణ్ని పట్టుకొని అవార్డును స్వాధీనం చేసుకుని ఫ్రాన్సెస్ కు అందజేశారు. పోలీసులు సకాలంలో స్పందించి ట్రోఫీని తిరిగి స్వాధీనం చేసుకోవడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేసింది. వారికి ధన్యవాదాలు తెలిపింది. కేవ లం అవార్డు కొట్టేయడానికే టికెట్ కొనుక్కుని మరీ వేడుకకు హాజయ్యానని టెర్రీ వెల్లడించడంతో అవాక్కయ్యారంతా



ఉత్తమ దర్శకుడు
గుల్లెర్మో డెల్ టోరో
(ది షేప్ ఆఫ్ వాటర్)



శశికపూర్, శ్రీదేవికి ఆస్కార్ వేదిక నివాళి


హాలీవుడ్ దిగ్గజాల సమక్షంలో... ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవంలో దివంగత బాలీవుడ్ నటుడు శశికపూర్‌కు దేవకన్య శ్రీదేవికి ఆస్కార్ వేదిక నివాళులర్పించింది.





ఉత్తమ చిత్రం
ది షేప్ ఆఫ్ వాటర్

సూర్య సినిమా



మాట తప్పేవాడు మనిషే కాదంటున్న మహేష్‌బాబు!


కొరటాల శివ దర్శకత్వంలో సూపర్‌స్టార్ మహేష్ బాబు నటిస్తున్న 'భరత్ అనే నేను' టీజర్ విడుదలైంది. విజన్ పేరుతో విడుదలైన ఈ టీజర్ మహేష్ బాబు ఫ్యాన్స్‌ని మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఉర్రూతలూగిస్తోంది.

సినిమా కాన్సెప్ట్‌ని క్లుప్తంగా పరిచయం చేస్తూ, మహేష్‌బాబు క్యారెక్టర్‌పై క్లారిటీ ఇస్తూ రూపొందిన ఈ టీజర్ దర్శకుడు కొరటాల శివ ఇంటిలిజెన్స్‌కి అద్దం పడుతోంది. 'మిర్చి'తో దర్శకుడిగా పరిచయమైన శివ.. తన ప్రతి చిత్రాన్ని ఎంతో వైవిధ్యంగా రూపొందిస్తూ తన సత్తాను చాటుకుంటున్నాడు. 'మాట తప్పేవాడు మనిషే కాదని మా అమ్మ చెప్పేది' అనే మహేష్‌బాబు డైలాగ్‌తో మొదలయ్యే ఈ టీజర్.. 'భరత్ అనే నేను' అంటూ మహేష్ ప్రమాణస్వీకారం చేయడంతో ముగుస్తుంది.

మహేష్‌బాబు-కొరటాల కాంబినేషన్‌లో ఇంతకు ముందు వచ్చిన 'శ్రీమంతుడు' సూపర్ హిట్ అయి ఉండడం, 'మిర్చి, శ్రీమంతుడు' చిత్రాల తర్వాత ఎన్టీఆర్‌తో శివ తెరకెక్కించిన 'జనతా గ్యారేజ్' కూడా ఘన విజయం సాధించి, కెరీర్ బిగినింగ్‌లో 'హ్యాట్రిక్' కొట్టిన అతి కొద్దిమంది దర్శకుల్లో కొరటాల ఒకడిగా నిలవడం వంటి అంశాలు 'భరత్ అనే నేను' చిత్రంపై అంచనాలు రోజురోజుకీ పెరిగేలా చేస్తున్నాయి.

ఈ చిత్రం కోసం అభిమానుల పడుతున్న ఆత్రాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ చిత్రాన్ని వారం రోజుల ముందుగానే ఏప్రిల్ 20న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తుండడం తెలిసిందే!!

మన మనసు పడి పడి లేచే ఓ పతంగం



మోస్ట్ హ్యాపెనింగ్ హీరో శర్వానంద్ కథానాయకుడిగా.. సెన్సిబుల్ డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో నటిస్తున్న చిత్రానికి 'పడి పడి లేచే మనసు' అనే పేరు ఖరారు చేశారు. శ్రీలక్ష్మి వెంకటేశ్వరా సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి-ప్రసాద్ చుక్కపల్లి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శర్వానంద్ సరసన సాయిపల్లవి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ను శర్వానంద్ పుట్టినరోజు సందర్భంగా (మార్చి 6) విడుదల చేశారు.

చిత్ర నిర్మాతలు సుధాకర్ చెరుకూరి-ప్రసాద్ చుక్కపల్లి మాట్లాడుతూ.. 'పడి పడి లేచే మనసు' ఒక డిఫరెంట్ క్రియేటివ్ లవ్ స్టోరీ. మా హీరో శర్వానంద్ పుట్టినరోజున ఫస్ట్ లుక్ విడుదల చేయడం చాలా సంతోషంగా ఉంది. ప్రస్తుతం కలకత్తాలో హీరో శర్వానంద్, హీరోయిన్ సాయిపల్లవి, మురళీశర్మల కాంబినేషన్‌లో కీలక సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. వెంకట్ మాస్టర్ నేతృత్వంలో కొన్ని యాక్షన్ సీన్స్ కూడా ఈ షెడ్యూల్‌లో షూట్ చేయనున్నాం. విశాల్ చంద్రశేఖర్ సంగీతం, జయకృష్ణ సినిమాటోగ్రఫీ సినిమాకి ప్రత్యేక ఆకర్షణలుగా నిలవనున్నాయి. టైటిల్‌కి మంచి రెస్పాన్స్ వస్తుందని ఆశిస్తున్నాం' అన్నారు.

ప్రియారామన్, వెన్నెల కిషోర్, కళ్యాణి నటరాజన్ తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: చంద్రశేఖర్ రావిపాటి!!

ఘనంగా కణం ప్రీ రిలీజ్ వేడుక



ఫంక్షన్‌కి బైక్‌పై వచ్చి అందర్నీ ఆశ్చర్యపరిచిన సాయిపల్లవి

ఛలో తో సూపర్‌హిట్ కొట్టిన నాగశౌర్య, 'ఫిదా', 'ఎంసిఎ' వంటి సూపర్‌హిట్స్ ఇచ్చిన సాయిపల్లవి జంటగా ఎన్.వి.ఆర్. సినిమా సమర్పణలో లైకా ప్రొడక్షన్స్ పతాకంపై విజయ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కణం'. శ్యాం సి.ఎస్. సంగీత సారథ్యం వహించారు. ఈ చిత్రం ప్రీ రిలీజ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాతలు బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, జెమిని కిరణ్, శానం నాగ అశోక్‌కుమార్, హీరోయిన్ సాయిపల్లవి, చిత్ర దర్శకుడు విజయ్, కెమెరామెన్ నిరవ్‌షా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎస్.ప్రేమ్, బేబి వెరోనికా, పాటల రచయిత కృష్ణ మాదినేని, మాటల రచయిత సత్య, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ 'కణం' ఆడియో సీడిలను రిలీజ్ చేసి తొలి సీడిని హీరోయిన్ సాయిపల్లవికి అందించారు.

ఎన్.వి.ఆర్. సినిమా అధినేత ఎన్.వి.ప్రసాద్ మాట్లాడుతూ.. 'కణం' సినిమాను తెలుగులో మా ఎన్.వి.ఆర్. సినిమా బ్యానర్‌పై విడుదల చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. 'విక్రమ్ వేద' సినిమాకు సంగీతం అందించిన శామ్ సి.ఎస్ ఈ సినిమాకు అదుతేమైన సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాతో అతను గొప్ప సంగీత దర్శకుడిగా పేరు వస్తుంది. రజనీకాంత్ '2.0'కి కెమెరా వర్క్ అందించిన నిరవ్‌షాగారు ప్రతి విజువల్‌ను గొప్పగా పిక్చరైజ్ చేశారు.

చిత్ర దర్శకుడు విజయ్ మాట్లాడుతూ.. 'మంచి సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తూనే ఉంటారు. తెలుగు, తమిళంలో సినిమాను తెరకెక్కించాం. ఎన్.వి.ప్రసాద్‌గారు ఎంతో ప్యాషనేట్‌గా సినిమాను విడుదల చేయడానికి ముందుకు వచ్చారు' అన్నారు.

హీరోయిన్ సాయిపల్లవి మాట్లాడుతూ.. 'తల్లికి, బిడ్డకు మధ్య ఉన్న అనుబంధం, తపనే ఈ సినిమా కథ. సినిమాకు ఎమోషనల్‌గా కనెక్ట్ అయి చేశాను. సినిమాలో నటించడం వల్ల వెరోనికాతో మంచి అనుబంధం ఏర్పడింది. ఇలాంటి కథను నమ్మి సినిమాను నిర్మించిన లైకా ప్రొడక్షన్స్‌కు థాంక్స్' అన్నారు.

కాగా ఈ కార్యక్రమానికి సాయిపల్లవి బైక్ మీద వచ్చి అందర్నీ ఆశ్చర్యపరిచారు. కారులో వస్తే ట్రాఫిక్‌లో ఆలస్యం అయ్యే అవకాశముందని తెలియడంతో, తన అసిస్టెంట్ బైక్ ఎక్కి సాయిపల్లవి వేదిక చేరుకొన్నారు!!

కిర్రాక్ పార్టీ నా కెరీర్ బెస్ట్ ఫిలిం

-నిఖిల్



హ్యాపీడేస్' సినిమాలో నిఖిల్ మెయిన్ హీరో కాదు. కానీ.. ఆ సినిమా ద్వారా పరిచయమైన వాళ్లలో.. సినిమా సినిమాకి రేంజ్ పెంచుకుంటున్న ఏకైక హీరో నిఖిల్ మాత్రమే. 'హ్యాపీడేస్' తర్వాత 'యువత' చిత్రంతో ఓ మోస్తరు విజయం సొంతం చేసుకున్న ఈ కథానాయకుడు.. ఆ తర్వాత సరైన విజయం కోసం చాలా రోజులు వెయిట్ చేయాల్సి వచ్చింది. 'స్వామిరారా' చిత్రం నుంచి నిఖిల్ దశ తిరిగిపోయింది. మధ్యలో ఒకటిరెండు పరాజయాలు పలకరించినా.. అవి తన కెరీర్‌ను ప్రభావితం చేయలేనటువంటి కంఫర్ట్‌బుల్ పొజిషన్‌లో ఉన్న నిఖిల్ తాజాగా 'కిర్రాక్ పార్టీ'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఈ సందర్భంగా నిఖిల్ మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు!!

ఇది నా 15వ సినిమా. 'హ్యాపీడేస్' తరవాత నేను చేసిన ఫుల్ లెంగ్త్ కాలేజ్ బ్యాక్ డ్రాప్ సినిమా ఇదే అవ్వడంతో నాకిది స్పెషల్ సినిమాగా మారింది. ఇక కెరీర్ పరంగా కూడ ఈ సినిమా నాకు బాగా హెల్ప్ అవుతుందని అనుకుంటున్నాను. ఇందులో నాది ఒక స్టూడెంట్ లీడర్ పాత్ర. ఇప్పటి వరకు నేను చేసిన అన్ని పాత్రల్లోకి ఇదే బెస్ట్ క్యారెక్టర్ అని చెప్పగలను.

ఇంజనీరింగ్లో చేరిన ఒక సాదాసీదా కుర్రాడు చివరి సంవత్సరానికి వచ్చేటప్పటికి స్టూడెంట్ లీడర్ ఎలా అయ్యాడు అనేది ఇందులో చూపిస్తాం. ఇది ఫుల్ లెంగ్త్ ఎంటర్టైనర్. అంతేగాక ఇంజనీరింగ్ అంటే చాలా సాధారణమైపోయిన ఈరోజుల్లో నిరుద్యోగ సమస్య ఎలా ఉంది? దానితో పాటే ఒక అమ్మాయి గురించి చేసే చెడు కామెంట్స్ భవిష్యత్తులో ఆమెపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయి? వంటి సున్నితమైన అంశాలని కూడా చూపడం జరిగింది. అవి నాకు చాలా బాగా నచ్చాయి. అన్ని వర్గాల ఆడియన్స్‌కి కూడా కూడా బాగా నచ్చుతాయనే నమ్మకం మా అందరికీ ఉంది!!

విజయ్ దేవరకొండకి మరో విజయాన్నిచ్చే చిత్రం



కార్తికేయ, సూర్య వెర్సస్ సూర్య' వంటి స్ట్రయిట్ చిత్రాలతోపాటు.. ప్రతిష్టాత్మకమైన పలు అనువాద చిత్రాలతోనూ నిర్మాతగా తన ఉత్తమాభిరుచిని ఘనంగా చాటుకొన్న వ్యక్తి మల్కాపురం శివకుమార్. సినిమా రంగంతోపాటు స్థిరాస్థి, రాజకీయ రంగాల్లోనూ తనదైన ముద్రతో దూసుకుపోతున్న శివకుమార్ తాజాగా 'ఏ మంత్రమేశావే' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. యువ సంచలనం విజయ్ దేవరకొండ హీరోగా శ్రీధర్ మర్రి అనే ఎన్నారై స్వీయ దర్శకత్వంలో నిర్మించిన ఈ చిత్రాన్ని మల్కాపురం సమర్పిస్తున్నారు.

అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఈనెల 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర సమర్పకులు మల్కాపురం శివకుమార్ మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఒకానొక వినూత్నమైన అంశంతో రూపొందిన ఈ చిత్రం నేటి యువతరానికి అమితంగా నచ్చుతుందనే నమ్మకం గట్టిగా ఉందంటున్న ఆయన ఈ చిత్రం గురించి మరిన్ని విశేషాలు వెల్లడించారు!!

'కంప్యూటర్ గేమ్స్‌కి అడిక్ట్ అయిపోయిన ఓ కుర్రాడి జీవితంలోకి ఓ అమ్మాయి ప్రవేశించాక.. అతని జీవితంలో ఎలాంటి పెనుమార్పులొచ్చాయి? అనే అంశాన్ని ఆధారం చేసుకొని రూపొందించిన సినిమా 'ఏ మంత్రం వేశావె'. 'పెళ్లిచూపులు, అర్జున్‌రెడ్డి' చిత్రాలతో విపరీతమైన పాపులారిటీ తెచ్చుకొన్న విజయ్ దేవరకొండకి మరో మంచి విజయాన్నిచ్చే చిత్రమిది. దర్శకనిర్మాత శ్రీధర్ మర్రి ప్రతి ఫ్రేమ్‌నీ ఎంతో అందంగా, అర్థవంతంగా తెరకెక్కించారు. ఈ చిత్రంతో ఆయనకి చాలా మంచి పేరొస్తుంది. విజయ్ దేవరకొండకి ప్రస్తుతం ఉన్న క్రేజ్‌కి తగ్గట్లుగా 'ఏ మంత్రమేశావే' చిత్రాన్ని దాదాపు వెయ్యి థియేటర్స్‌లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం. థియేటర్స్ మళ్లీ తెరుచుకుంటుండడం కూడా మా సినిమాకి మంచి శుభపరిణామం. డిజిటల్ ప్రొవైడర్స్ దిగిరాకపోతే.. మా సినిమాను కూడా వాయిదా వేద్దామనుకున్నాం. అయితే సమస్య సానుకూలంగా పరిష్కారమైపోయింది. అలాగే మా బ్యానర్‌లో ఈ ఏడాది మూడు స్రయిట్ సినిమాలు రానున్నాయి. మేము తీసుకున్న 'గులేబకావళి' అనే అనువాద చిత్రాన్ని కూడా త్వరలోనే విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం' అన్నారు!!



గౌతమీపుత్ర శాతకర్ణి కలయికలో అహం బ్రహ్మాస్మి

నందమూరి బాలకృష్ణ నూరవ చిత్రం 'గౌతమీపుత్ర శాతకర్ణి' చిత్రాన్ని అద్భుతంగా రూపొందించి.. నందమూరి వంశాభిమానుల ఆదరాభిమానాలు విశేషంగా చూరగొన్న క్రిష్ మళ్లీ మరో చిత్రాన్ని బాలకృష్ణతో రూపొందించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారని తెలుస్తోంది. 'గౌతమీపుత్ర శాతకర్ణి' చిత్రానికి దర్శకుడిగా మాత్రమే కాకుండా, నిర్మాతగా కూడా ఉన్న క్రిష్.. ఈ చిత్రాన్ని కూడా స్వీయ నిర్మాణం, దర్శకత్వంలోనే తెరకెక్కించే యోచనలో ఉన్నారని తెలుస్తోంది.

క్రిష్ ప్రస్తుతం హిందీలో కంగనా రనౌత్‌తో ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఆ చిత్రం అనంతరం బాలయ్య-క్రిష్ కాంబినేషన్‌లో రూపొందే చిత్రానికి 'అహం బ్రహ్మాస్మి' అనే పేరు పరిశీలిస్తున్నారని కూడా సమాచారం అందుతోంది!!

అత్యంత శ్రద్ధాసక్తులతో



బాలీవుడ్‌లో ఇప్పుడిప్పుడే తనకంటూ పేరు తెచ్చుకుంటున్న శ్రద్ధాకపూర్ 'సాహో' సినిమాలో ఛాన్స్ దక్కించుకున్నప్పటి నుంచి సౌత్ ఇండియాలో కూడా సెలబ్రెటీ అయిపోయింది. 'రన్ రాజా రన్' ఫేమ్ సుజిత్ దర్శకత్వంలో యు.వి.క్రియేషన్స్ పతాకంపై నిర్మాణమవుతున్న ఈ చిత్రంలో శ్రద్ధా స్టిల్ ఆమె పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసింది చిత్రబృందం. ఈ చిత్రంలో తను పోషిస్తున్న పాత్ర తన కెరీర్‌ని మలుపు తిప్పనుందని చెబుతున్న శ్రద్ధ ఈ సినిమాపై ప్రత్యేక శ్రద్ధ పెడుతోందని సమాచారం. 'బాహుబలి' అనంతరం ప్రభాస్‌తో నటించే అవకాశం రావడంలోని ప్రాముఖ్యత తనకు తెలుసని, ఎందరో హీరోయిన్స్ ఈ సినిమాలో నటించే అవకాశం కోసం ఎదురు చూసి ఉంటారని, ప్రయత్నించి ఉంటారని చెబుతున్న శ్రద్ధ.. తన పుట్టినరోజు సందర్భంగా 'సాహో'లో తన లుక్‌ని విడుదల చేయడం తనకు ఎంతో సంతోషాన్నిస్తోందని చెబుతోంది!!

సి.కళ్యాణ్ కుమారుడి కళ్యాణం!!

తాజాగా 'జైసింహా, ఇంటిలిజెంట్' చిత్రాల్ని నిర్మించి.. ప్రస్తుతం రానాతో తెలుగు, తమిళ భాషల్లో ఓ ద్విభాషా చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ తనయుడు తేజ వివాహం నాగశ్రీవిద్యతో ఈనెల 8 రాత్రి హైద్రాబాద్‌లో జరగనుంది. సి.కళ్యాణ్‌కు తెలుగు సినిమా రంగంతోపాటు, తమిళ, కన్నడ, హిందీ సినిమా రంగాల్లోనూ విస్తృత సంబంధాలుండడంతో ఈ వివాహానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. తన తనయుడి వివాహాన్ని అంగరంగ వైభవంగా చేసే ఏర్పాట్లలో గత కొన్ని రోజులుగా సి.కళ్యాణ్ తలమునకలై ఉన్నారు!!

పల్లెటూరికి వినోదయాత్ర



అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో చంద్రబాలాజీ ఫిలిమ్స్ పతాకంపై సాయికృష్ణ కె.వి.ని దర్శకుడిగా పరిచయం చేస్తూ కె.చంద్రరావు నిర్మిస్తున్న చిత్రం 'అనగనగా ఒక ఊళ్ళో'. 'పల్లెటూరికి వినోద యాత్ర' అనేది ట్యాగ్‌లైన్. అశోక్‌కుమార్, ప్రియాంక శర్మ హీరోహీరోయిన్స్‌గా నటిస్తున్న ఈ చిత్రం ఆడియో విడుదలైంది.

హీరోలు శ్రీకాంత్, నవీన్‌చంద్ర ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో నిర్మాత కె.చంద్రరావు, బాలాజీ, శ్రీతేజ్, మనోజ్, బెనర్జీ, సుమన్, దర్శకుడు సాయికృష్ణ కె.వి, సంగీత దర్శకుడు యాజమాన్య, కెమెరామెన్ రాజశేఖర్ ఎస్, హీరో అశోక్‌కుమార్, హీరోయిన్ ప్రియాంక శర్మ, దేవిప్రసాద్, వంశీ ఆకెళ్ళ, డిజె వసంత్, హేమ, లిరిక్ రైటర్ రాంబాబు, సురేష్ కొండేటి, సుధీర్‌రాజు, రామకృష్ణ, సింగర్ లిప్సిక తదితరులు హాజరయ్యారు.

శ్రీకాంత్ బిగ్ సీడిని, థియేట్రికల్ ట్రైలర్‌ను హీరో నవీన్ చంద్ర విడుదల చేసారు. పాటలతోపాటు సినిమా పెద్ద హిట్టయ్యి, అందరికీ మంచి పేరు తీసుకురావాలని అందరూ అభిలషించారు!!



విమానంలో నగ్నంగా బంగ్లా స్టూడెంట్ హల్‌చల్...అరెస్ట్

- బట్టలు లేకుండా టాయిలెట్‌కు..సీటుపైనే మూత్రవిసర్జన
- మహిళా సిబ్బందిని కౌగిలించుకునేందుకు యత్నం
- వారించిన వారిపై దాడి...చివరకి అరదండాలు

న్యూఢిల్లీ: ఈ మధ్యకాలంలో కొంతమంది యువకులు శృతిమించి వ్యవహరిస్తున్నారు. సమాజంలో నలుగురి మధ్య ఉన్నామన్న సంగతిని మరిచి ప్రవర్తిస్తున్నారు. మలేసియా విమానంలో తాజాగా ఓ జుగుప్సాకర ఘటన చోటుచేసుకుంది. బంగ్లాదేశ్‌కి చెందిన ఓ 20 ఏళ్ల విద్యార్థి విమానంలో నగ్నంగా మారి, అశ్లీల వీడియోలు చూడసాగాడు. చివరికి పోలీసుల చేతికి చిక్కాడు. 'స్టార్ ఆన్‌లైన్' తెలిపిన వివరాల్లోకెళితే....బంగ్లాదేశ్‌కి చెందిన నిందిత ప్రయాణికుడు మలేసియాలోని ఓ యూనివర్సిటీలో చదువుతున్నాడు. కౌలాలంపూర్ నుంచి ఢాకా బయలుదేరిన విమానంలో ఎక్కాడు. ఒంటిపైన నూలు పోగు కూడా లేకుండా నగ్నంగా టాయిలెట్‌కు వెళ్లాడు. మరోవైపు తన సీటుపైనే మూత్రవిసర్జన కానిచ్చేశాడు. టాయిలెట్‌కు వెళ్లే మార్గంలో విమానంలోని మహిళా సిబ్బందిలో ఒకర్ని కౌగిలించుకునేందుకు ప్రయత్నించాడు. దాంతో బట్టలు తొడుక్కోమని చెప్పినందుకు సిబ్బందిలోని మరొకరిపై అతను దాడికి తెగబడ్డాడు. బట్టలు వేసుకోమని సిబ్బంది అతనికి మర్యాదపూర్వకంగానే చెప్పారని ప్రత్యక్ష సాక్షి 'ది సన్ డైలీ'కి చెప్పారు. ఎంతచెప్పినా వినకపోవడంతో విమాన సిబ్బంది ఓ బట్ట తీసుకుని అతని రెండు చేతులు కట్టేశారు.

ఢాకాలో విమానం ల్యాండ్ కాగానే అతన్ని పోలీసులకు అప్పగించారు. ఇదంతా నిజమేనంటూ విమాన యాజమాన్య సంస్థ 'మలిందో ఎయిర్' తన ప్రతినిధి ద్వారా తన అధికారిక ఫేస్‌బుక్ పేజీలో స్పష్టం చేసింది. ప్రస్తుతం నిందితుడి ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

నాసా సాయంతో ఆస్కార్‌కి కొత్త శోభ

- ఎలక్ట్రోప్లేటింగ్ ప్రాసెస్ అనే నూతన సాంకేతిక విధానం వినియోగించిన ఎప్నర్ టెక్నాలజీస్
- ఆస్కార్ అవార్డుల వేదికపై కనిపించని బాలీవుడ్ తార
- అనారోగ్యమే కారణమని ఇన్‌స్టాగ్రామ్‌లో వెల్లడి
- అవార్డులకు నామినేట్ అయిన వారికి శుభాకాంక్షలు
- యాభై ఆరేళ్ల తర్వాత అదే డ్రెస్‌తో అలరించిన హాలీవుడ్ ఆస్కార్ నటి...!
- 1962లో ఉత్తమ సహాయనటిగా ఆస్కార్ అవార్డ్
- యాభై ఆరేళ్ల తర్వాత అదే డ్రెస్‌తో సర్‌ప్రైజ్
- సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వైనం



న్యూయార్క్: సినిమా రంగంలోని వారికి ఆస్కార్ అవార్డ్ కల. ఒక్కసారైనా ఆస్కార్ ను అందుకోవాలని ఆశపడని నటీనటులు ఉండరంటే అతిశయోక్తి కాదు. అలాంటి ఆస్కార్ అవార్డు జ్ఞాపిక కాలం గడిచే కొద్దీ రంగు కోల్పోతుండడంతో ఆందోళన వ్యక్తమయింది. దీనికి పరిష్కారంగా ఆస్కార్ నిర్వాహకులు నాసాను సంప్రదించారు. దీంతో నాసా ఎప్నర్ టెక్నాలజీస్ సేవలందించేందుకు ముందుకు వచ్చింది. ఎప్నర్ టెక్నాలజీస్ 1970 నుంచి నాసాతో కలిసి పనిచేస్తోంది. ఆస్కార్ ట్రోఫీ రూపకల్పన కోసం తయారీదారులు టిన్ అల్లాయ్ మిశ్రమాన్ని వినియోగిస్తారు. అనంతరం దీనికి బంగారు వర్ణం పూత పూస్తారు. ఈ బంగారువర్ణాన్ని ఆవిరి రూపంలో కోటింగ్ గా వేస్తారు. ఇది కాలక్రమంలో దాని మెరుపును కోల్పోతోంది. ఇకపై అలా జరగకూడదని ఆస్కార్ అవార్డు నిర్వాహకులు కోరుకున్నారు. దీంతో నాసా సాయం తీసుకున్నారు. గతంలో వేసే ఆవిరి కోటింగ్ స్థానంలో లేజర్ గోల్డ్ గా పిలిచే ఎలక్ట్రోప్లేటింగ్ ప్రాసెస్ ను ఈ సారి ఆస్కార్ అవార్డు ప్రతిమల రూపకల్పనలో వినియోగించారు. దీంతో ఆస్కార్ ప్రతిమ మరింత ప్రకాశవంతంగా మారడమే కాకుండా, ఆ వర్ణం ఎన్నటికీ చెరిగిపోదని ఎప్నర్ టెక్నాలజీస్ చెబుతోంది. దీనిపై ఆ కంపెనీ ప్రెసిడెంట్ డేవిడ్ ఎప్నర్ మాట్లాడుతూ, మేం వేసిన గోల్డ్ కోటింగ్ ఇక ఎప్పటికీ చెరిగిపోదు. అందుకు మేం జీవితాంతం గ్యారెంటీ ఇస్తున్నాం అన్నారు. నటనలోనే కాదు...ఎలాంటి ఈవెంట్‌నైనా సరే చక్కగా ముందుకు తీసుకెళ్లగల స్టార్లలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఒకరు. ఎంతో చలాకీగా ఉంటూ గెస్ట్‌లను ఉత్సాహపరుస్తూ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించగల టాలెంట్ ఉన్న నటీమణి ఆమె. కానీ, ఈ సారి నిర్వహించిన ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవంలో ఈ తళుకుల తార ఎక్కడా కనిపించలేదు. ఆమె కనిపిస్తుందేమోనని అభిమానులు ముఖ్యంగా భారతదేశ అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూశారు. వారందరికీ నిరాశే మిగిలింది. ఆమెకు ఆహ్వానం అందలేదోమోనని కొందరు భావించారు. మరికొందరు ఇతర కారణాలను అన్వేషించే పనిలో పడ్డారు. ఎట్టకేలకు తానే స్వయంగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ఫొటో ద్వారా గైర్హాజరుకు గల కారణాలను వివరించింది. అనారోగ్యం వల్లే తాను ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవానికి హాజరుకాలేకపోయానని ఆమె చెప్పింది. అవార్డులకు నామినేట్ అయిన వారికి శుభాకాంక్షలు తెలిపింది. ఆస్కార్-2018 విజేతలను తెలుసుకునేందుకు తానెంతో ఆత్రుతగా ఉన్నానని పేర్కొంది. కన్నులపండువగా ముగిసిన ఆస్కార్-2018 అవార్డుల ప్రదానోత్సవంలో ఓ ఆకట్టుకునే దృశ్యం ఆవిష్కృతమయింది. అదేంటంటే....హాలీవుడ్ నటి రీటా మోరీనా 1962 నాటి ఆస్కార్ అవార్డుల సందర్భంగా ధరించిన డ్రెస్‌నే ఇప్పుడు కూడా ధరించి అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తారు. ఇలా డిఫరెంట్‌గా ప్రయత్నించడం ద్వారా ఆమె స్పెషల్ గుర్తింపు పొందారు. 1962లో ఆమె 'వెస్ట్ సైడ్ స్టోరీ' చిత్రానికి గాను ఉత్త సహాయనటిగా ఆస్కార్‌ను అందుకున్నారు.

ఈ పాతకాలపు డ్రెస్ గురించి రీటా స్వయంగా వివరించారు. ఈ డ్రెస్‌ని ఓ చిల్లంగి బట్టతో తయారు చేశారు. దీనిపై గుండ్రటి ఆకృతిలో పట్టుదట్టీలున్నాయి. సాధారణంగా ఇలాంటి డిజైన్లను జపాన్ మహిళలు తమ కిమినోలపై వాడుతుంటారని ఆమె చెప్పారు. దీనిని తన గదిలో 56ఏళ్ల పాటు వేలాడదీశానని ఆమె తెలిపారు. ఈ ఏడాది ఆస్కార్ అవార్డుల కోసం ఈ డ్రెస్‌కు కొద్దిగా మరమ్మత్తులు చేసి తిరిగి ధరించానని ఆమె చెప్పింది. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన రీటా డ్రెస్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.

త్రిపురలో గెలవగానే లెనిన్ విగ్రహాన్ని కూల్చేసిన బీజేపీ శ్రేణులు



- పాతికేళ్ల తరువాత అధికారానికి దూరమైన వామపక్షాలు
- రేపు కుల తీవ్రవాది పెరియార్.. అంటూ అగ్నికి ఆజ్యం పోసిన బీజేపీ!
- రామస్వామి నాయకర్ విగ్రహాన్ని తొలగించాలంటూ రాజా ట్వీట్
- తమిళ రాజకీయాల్లో చెలరేగిన అలజడి
- రామస్వామి విగ్రహాన్ని టచ్ చేసి చూడమంటూ వార్నింగ్

న్యూఢిల్లీ: ఈశాన్యాన త్రిపురలో రెండు దశాబ్దాలకు పైగా అధికారంలో ఉన్న మాణిక్ సర్కారును గద్దె దించామన్న ఆనందంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఇప్పుడు రెచ్చిపోతున్నారు. తాజాగా విడుదలైన ఓ వీడియో ఇప్పుడు సంచలనమైంది. బెలోనియా కాలేజ్ లో ఉన్న ప్రపంచ వామపక్ష నేత వ్లాదిమిర్ లెనిన్ విగ్రహాన్ని ఓ బుల్డోజర్ సాయంతో కూల్చేశారు. మాణిక్ సర్కారు సీఎం పదవికి రాజీనామా చేసిన మరుసటి రోజే ఇది జరగడం గమనార్హం. త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూటమి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఐపీఎఫ్టీ (ఇండిజినస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర)తో కలసి 59 అసెంబ్లీ స్థానాలకు గాను 43 స్థానాలను బీజేపీ గెలుచుకున్న సంగతి తెలిసిందే. ట్రైబల్స్ కు రిజర్వ్ చేసిన 20 అసెంబ్లీ సెగ్మెంట్లలో అన్నింటినీ ఈ కూటమి గెలుచుకోవడం గమనార్హం. అధికార సీపీఎం 15 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. లెనిన్ విగ్రహం కూల్చివేతపై వామపక్ష సంఘాలు మండిపడ్డాయి. బీజేపీ మార్క్ పాలన అప్పుడే మొదలైందని విమర్శించాయి. లెనిన్ విగ్రహాన్ని కూల్చుతున్న దృశ్యాలను వార్తాసంస్థ 'ఏఎన్ఐ' వెలుగులోకి తెచ్చింది. ఈశాన్య రాష్ట్రాల్లో కాషాయం జెండా ఎగిరిందన్న ఆనందంలో బీజేపీ శ్రేణులు మునిగితేలుతున్నాయి. ఈ నేపథ్యంలో వివాదాలను కూడా పెంచి పోషిస్తున్నాయి. త్రిపురలో కమ్యూనిస్టుల కంచు కోటను బీజేపీ బద్దలు కొట్టిన కొన్ని గంటల వ్యవధిలోనే... లెనిన్ విగ్రహాన్ని కూల్చేశారు. ఈ అంశంపై రచ్చ కొనసాగుతుండగానే... తమళనాడుకు చెందిన బీజేపీ నేత హెచ్.రాజా చేసిన ట్వీట్ ఇప్పుడు అగ్నికి ఆజ్యం పోసింది. 'అసలు లెనిన్ ఎవరు? ఇండియాతో ఆయనకు ఉన్న సంబంధం ఏమిటి? త్రిపురలో ఆయన విగ్రహాన్ని తొలగించాల్సిందే. ఇవాళ త్రిపురలో లెనిన్... రేపు కుల తీవ్రవాది రామస్వామి నాయకర్' అంటూ ట్విట్టర్ ద్వారా సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజా వ్యాఖ్యలపై తమిళనాడులో రాజకీయ వివాదం చెలరేగింది. ఆయన వ్యాఖ్యలను తమిళ పార్టీలు తప్పుబట్టాయి. రాజాను వెంటనే అరెస్ట్ చేయాలని... గూండా యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. పెరియార్ విగ్రహాన్ని టచ్ చేస్తే... తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాయి. అయితే, తన వ్యాఖ్యలపై తీవ్ర వివాదం చెలరేగడంతో... తన ట్వీట్ ను హెచ్.రాజా తొలగించారు.

మావోల ప్రతీకారం... హైదరాబాద్ డిపో బస్సు దగ్ధం

- ప్రయాణికుల ముందే కానిస్టేబుల్ కాల్చివేత!
- భారీ ఎన్ కౌంటర్ కు ప్రతీకారం
- 1న సరిహద్దుల్లో జరిగిన ఎన్ కౌంటర్
- రెండు బస్సులు, టిప్పర్, ట్రాక్టర్ కాల్చివేత
- నేతలు జాగ్రత్తగా ఉండాలంటున్న పోలీసులు
- జవాన్ వీరోచిత పోరాటం... పలాయనం చిత్తగించిన మావోలు!
- జవాన్ ఏకే-47ని ఎత్తుకుపోయేందుకు మావోల విఫలయత్నం
- వట్టిచేతులతో పారిపోయేలా చేసిన జవాన్
- ఆయనపై పోలీసు అధికారుల ప్రశంసలు



న్యూఢిల్లీ: ఇటీవల తెలంగాణ, చత్తీస్ గఢ్ సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్ కౌంటర్ కు ప్రతీకారం తీర్చుకునే చర్యలకు దిగారు మావోయిస్టులు. హైదరాబాద్ నుంచి జగ్దల్ పూర్ కు బయలుదేరిన ఆర్టీసీ బస్సును సుకుమా జిల్లా దోర్నపాల్ సమీపంలోని కుర్తి గ్రామం సమీపంలో బస్సును అటకాయించి ప్రయాణికులను దించివేసి, బస్సును దగ్ధం చేశారు. డీజిల్ ట్యాంకును పగలగొట్టిన మావోయిస్టులు, ఆయిల్ ను చల్లి నిప్పంటించారు. ఆపై అదే దారిలో వస్తున్న ఓ ప్రైవేటు బస్సును, టిప్పర్‌ను, ఓ ట్రాక్టరును తగులబెట్టారు. బస్సులో ప్రయాణిస్తున్న ఓ యువకుడిని కానిస్టేబుల్ అన్న అనుమానంతో ప్రయాణికుల ముందే అతన్ని కాల్చి చంపారు. ఆపై మావోయిస్టులు సమీపంలోని అడవుల్లోకి పారిపోగా, ప్రయాణికులు, డ్రైవర్లు దగ్గర్లోనే ఉన్న సీఆర్పీఎఫ్ క్యాంపునకు చేరుకున్నారు. ఈ నెల 1న జరిగిన ఎన్ కౌంటర్ లో 10 మంది మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. కాగా, ఈ ప్రాంతంలోని తెలంగాణ ప్రజా ప్రతినిధులు తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఎటువంటి పర్యటనలూ చేయరాదని పోలీసు అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల నేతలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓ జవాన్ వీరోచిత పోరాటంతో మావోలు పలాయనం చిత్తగించారు. వివరాల్లోకెళితే, 33 ఏళ్ల గోంజీ మట్టామి గఢ్చిరోలి ప్రధాన కార్యాలయంలో 2006 నుంచి జవాన్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆయన పలు ఎన్‌కౌంటర్లలో చురుగ్గా పాల్గొన్నాడు. ఆదివారం నాడు కూడా తన ధైర్యసాహసాలను మరోసారి ప్రదర్శించాడు. గఢ్చిరోలిలోని ఈతపల్లి తాలూకా, జాంబియా గట్టలో రద్దీగా ఉన్న మార్కెట్‌లో ఓ యాక్షన్ టీమ్‌కి చెందిన నలుగురు మావోయిస్టులతో అతను పోరాడాడు. తన ఏకే-47 రైఫిల్‌ను, మేగజైన్లను ఎత్తుకెళ్లిపోవడానికి వారు చేసిన ప్రయత్నాన్ని తిప్పికొట్టాడు. ఈ ప్రయత్నంలో తన ఛాతీపై వారు చేసిన గాయాన్ని సైతం ఆయన లక్ష్యపెట్టలేదు. వారితో వట్టి చేతులతోనే పోరాడి ఔరా అనిపించుకున్నాడు. రద్దీ మార్కెట్‌లో వారిపై తన రైఫిల్‌తో కాల్పులు జరుపుతూ ఆయన చేసిన పోరాటం అక్కడి వారందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. చివరకు మావోయిస్టులే భయపడి పారిపోయేలా చేశాడు. పోలీసు శాఖ అంతటా ఇప్పుడు మట్టామి వీరోచిత పోరాటాల గురించే చర్చించుకుంటున్నారు. ఆయన చూపిన ధైర్యసాహసాలకు వచ్చే ఏడాది ప్రభుత్వం అతనికి అవార్డును బహూకరించే అవకాశమున్నట్లు భావిస్తున్నారు. మట్టామి ప్రస్తుతం ఆరెంజ్ సిటీ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఓసీహెచ్‌ఆర్ఐ)లో చికిత్స పొందుతున్నాడు. ఛాతీకి గాయమైనప్పటికీ ఆయన హుషారుగా పలకరిస్తుండటం అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేస్తోంది.

శృంగారానికి కనీస వయసును ప్రతిపాదన



న్యూఢిల్లీ: శృంగారానికి పరస్పర సమ్మతి పరంగా ఫ్రాన్స్ ప్రభుత్వం సరికొత్త ప్రతిపాదన చేసింది. ఇందుకు కనీస వయసును 15 ఏళ్లుగా ప్రతిపాదించింది. ఇటీవల ఇద్దరు 11 ఏళ్ల అమ్మాయిలతో వయోజనులైనపురుషులు శృంగారంలో పాల్గొన్న కేసులను పరిశీలించిన పిదప ప్రభుత్వం ఈ మేరకు ప్రతిపాదిస్తుండటం గమనార్హం. ఫ్రాన్స్‌లో ఇలాంటి చట్టం ఇప్పటివరకు లేదు. ఈ తరహా చట్టం రానుండటం ఇదే మొదటిసారి. తాజా ప్రతిపాదనకు సంబంధించిన బిల్లును ఈ నెలాఖర్లో పార్లమెంటుకు నివేదించనున్నట్లు ప్రభుత్వ మహిళా వ్యవహారాల కార్యాలయం తెలిపింది. కాగా, అంతకుముందు ఈ వయసును 13 ఏళ్లుగా నిర్ణయించాలని అధికారులు చర్చించారు. కానీ, దేశాధ్యక్షుడు ఎమాన్యువల్ మేక్రాన్ సహా పలువురు ఈ వయసు అంతకంటే కాస్త ఎక్కువగా ఉంటే బావుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాగా, ఇటీవల దిగ్భ్రాంతికి గురిచేసిన రెండు కేసుల్లో 11 ఏళ్ల మైనర్లతో శృాఎంగారం చేసినట్లు పురుష వయోజనులపై ఆరోపణలు వచ్చాయి. ఫ్రెంచ్ చట్టం ప్రకారం ఇది సమ్మతమేనన్న భావనతో వారు ఈ చర్యకు పాల్పడినట్లు అధికారులు తెలిపారు.

ఈ నేపథ్యంలో కనీస వయసు 15 ఏళ్లుగా ఉండాలనే ప్రతిపాదన తెరపైకి రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

రిజర్వేషన్లు 50 శాతం దాటొద్దని రాజ్యాంగంలో ఎక్కడా లేదు: ఎంపీ కవిత



న్యూఢిల్లీ: రిజర్వేషన్లు 50 శాతం మించరాదని రాజ్యాంగంలో ఎక్కడా లేదని టీఆర్ ఎస్ ఎంపీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఢిల్లీ లో ఆమె మాట్లాడుతూ, రిజర్వేషన్లను పెంచొద్దని రాజ్యాంగంలో ఎక్కడా చెప్పలేదని, ఒక తీర్పులో సుప్రీంకోర్టు మాత్రమే చెప్పిందని అన్నారు. అంతే కాకుండా అవసరమైన చోట 50 శాతం మించి రిజర్వే షన్లు ఇవ్వొచ్చని న్యాయస్థానం సూచించిందని ఆమె తెలిపారు. మైనార్టీలు ఇతర అన్ని వర్గాల కంటే వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేసిన ఆమె, తెలంగాణ ప్రభుత్వం మైనార్టీలకు ఇచ్చిన రిజర్వేషన్లను మతపరమైన రిజర్వేషన్లు అనడం సరికాదని సూచించారు. రిజర్వేషన్లపై అధికారాన్ని రాష్ట్రాలకు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణకు పారిశ్రామిక రాయితీలు కల్పించాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

ముస్లింలు అయోధ్యపై హక్కులు వదులుకోవాలి

శ్రీశ్రీ రవిశంకర్ సూచన



న్యూఢిల్లీ: అయోధ్యలో రామమందిర సమస్య పరిష్కారం కాకపోతే భారతదేశం, సిరియాలా మారుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవిశంకర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. గతకొన్ని రోజులుగా అయోధ్య సమస్యకు పరిష్కారం వెదుకుతున్న ఆయన, గత నెలలో బెంగళూరులో పలువురు హిందూ, ముస్లిం మతగురువులతో చర్చలు నిర్వహించిన సంగతి తెలిసిందే. అనంతరం పలు ముస్లిం సంఘాలు, ఆయనను ఈ వివాదానికి దూరంగా ఉండాలని సూచించాయి. ఈ నేపథ్యంలో స్పందించిన ఆయన, పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. వివాదాస్పద స్థలంలో ప్రార్థనలు చేయడాన్ని ఇస్లాం అంగీకరించదని ఆయన పేర్కొన్నారు. ముస్లింలు అయోధ్యపై హక్కులను పూర్తిగా వదులుకోవాలని ఆయన సూచించారు. అది వారు ప్రార్థనలు చేసే స్థలం కాదని ఆయన చెప్పారు. శ్రీరాముడు మరో స్థలంలో జన్మించినట్లు చెప్పలేమని ఆయన స్పష్టం చేశారు. అయోధ్యలోని వివాదాస్పద స్థలంపై ముస్లింలు హక్కులు వదులుకోవాలంటూ ఆధ్యాత్మిక గురువు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు శ్రీ శ్రీ రవిశంకర్ చేసిన సూచనపై మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. ఆయన (రవిశంకర్) రాజ్యాంగాన్ని నమ్మడం లేదు. చట్టాన్ని విశ్వసించడం లేదు. ఆయన తనే ఒక చట్టమని భావిస్తున్నారు. తాను చాలా పెద్దవాడినని, అందరూ తాను చెప్పేది వినాలని అనుకుంటున్నారు. ఆయన తటస్థవాది కాదు అంటూ అసదుద్దీన్ ఒవైసీ విమర్శించారు. చాలా కాలంగా అయోధ్య అంశంపై హిందూ, ముస్లింల మధ్య అంగీకారం కోసం శ్రీశ్రీ రవిశంకర్ క్ర్యాఎషి చేస్తున్న విషయం తెలిసిందే. ఉన్నట్టుండి వివాదాస్పద స్థలంలో ప్రార్థనలు చేయడాన్ని ఇస్లాం అంగీకరించదని, కనుక అయోధ్యపై హక్కులు వదులుకోవాలంటూ ముస్లింలకు రవిశంకర్ సూచన చేయడం సంచలనం రేపింది.

ములాయం రావణుడు : మంత్రి నంద్ గోపాల్ గుప్తా



లక్నో: ఉత్తరప్రదేశ్ పౌర విమానయాన మంత్రి నంద్ గోపాల్ గుప్తా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్‌ను కలియుగ రావణుడిగా, బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతిని శూర్పణఖగా అభివర్ణించి వివాదం రేపారు. అలహాబాద్ లో జరిగిన బహిరంగ సభలో ఆయనీ వ్యాఖ్యలు చేశారు. ఈ సభలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. నంద్ గోపాల్ మాట్లాడుతూ.. కలియుగంలో రావణుడు ములాయం సింగ్‌గా, ఆయన సోదరి శూర్పణఖ మాయావతిగా పుడతారు. వారు ముఖ్యమంత్రులు కూడా అవుతారని శ్రీరాముడు చెప్పాడు అని పేర్కొన్నారు. మంత్రి అక్కడితో ఆగకుండా సమాజ్‌వాదీ పార్టీ నేతలైన శివపాల్ యాదవ్‌ను కుంభకర్ణుడి (రావణుడి సోదరుడు) గా, అఖిలేశ్ యాదవ్‌ను మేఘనాథుడి (రావణుడి కుమారుడు) గా అభివర్ణించారు. మేఘనాథుడా.. నువ్వు రాష్ట్ర ప్రజలను మోసం చేసి ముఖ్యమంత్రివి అయ్యావు అని మంత్రి తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. మంత్రి అక్కడితోనూ ఆగకుండా ఢిల్లీ ముఖ్యమంత్రి అర్‌వింద్ కేజ్రీవాల్‌ను రావణుడి మేనమామ మారీచుడితో పోల్చారు.

ప్రధాని నరేంద్రమోదీ రాముడని, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హనుమంతుడిని మంత్రి అభివర్ణించారు. మంత్రి వ్యాఖ్యలపై ఎస్పీ అధికార ప్రతినిధి మాట్లాడుతూ ఆ వ్యాఖ్యలు మంత్రి మానసిక స్థితిని తెలుపుతున్నాయని విమర్శించారు. వారిది గాంధీని చంపిన నాథూరామ్ గాడ్సే భావజాలమని దుమ్మెత్తి పోశారు. వారు నిన్ననే ఎస్పీ, బీఎస్పీలను పాము, ముంగిసగా పోల్చారని గుర్తు చేశారు. గుప్తాను కేబినెట్ నుంచి తొలగించాలని బీఎస్పీ అధికార ప్రతినిధి ఉమ్మెద్ సింగ్ డిమాండ్ చేశారు. మంత్రి వ్యాఖ్యలకు బీజేపీ క్షమాపణలు చెప్పాల్సిందేనన్నారు. రానున్న ఉప ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

గుజరాత్ లో ఘోర రోడ్డు ప్రమాదం... 26 మంది మృత్యువాత



రాజ్‌కోట్: గుజరాత్ రాష్ట్రంలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ట్రక్ అదుపుతప్పి మురికి కాల్వలోకి బోల్తా కొట్టింది. దీంతో ట్రక్ లో ప్రయాణి స్తున్న వారిలో 26 మంది ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం. తొలుత మృతుల సంఖ్య 20 కాగా, ఆ తర్వాత 26కు పెరిగింది. ఓ పెళ్లికి సంబంధం చిన బృందాన్ని ట్రక్ తీసుకెళుతోంది. రాజ్ కోట్-భావ్ నగర్ హైవేపై వెళుతుం డగా రంఘోలా సమీపంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. తీవ్రంగా గాయపడిన 12 మంది స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్టు తెలుస్తోంది.

గుజరాత్‌లో ఈ ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. రంఘోలా వద్ద జరిగిన ప్రమాదంలో తమ ఆప్తులను కోల్పోయిన వారందరికీ సానుభూతి తెలియజేశారు. ఈ ప్రమాదం నిజంగా దురదృష్టకరం, బాధాకరం. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని నా ఆకాంక్ష అంటూ ప్రధాని ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు.

గోవా పాలనను ముగ్గురు మంత్రులకు అప్పగించిన పారికర్



ముంబై: గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్, తదుపరి చికిత్స నిమిత్తం విదేశాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో గోవా పాలనా బాధ్యతలను ముగ్గురు మంత్రులకు అప్పగించారు. గత నెలలో దాదాపు రెండు వారాలకు పైగా ముంబైలో తన అనారోగ్యానికి చికిత్స చేయించుకు న్నప్పటికీ, స్వస్థత చేకూరలేదన్న సంగతి తెలిసిందే. గత వారంలో మరోసారి ముంబైకి వెళ్లిన ఆయన, ఇక విదేశాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఆయనకు వచ్చిన ఆరోగ్య సమస్య ఏంటన్నది మాత్రం బీజేపీ శ్రేణులు బయట పెట్టడం లేదు. కాగా, ఫిబ్రవరి 15 న తీవ్ర అస్వస్థతతో ఉన్న ఆయన ముంబైలోని లీలావతి హాస్పిటల్ లో చికిత్స తీసుకున్న సంగతి విదితమే. ఆపై గోవా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరైన ఆయన, రెండు రోజుల్లోనే అంటే, ఫిబ్రవరి 25న మళ్లీ గోవా మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. ఆ సమయంలో పారికర్ డీ హైడ్రేషన్, లో బీపీతో బాధ పడుతున్నట్టు వైద్యులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఆయన ఆరోగ్యం స్థిరంగానే ఉందని సీఎం కార్యాలయం ప్రకటించింది. ఈ నెల 1న హాస్పిటల్ నుంచి బయటకు వచ్చిన ఆయన, ఆపై మరో రెండు రోజుల వ్యవధిలో ముంబైకి వెళ్లాల్సి వచ్చింది.

శ్రీలంకలో చెలరేగిన హింస... ఎమర్జెన్సీ విధింపు




న్యూఢిల్లీ: గత కొన్నేళ్ల నుంచి ప్రశాంతంగా ఉన్న శ్రీలంకలో మరోసారి ఉద్రిక్తతలు తలెత్తాయి. పలు ప్రాంతాల్లో శాంతిభద్రతలు అదుపుతప్పాయి. ఈ నేపథ్యంలో దేశాధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన నేతృతత్వంలో భేటీ అయిన కేబినెట్... ఎమర్జెన్సీ విధించాలని నిర్ణయం తీసుకుంది. ఈ రోజు నుంచి 10 రోజుల పాటు ఎమర్జెన్సీ అమల్లో ఉంటుందని మంత్రి దిస్సనాయకే మీడియాకు తెలిపారు. సెంట్రల్ శ్రీలంకలో అతి పెద్ద నగరమైన క్యాండీలో గత వారం రోజులుగా హింసాయుత ఘటనలు జరుగుతున్నాయి. మైనార్టీ వర్గీయులపై మెజారిటీ వర్గాలకు చెందినవారు వరుస దాడులకు పాల్పడుతున్నారు. ఈ దాడులు క్రమంగా ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపిస్తుండటంతో... ప్రభుత్వం అలర్ట్ అయింది. లేట్ అయ్యేకొద్దీ పరిస్థితులు మరింత దిగజారుతాయనే అంచనాలతో ఎమర్జెన్సీ విధించాలని నిర్ణయం తీసుకుంది.

అత్యంత అరుదైన వ్యాధి నాకు సోకింది



ముంబై! పలు భారతీయ భాషల్లో నటించి, తన విలక్షణ నటనతో సినీ ప్రేక్షకులకు ఎంతో దగ్గరైన నటుడు ఇర్ఫాన్ ఖాన్ ఓ అత్యంత అరుదైన వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని ఇర్ఫాన్ స్వయంగా తన ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేశాడు. గత 15 రోజులుగా తాను వణికిపోతున్నానని ఓ రేర్ డిసీజ్ తన శరీరంలో ఉందని డాక్టర్లు తేల్చారని చెప్పాడు. తనకున్న రుగ్మతపై అభిమానులు ఎవరికి తోచినట్టు వారు ఊహించుకోవద్దని, మరో వారం పది రోజుల్లో ఈ రోగం గురించిన మొత్తం విషయాన్ని వెల్లడిస్తానని, తనకు మేలు కలగాలని కోరుకోవాలని విజ్ఞప్తి చేశాడు. కొన్నిసార్లు నిద్రలేవగానే దిగ్భ్రాంతి చెందే విషయాలు వినాల్సి వస్తుందని, కొంతకాలం నుంచి సస్పెన్స్ స్టోరీగా సాగిన తన జీవితంలో పెను మార్పు వచ్చిందని అన్నాడు. విభిన్నమైన కథలను ఎంచుకునే తనకు అటువంటి వ్యాధే సోకిందని, ఈ రోగానికి తలవంచే పరిస్థితి లేదని, పోరాడి తీరుతానని ఇర్ఫాన్ ఖాన్ చెప్పాడు. దీన్నుంచి బయట పడేందుకు తన కుటుంబం, స్నేహితులు మార్గాన్వేషణ చేస్తున్నారని చెప్పాడు. ఇక ఇర్ఫాన్ పోస్టును చూసిన అభిమానులు బాధతో ఓదార్పు మెసేజ్ లు పెడుతున్నారు.

దేశంలో ఉన్నది ఒక్కటే ఓటు బ్యాంకు అదే మోడీ ఓటు బ్యాంకు: యోగి ఆదిత్యనాథ్



లక్నో: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మరోసారి మోదీ నామ స్మరణ చేశారు. ఆ రాష్ట్రంలోని ఫూల్పూర్, గోరక్‌పూర్ లోక్ సభ స్థానాల్లో ఉప ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. మంగళవారం ఈ రెండు నియోజకవర్గాల పరిధిలో ఆరు ర్యాలీల్లో ఆదిత్యనాథ్ పాల్గొని అక్కడి నుంచి కర్ణాటక రాష్ట్రంలో ప్రచారానికి వెళ్లనున్నారు. యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి కావడంతో ఆయన ప్రాతినిధ్యం వహించిన గోరక్ పూర్ లోక్ సభ స్థానం ఖాళీ అయింది. ఇక్కడి నుంచి యోగి ఐదు పర్యాయాలు ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు. ఉప ఎన్నికలు జరిగే రెండు స్థానాల్లోనూ ఎస్పీ, బీఎస్పీ పరస్పర సహకారంతో ముందుకు వెళ్లనున్నట్టు వచ్చిన వార్తలపై ప్రచారంలో భాగంగా యోగి స్పందించారు. ఉప ఎన్నికల్లో వీరి పొత్తు ఎటువంటి ప్రభావం చూపించదన్నారు. దేశంలో ఒకటే ఓటు బ్యాంకు ఉంది. అది మోదీ ఓటు బ్యాంకు. కులం, ప్రాంతం ఆధారిత ఓటు బ్యాంకు రాజకీయాలకు కాలం చెల్లింది. ఎస్పీకి బీఎస్పీ సహకారం అందించడం పొత్తు కాదు. అదో ఒప్పందం. అపవిత్ర ఒప్పందం. ప్రజల మనోభావాలను అవహేళన చేయడం అంటూ యోగి ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకుని విమర్శలు సంధించారు.

టెస్టుల్లో కోహ్లీ ర్యాంక్ యదాతథం

దుబాయ్ : తాజాగా విడుదలైన ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ జాబితాలో భారత పరుగుల యంత్రం విరాట్ కోహ్లీ 912 పాయింట్లతో తన పాత (రెండో) ర్యాంక్ స్థానంలో యాథాతథంగా కొనసాగుతున్నాడు. కోహ్లీకంటే మరో 30 పాయింట్లు ఎక్కువగా దక్కించుకున్న ఆస్ట్రేలియా సారథి స్టీవ్ స్మిత్ (947) మొదటి స్థానంలో కొనసాగుతుండా... ఇంగ్లాండ్‌కు చెందిన జో రూట్ (881) మూడు స్థానంలో ఉన్నాడు. మరో భారత ఆటగాడు పుజారా (810) మాత్రమే భారత్ నుంచి టాప్-10లో చోటు దక్కించుకున్న ఘనతను సొంతం చేసుకున్నాడు. ప్రస్తుతం అతడు ఆరో ర్యాంకుతో సరిపెట్టుకున్నాడు. ఇక బౌలర్ల జాబితాను పరిశీలిస్తే జేమ్స్ అండర్సన్ (ఇంగ్లాండ్, 887), రబాడ (దక్షిణాఫ్రికా, 873), రవీంద్ర జడేజా (భారత్, 844) తొలి మూడు స్థానాల్లో కొనసాగుతుండగా... స్పిన్ మాంత్రికుడు రవిచంద్రన్ అశ్విన్ ఒక స్థానం కోల్పోయి ఆరో స్థానంలోకి దిగజారాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ వరుసగా... రెండు, మూడు స్థానాల్లో కొనసాగుతున్నారు. ఇదిలా ఉండగా... బంగ్లాదేశ్‌కు చెందిన షకీబ్ అల్ హాసన్ యథావిధిగా అగ్రస్థానంలోనే ఉన్నాడు.



శ్రీలంకలో మన జట్టు భద్రతపై
బీసీసీఐ ఆందోళన



కొలంబో : శ్రీలంకలో చోటు చేసుకున్న మత ఘర్షణల నేపథ్యంలో అక్కడ అత్యవసర పరిస్థితి ప్రకటించారు. పది రోజుల పాటు ఎమర్జెన్సీని విధిస్తున్నట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. కాండీ జిల్లాలో బౌద్ధులు, ముస్లింల మధ్య తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్న నేపథ్యంలో... ఈ అల్లర్లు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే ప్రస్తుతం టీ20 ముక్కోణపు సీరీస్‌లో పాల్గొనేందుకు టీమిండియా శ్రీలంకలో పర్యటిస్తోంది. ప్రేమదాస స్టేడియంలో జరిగే అన్ని మ్యాచ్‌లకు అనుకూలంగా ఉండేందుకు భారత జట్టు ప్రస్తుతం కొలంబోలో బస సేసింది. అయితే అక్కడ అత్యవసర పరిస్థితి ప్రకటించిన నేపథ్యంలో టీమిండియా భద్రతపై బీసీసీఐ ఆందోళన వ్యక్తం చేసింది. జట్టు సభ్యులకు తగిన భద్రత కల్పించేలా చూడాలని బీసీసీఐ సీనియర్ అధికారి రాజీవ్ శుక్లా భారత ప్రభుత్వాన్ని కోరారు. అయితే ప్రస్తుతం కొలంబోలో పరిస్థితి అంతా సవ్యంగానే ఉన్నట్లు భారత జట్టుతో ఉన్న బీసీసీఐ అధికారులు తెలిపారు. మ్యాచ్‌కు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేవని వెల్లడించారు. శ్రీలంకలో పది రోజుల అనంతరం పరిస్థితులను బట్టి అత్యవసర స్థితి పొడిగించాలా వద్దా? అనే దానిపై అప్పటి పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోనున్నారు.

టాస్ కోసం బంగారు నాణెం



కొలంబో : భారత్-బంగ్లాదేశ్-శ్రీలంక మధ్య ప్రారంభం కానున్న ముక్కోణపు టీ20 సిరీస్ కోసం లంక ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. 70 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరువుకుంటున్న నేపథ్యంలో శ్రీలంక క్రికెట్ బోర్డు ఈ ముక్కోణపు సిరీస్‌ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మ్యాచ్ ప్రారంభానికి ముందు వేసే టాస్ కోసం లంక బోర్డు ప్రత్యేకంగా బంగారు నాణేన్ని తయారు చేయించింది. ఈ విషయాన్ని బోర్డు అధ్యక్షుడు తిలంగ సుమతిపాల తెలిపారు. ఈ సిరీస్‌లో ఫైనల్‌తో కలిపి మొత్తం ఏడు మ్యాచ్‌లు జరగనున్నాయి. ప్రతి మ్యాచ్ ప్రారంభానికి ముందు వేసే టాస్ కోసం ప్రత్యేకంగా ఏడు నాణేలను తయారు చేయించాం. ఈ నాణెలకు బంగారం పూత వేయించాం అని ఆయన తెలిపారు. టోర్నీలో భాగంగా మంగళవారం భారత్-శ్రీలంక మధ్య జరగనున్న మ్యాచ్ కోసం అందుబాటులో ఉంచిన టికెట్లన్నీ హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. రాత్రి 7గంటలకు ప్రారంభమైన మ్యాచ్‌లో ఆతిథ్య శ్రీలంక భారత్‌పై 5 వికెట్ల తేడాతో ఘన విజయం సొంతం చేసుకుంది.

'శ్రీలంక' నుంచి సచిన్ ఆహ్వానం



న్యూఢిల్లీ : మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్‌కు శ్రీలంక నుంచి ప్రత్యేక ఆహ్వానం అందింది. శ్రీలంక ఈ ఏడాది 70 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్న నేపథ్యంలోనే భారత్, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డులతో చర్చించి నిదహాస్ ముక్కోణపు టీ20 సీరీస్‌కు ఆతిథ్యం ఇచ్చింది. ఈ సందర్భంగా శ్రీలంక క్రికెట్ బోర్డు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్‌కు ప్రత్యేక ఆహ్వానం పంపింది. వేడుకల్లో పాల్గొనాలని, మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించాలని బోర్డు అధ్యక్షుడు తిలంగ సుమతిపాల సచిన్‌కు రాసిన లేఖలో పేర్కొన్నాడు. శ్రీలంక బోర్డు లేఖకు స్పందించిన సచిన్... బిజీ షెడ్యూల్ కారణంగా రాలేకపోతున్నానని తెలిపాడు. 70 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరువుకుంటున్న లంకకు, ఆ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపాడు. గతంలో భారత్ నిదహాస్ ట్రోఫీలో ఆడిన సమయంలో శ్రీలంకతో జరిగిన ఫైనల్లో గంగూలీ-సచిన్ కలిసి తొలి వికెట్‌కు 252 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ఇప్పటి వరకు అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి వికెట్‌కు అత్యధిక పరుగులు సాధించిన జోడీ ల్లో ఈ జోడీ ఏడో స్థానంలో కొనసాగుతోంది. శ్రీలంక 50 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించిన సమయంలో భారత్-శ్రీలంక-న్యూజిలాండ్ మధ్య ముక్కోణపు వన్డే సీరీస్ నిర్వహించిన సంగతి తెలిసిందే.

టాప్-50లోకి పేస్



న్యూఢిల్లీ : భారత టెన్నిస్ డబుల్స్ క్రీడాకారుడు లియాండర్ పేస్ తన అంతర్జాతీయ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో పుంజుకున్నాడు. అతను మళ్లీ ర్యాంకింగ్‌లో టాప్-50లో చోటు సంపాదించాడు. ఇటీవల దుబాయ్ టెన్నిస్‌ఛాంపియన్‌షిప్‌లో జామి సెరెటాని జోడీగా రన్నరప్‌గా నిలిచిన పేస్... ఆరు స్థానాలు మెరుగుపరుచుకుని 46వ ర్యాంకుకు చేరుకున్నాడు. రోహన్ బోపన్న (20), దివిజ్‌శరణ్ (44) ర్యాంకుల్లో మార్పులేమీ చోటు చేసుకోలేవు. పూరవ్ రాజా 62వ ర్యాంకులో ఉండగా... విష్ణువర్ధన్ కెరీర్‌లోనే అత్యుత్తమంగా 99వ ర్యాంకులో నిలిచాడు. సింగిల్స్‌లో యూకి బాంబ్రి ఐదు ర్యాంకులు కోల్పోయి 110వ స్థానంలో నిలవుగా... రామ్‌కుమార్ (135), సుమిత్ నగాల్ (223), ప్రజ్నేశ్ గుణ్నేశ్వరన్ (235) తర్వాత ర్యాంకుల్లో కొనసాగుతున్నారు. మహిళల డబుల్స్‌లో సానియామీర్జా 13 ర్యాంకులోనే కొనసాగుతోంది.

భారత్‌కు షాక్



- ధావన్ సూపర్ ఇన్నింగ్స్ వృథా
- భారత్ ఆశలకు గండికొట్టిన పెరీరా
- 5 వికెట్ల తేడాతో తొలి మ్యాచ్‌లో భారత్ పరాజయం
- మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కైవసం చేసుకున్న కుశాల్



కొలంబో : సౌతాఫ్రికా గడ్డపై అప్రతిహాస విజయాలను నమోదు చేసిన టీమిండియా శ్రీలంక గడ్డపై బొక్కబోర్లా పడింది. బంగ్లాదేశ్, శ్రీలంక, భారత్‌ల మధ్య మంగళవారం ప్రారంభమైన టీ20 ముక్కోణపు సీరీస్‌లో భాగంగా మంగళవారం నాడు ఇక్కడ (ప్రేమదాస స్టేడయంలో) భారత్-శ్రీలంక మధ్య తొలి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో అనూహ్యంగా రాణించిన ఆతిథ్య శ్రీలంక టీమిండియాకు గట్టి షాకిచ్చింది. ఆఖరు వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో శ్రీలంక ఐదు వికెట్ల తేడాతో విజయాన్ని కైవసం చేసుకుంది. శ్రీలంక బ్యాట్స్‌మెన్‌లలో కుశాల్ పెరీరా (66; 37 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లు) దూకుడుకు తోడు గుణతిలకా (19), షనకా (15 నాటౌట్), తిషారా పెరీరా (22 నాటౌట్)లు సమయోచితంగా బ్యాటింగ్ చేసి శ్రీలంకకు చక్కటి విజయాన్ని అందించారు.

తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ విసిరిన 175 పరుగుల విజయ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో శ్రీలంక కుశాల్ మెండిస్ (11) వికెట్‌ను ఆదిలోనే కోల్పోయింది. ఆ తర్వాత కుశాల్ పెరీరా, గుణతిలకా జోడి లంక స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. ఈ జోడి ఐదు ఓవర్లు ముగిసేసరికి లంక స్కోరును 70 పరుగులకు చేర్చింది. కాగా, గుణతిలకా అవుటైన తర్వాత పెరీరా రన్‌రేట్‌ను కాపాడుకుంటూ వచ్చాడు. అయితే చండిమాల్ (14), కుశాల్ పెరీరాలు అవుటైన తర్వాత మ్యాచ్‌పై భారత్ పట్టుబిగించినట్లే కనిపించింది. కానీ చివరి ఓవర్లలో షనకా, తిషారా పెరీరాలు బ్యాట్‌ను ఝళిపించడంతో శ్రీలంక 18.3 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి అద్భుత విజయం సాధించింది.

అంతకుముందు భారత్ జట్టు నిర్ణీత ఓవర్లలో 174 పరుగులు చేసింది. టాస్ కోల్పోవడంతో శ్రీలంక నిర్ణయం మేరకు బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఆరంభంలోనే గట్టి షాట్ ఎదుర్కొన్నది. రోహిత్ శర్మ (0), సురేష్‌రైనా (1) ఇద్దరు విఫలం కావడంతో భారత శిబిరంలో నిరాశ అలుముకుంది. ఆ తరువాత క్రీజ్‌లోకి వచ్చిన వారితో జాగ్రత్తగా బ్యాటింగ్ కొనసాగించిన శిఖర్ ధావన్ (90; 49 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సర్లు) మెరుపులకు తోడు మనీష్ పాండే (37), రిషబ్ పంత్ (23)లు ఫర్వాలేదనిపించడంతో టీమిండియా గౌరవప్రదమైన స్కోరు (175)ను సాధించకల్గింది. ఈ తరుణంలో శిఖర్ ధావన్‌కు జత కలిసిన మనీష్ పాండే ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. ఒకవైపు ధావన్ విరుచుకుపడితే, మనీష్ కుదురుగా బ్యాటింగ్ చేశాడు. వీరిద్దరూ కలిసి 95 పరుగులు జోడించిన తర్వాత మనీష్ పెవిలియన్‌కు చేరాడు. దాంతో 104 పరుగుల వద్ద భారత్ మూడో వికెట్‌ను నష్టాపోయింది. ఆపై రిషబ్ పంత్-ధావన్‌ల జోడి స్కోరు బోర్డును ముందుకు తీసుకెళ్లింది. ఈ జోడీ 49 పరుగుల భాగస్వామ్యాన్ని జత చేయడంతో భారత్ జట్టు గౌరవప్రదమైన స్కోరును నమోదు చేసింది. శ్రీలంక బౌలర్లలో చమీరా రెండు వికెట్లు సాధించగా, నువాన్ ప్రదీప్, జీవన్ మెండిస్, గుణతిలకాలు తలో వికెట్ సాధించారు.

విజయ్ శంకర్ అరంగేట్రం

భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న ముక్కోణపు సీరీస్‌లో భాగంగా భారత్, శ్రీలంక మధ్య కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో తొలి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత్‌కు రోహిత్‌శర్మ, శ్రీలంక జట్టుకు చండిమాల్ కెప్టెన్‌గా వ్యవహరించారు. కాగా ఈ మ్యాచ్‌లో ఓ ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. అదేమిటంటే... సీనియర్ ఆటగాళ్లు ఐదుగురు భారత జట్టుకు దూరం అయిన నేపథ్యంలో బ్యాటింగ్ ఆల్ రౌండర్ విజయ్ శంకర్ అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. లంకతో మ్యాచ్‌లో విజయ్ శంకర్ తుది 11 మంది జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఇటీవల సఫారీలతో జరిగిన టీ20 సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్... అదే ఊపును ఇక్కడ పునరావతం చేయలేకపోయింది. మరొకవైపు గత ఏడాది వరుసగా పరాజయాలతో సతమతమైన శ్రీలంక ఇటీవల బంగ్లాదేశ్ పర్యటనలో వన్డే టోర్నీ, టెస్టు సిరీస్ నెగ్గి ఆత్మవిశ్వాసం కూడగట్టుకుంది. అదే ఊపును సొంతగడ్డపై కొనసాగించిన శ్రీలంక యువ జట్టు భారత్ జోరుకు కళ్లెంవేసి శుభారంభం చేసింది.

ఐపీఎల్ ఆడకపోవడం బాధగా ఉంది



ఇంగ్లాండ్ : ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో ఆడలేకపోవడంపై ఇంగ్లాండ్ టెస్టు క్రికెట్ జట్టు సారథి జో రూట్ ఆవేదన వ్యక్తం చేశాడు. తాజాగా రూట్ మీడియాతో మాట్లాడుతూ.. ఐపీఎల్‌లో ఆడకపోవడం చాలా బాధగా ఉంది. ఎందుకంటే ఒక వేళ నేను ఈ టోర్నీలో ఉండే ఎక్కువ టీ20 క్రికెట్ ఆడే అవకాశం దక్కేది. డబ్బు కోసం ఈ లీగ్ ఆడాలని నేనెప్పుడూ అనుకోలేదు. ఈ ఏడాది జనవరిలో నిర్వహించిన వేలంలో నేను అమ్ముడుపోలేదు. ఇది కొంత నిరుత్సాహానికి గురి చేసింది. పరిస్థితులను నేను అర్థం చేసుకోగలను అని రూట్ తెలిపాడు. 2016 నుంచి ఇంగ్లాండ్ ఆడిన 13 టీ20ల్లో నేను కేవలం 5 మాత్రమే ఆడాను. రెండేళ్లలో టీ20 ప్రపంచకప్ జరగనుంది. వీలైనంత ఎక్కువ టీ20 క్రికెట్ ఆడితేనే ప్రపంచకప్‌లో రాణించగలం. ఐపీఎల్ టోర్నీలో ఆడితే ఆటగాళ్లకు ఎంతో అనుభవం వస్తుంది. ఈ టోర్నీలో చోటు దక్కి ఉంటే బాగుండేది అని రూట్ అన్నాడు. రూ. 2కోట్ల కనీస ధరకు వేలానికి అందుబాటులోకి వచ్చిన రూట్‌ను దక్కించుకోవడానికి ఏ ఫ్రాంఛైజీ ఆసక్తి కనబరచలేదు. సహచర ఆటగాడు బెన్ స్టోక్స్ గత ఏడాది, ఈ ఏడాది వేలంలో రికార్డు స్థాయిలో అమ్ముడుపోయాడు. అతన్ని గత ఏడాది రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్ దక్కించుకుంటే ఈ ఏడాది రాజస్థాన్ రాయల్స్ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే.

వెల్‌కమ్ దినేష్



న్యూఢిల్లీ : ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)-11 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్ కొత్త కెప్టెన్‌గా ఎంపికైన దినేశ్ కార్తీక్‌ను ఆ జట్టు సహ యజమాని, బాలీవుడు నటుడు షారుఖ్ ఖాన్ అభినందించారు. 'సరికొత్త సీజన్‌లో అడుగు పెడుతున్న సందర్భంగా మా సారథిగా దినేశ్‌కు స్వాగతం పలుకుతున్నాం. గత మా కెప్టెన్ల మాదిరిగానే మీరూ కోల్‌కతా జట్టును ముందుకు తీసుకెళతావని తెలుసు' అని షారుఖ్ ట్వీట్ చేశారు. వచ్చే ఐపీఎల్‌కు గాను దినేశ్ కార్తీక్‌ను కేకేఆర్ కెప్టెన్‌గా నియమించిన సంగతి తెలిసిందే. గతంలో కోల్‌కతా నైట్‌రైడర్స్ కెప్టెన్‌గా పనిచేసిన గౌతం గంభీర్‌ను వదిలేసుకున్న ఆ జట్టు యాజమాన్యం... ఈ సీజన్‌లో ఎవరికి కెప్టెన్సీ బాధ్యతలు అప్పచెప్పాలి అనే దానిపై లోతుగా విశ్లేషించింది. ఈ క్రమంలోనే కార్తీక్‌తో పాటు రాబిన్ ఉతప్ప, సునీల్ నరైన్‌ల పేర్లు ప్రధానంగా వినిపించాయి. అయితే దినేశ్ కార్తీక్‌నే సారథిగా నియమించడానికి కేకే ఆర్ మొగ్గుచూపింది. గత ఐపీఎల్ సీజన్‌లో గుజరాత్ లయన్స్‌కు ఆడిన దినేశ్ కార్తీక్... ఈ సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ కొనుగోలు చేసింది. ఈ ఏడాది జనవరి చివరి నెలలో జరిగిన ఐపీఎల్ వేలంలో కార్తీక్‌కు రూ. 7.4 కోట్లు చెల్లించి కేకేఆర్ దక్కించుకుంది. గత సీజన్‌లో దినేశ్ కార్తీక్... 14 మ్యాచ్‌ల్లో 361 పరుగులు నమోదు చేశాడు. మొత్తం 152 మ్యాచ్‌ల ఐపీఎల్ అనుభవం ఉన్న దినేశ్ 2,903 పరుగులు సాధించాడు. ఇందులో14 హాఫ్ సెంచరీలున్నాయి. ఇతనొక నమ్మదగిన బ్యాట్స్ మన్ కావడంతో పాటు వికెట్ కీపర్‌గా కూడా ప్రభావం చూపే క్రికెటర్ అని భావించిన కోల్‌కతా మేనేజ్‌మెంట్ దినేశ్‌కే జట్టు పగ్గాలు అప్పచెప్పేందుకు ఆసక్తి కనబరించింది. తమిళనాడుకు చెందిన దినేష్ కార్తిక్ దేశవాళీ క్రికెట్‌లో చక్కని ఆటతీరుతో రాణించాడు. సారథిగా 2019-10 విజయ్ హజారే ట్రోఫీని తమిళనాడుకు అందించాడు. 2017లో ఇండియా రెడ్‌కు సారథ్యం వహించి దులీప్ ట్రోఫీని కైవసం చేసుకున్నాడు.

కోహ్లీ జట్టుకు ధోనీనే జనరల్

- ఐపీఎల్‌లో కోహ్లీ, ధోనీకి బౌలింగ్ చేయాలి
- భారత మణికట్టు మాంత్రికుడు కుల్‌దీప్



న్యూఢిల్లీ : విరాట్ కోహ్లీ జట్టు (ఆర్మీ)లో మహేంద్ర సింగ్ ధోనీ జనరల్ లాంటి వాడని పోల్చాడు మణికట్టు స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్. వికెట్ల వెనుక నిల్చుని బౌలర్లకు ఎంతటి విలువైన సలహాలు ఇస్తూ ఉంటాడో మనం ఎన్నోసార్లు ప్రత్యక్షంగా చూశాం. సఫారీ గడ్డపై దక్షిణాఫ్రికాతో జరిగిన చివరి వన్డేలో గాయం కావడంతో కుల్‌దీప్ టీ20 సిరీస్‌కు దూరమయ్యాడు. అంతేకాదు శ్రీలంకలో జరగనున్న టీ20 ముక్కోణపు సిరీస్ నుంచి బీసీసీఐ కుల్‌దీప్‌కు విశ్రాంతి ఇచ్చింది. ప్రస్తుతం కుల్‌దీప్ పూర్తి స్థాయి ఫిట్‌నెస్‌తో ఐపీఎల్‌లో దిగేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ నేపథ్యంలో కుల్‌దీప్ మాట్లాడుతూ... మైదానంలో ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌ను ఎలా కట్టడి చేయాలీ, ఫీల్డింగ్ ఎలా సెట్ చేయాలీ అని కోహ్లీ ప్లాన్ చేసుకుంటాడు. వికెట్ల వెనుక ఉండే మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ బౌలర్లతో వాటిని ఎలా అమలు చేయాలో సలహాలు ఇస్తూ ఉంటాడు. కోహ్లీ ఆర్మీలో ధోనీ జనరల్ లాంటి వాడు. కోహ్లీ-ధోనీ వల్లే దక్షిణాఫ్రికా పర్యటన విజయవంతం అయ్యింది. వీరిద్దరూ ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. ఆ తర్వాత అమలు చేస్తారు. బౌలర్‌కు ధోనీ ఎంతటి విలువైన సలహాలు ఇస్తుంటాడో మనం స్టంప్ మైక్రోఫోన్ల ద్వారా వింటూనే ఉన్నాం. మైదానంలో కోహ్లీ బౌలర్లకు ఎంతో స్వేచ్ఛనిస్తాడు. అందుకే నేను ఎటాకింగ్ బంతులు వేస్తాను. వికెట్‌కు నేను అంత ప్రాముఖ్యత ఇవ్వను. నా పని నేను సమర్థంగా చేసుకుపోతే వికెట్లు అవే దక్కుతాయనుకుంటూ బౌలింగ్ చేస్తాను అని తెలిపాడు కుల్‌దీప్. దక్షిణాఫ్రికాకు వెళ్లిన భారత టెస్టు జట్టులో నాకు స్థానం దక్కలేదని నేనేమీ ఫీలవ్వలేదు. ప్రతి ఆటగాడి జీవితంలో ఇలాంటివన్నీ సాధారణమే. అశ్విన్, జడేజాలతో మన జట్టులో ఇద్దరు మాస్టర్ క్లాస్ స్పిన్నర్లు ఉన్నారు. కోహ్లీ నాయకత్వంలోని టీమిండియా ఇంగ్లాండ్ గడ్డపై కూడా మంచి ప్రదర్శన చేస్తుందని ఆశిస్తున్నా. విరాట్ దూకుడు జట్టులోని మిగతా ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. ఇంగ్లాండ్ పర్యటన కంటే ముందు మేమంతా ఐపీఎల్ ఆడాలి. ఐపీఎల్‌లో విరాట్ కోహ్లీ, మహేంద్ర సింగ్‌ధోనీకి ఎలా బౌలింగ్ వేయాలన్న దానిపై ఇప్పుడు దృష్టి పెట్టానని కుల్‌దీప్ నవ్వుతూ చెప్పాడు.

మహిళామణులకు తెలంగాణ ప్రభుత్వ అవార్డులు

క్రీడా రంగంలో అరుణారెడ్డి ఎంపిక



హైదరాబాద్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలందించిన 20 మంది ప్రముఖ మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులను ప్రకటించింది. అవార్డులకు ఎంపికైన వారిలో విద్య, వైద్య, క్రీడా, సాహిత్యం, నాట్యం, సంగీతం, వ్యవసాయం, సమాజసేవ తదితర రంగాలకు చెందిన వారు ఉన్నారు. అయితే ఇటీవల జిమ్నాస్టిక్స్ ప్రపంచకప్ పోటీల్లో రజత పతకం సాధించిన అరుణారెడ్డిని అవార్డుకు ఎంపికచేశారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన ప్రభుత్వం ఏర్పాటు చేసిన సెలబ్రేషన్స్ కమిటీ... ఈ అవార్డుల జాబితాను రూపొందించింది. ఈ అవార్డులకు ఎంపికైన 20 మంది మహిళలను ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న రూ.లక్ష నగదు రివార్డుతో సత్కరించనుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·